


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 8 ఏప్రిల్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 167

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర శుద్ధ ఏకాదశి రా.11.20, ఆశ్లేష ఉ.10.30 వర్జ్యం రా.11.00 నుంచి 12.39 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.24 నుంచి 9.13 వరకు తిరిగి రా.10.52 నుంచి 11.39 వరకు

## స్టాక్ మార్కెట్‌కు బ్లాక్ మండే

# మార్కెట్‌లు ఢమాల్




- భారీ నష్టాల్లో సూచీలు - అన్ని రంగాలు భారీగా పతనం
- పెద్దన్న ఆరంభించిన వాణిజ్య యుద్ధం ప్రధాన కారణం
- ట్రంప్ దెబ్బ - గోల్కొండ అబ్బలా ఉందన్న విశ్లేషకులు
- ప్రపంచ వాణిజ్య మార్కెట్లు అన్నింటా తీవ్ర ప్రభావం
- భారత్‌లోనే దాదాపు రూ.12 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

ట్రంప్ వాణిజ్య యుద్ధం కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్ సోమవారం అల్లకల్లోలం అయిపోయింది. ఉదయం మార్కెట్ ప్రారంభం కాగానే భారీ నష్టాలతో ప్రారంభమైంది. సూచీలన్నీ భారీగా పతనం అయిపోయాయి.

భారత స్టాక్ మార్కెట్ సహా ఆసియా దేశాల్లో కూడా సూచీలు మొత్తం నష్టాల్లోకి జారుకున్నాయి. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా, భారత స్టాక్ మార్కెట్ ప్రారంభంలోనే తీవ్రమైన అమ్మకాలు పెరిగి, నిఫ్టీ, సెన్సెక్స్ 10 నెలల కనిష్ట స్థాయిలకు చేరుకున్నాయి. మరోవైపు టోక్యో నిక్కీ 225 ఇండెక్స్ 8 శాతం తగ్గిపోగా, ఆస్ట్రేలియా ఎస్అండ్‌పి / ఏఎస్ఎక్స్ 200 6% పడిపోయింది.

5 లో

## మరోసారి బిజేపీదే ఫస్ట్‌ప్లేస్



- రూ.2243 కోట్ల విరాళాలతో తొలి స్థానం
- రూ.281.48 కోట్లతో రెండో స్థానంలో కాంగ్రెస్
- పార్టీల విరాళాలపై నివేదిక వెల్లడించిన ఏడిఆర్
- కాంగ్రెస్, ఆప్, ఎన్‌సిపి, ఎంసిపిఐల విరాళాలలో భారీ తరుగుదల

6 లో

## పారిపోవద్దు.. ఉద్యోగాలివ్వండి



- ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బీహార్‌లో ర్యాలీ
- తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బీహార్ యువత సిద్ధంగా ఉందన్న రాహుల్ గాంధీ

6 లో

## కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీల

# ప్రమాణ స్వీకారం

- పట్టభద్రులు, టీచర్స్, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పలువురు సభ్యులు ఎమ్మెల్సీలుగా ఎన్నిక
- శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఏడుగురితో ప్రమాణస్వీకారం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్
- మరో రోజు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపిన బీఆర్ఎస్



2 లో

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు సోమవారం ప్రమాణ్య స్వీకారం చేస్తున్నారు. పట్టభద్రులు, టీచర్, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పలువురు సభ్యులు ఎమ్మెల్సీలుగా ఎన్నికైన విషయం తెలిసిందే. కొత్తగా ఎనిమిది మంది ఎమ్మెల్సీలు ఎన్నికయ్యారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నవకర్ మహామంత్ర దివస్‌లో ప్రధాని



6 లో

- జైనమతంలో అత్యంత ప్రముఖ్యత కలగిన లార్డ్ మహావీర్ జయంతి

దేశ రాజధానిలోని విజ్ఞాన్ భవన్లో ఏప్రిల్ 9న 'నవకర్ మహామంత్ర దివస్'లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. అధికారిక ప్రకటన ప్రకారం ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

## విద్యార్థులపై నమోదు చేసిన కేసులను

# ఉపసంహరించుకోవాలి

- హెచ్‌సీయూ విద్యార్థులపై కేసులు
- కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం
- కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని స్పష్టీకరణ
- న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని సూచనలు
- వర్సిటీ విద్యార్థులపై కేసుల విషయంలో భట్టి విక్రమార్క ఆదేశాలు



3 లో

సచివాలయంలో హెచ్‌సియు టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్ తో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి చర్చల అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు.

## వైభవంగా శ్రీరామ

# పట్టాభిషేకం



2 లో

- హాజరైన రాష్ట్ర గవర్నర్
- స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పణ
- భద్రాద్రిలో మిన్నంటిన రామనామ స్మరణలు

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలోని మిథిలా ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేకం వేడుక భక్తులను అలరించింది. తొలుత రామాలయం భద్రుని మండపంలో అర్చక స్వాములు స్వామివారి పాదుకలకు అభిషేకం జరిపారు.

## పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పెంపు




6 లో

- పెట్రోల్‌పై రూ.13, డీజిల్‌పై రూ.10కి పెంచిన కేంద్రం
- ధరల్లో ఎలాంటి మార్పు ఉండదని క్లారిటీ

పెట్రోల్, డీజిల్పై ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. లీటర్పై రూ.2 ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

## అంతా ఇంతే!



కంగారుపడకండి సార్ ఇదంతా ట్రంప్ వల్లేనని చెబుదాం...

## మతం పేరుతో

# బీజేపీ రాజకీయాలు

- పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్
- ప్రస్తుతం జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన దేశానికి అత్యవసరం : ఎంపీ తిరుమావళన్
- రాజకీయ భవిష్యత్తు తీర్చిదిద్దే నియోజకవర్గాల పునర్విభజనపై రాష్ట్రానికి అన్యాయం జరగవద్దు : ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం
- తమిళనాడు విల్లుపురం ఎంపీ డి. రవి కుమార్




3 లో

పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన దక్షిణ భారత భవిష్యత్తు సెమినార్‌తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఈరోజు ఏప్రిల్ 7, 2025న హైదరాబాద్ బేగంపేటలోని టూరిజం ప్లాజాలో జరిగిన పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన దక్షిణ భారత భవిష్యత్తు అనే రాష్ట్రస్థాయి సెమినార్లో వివిధ రాజకీయ పార్టీల నేతలు, సామాజిక కార్యకర్తలు, విశ్లేషకులు పాల్గొని బిజేపి తీసుకువస్తున్న పార్లమెంటరీ పునర్విభజనపై ఆందోళనను వ్యక్తం చేశారు.

## అభాగ్యుల అభ్యున్నతిలో

# తెలంగాణ రోల్ మోడల్



3 లో

- సామాజిక న్యాయ సాధన దిశలోనే ప్రతి పైసా ఖర్చు చేస్తున్నాం
- డెహ్రాడూన్ చింతన్ శివిర్‌లో ప్రసంగం
- ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరించిన మంత్రి సీతక్క

## ప్రభుత్వం ప్రతిష్టకు ప్రాకులాడ వద్దు



2 లో

- 400 ఎకరాల భూమిని సెంట్రల్ యూనివర్సిటీ స్వాధీనం చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్

## గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం చేయాలి



3 లో

- బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నష్టం చేసే జీవో29 ను రద్దు చేయాలి
- బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్

జీవో 29 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రూప్ వన్ అభ్యర్థులు తెలంగాణ భవన్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు, వారికి బీసీ ఆజాది ఫెడరేషన్ జాతి అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ సంఘీభావం ప్రకటించారు.



# అంగరంగ వైభవంగా కోదండరాముని పట్టాభిషేకం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతారామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. నిన్న (ఆదివారం) భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు గవర్నర్. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటాన్ని ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారామాచంద్ర భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు.

మహా పట్టాభిషేక మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. ఈరోజు రాత్రి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు.

రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు ఈరోజు (సోమవారం) ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

# కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

- పట్టభద్రులు, టీచర్స్, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పలువురు సభ్యులు ఎమ్మెల్సీలుగా ఎన్నిక
- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఏడుగురితో ప్రమాణస్వీకారం
- బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన దాసోజు శ్రవణ్
- మరో రోజు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపిన బీఆర్ఎస్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు సోమవారం ప్రమాణ్య స్వీకారం చేస్తున్నారు. పట్టభద్రులు, టీచర్, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పలువురు సభ్యులు ఎమ్మెల్సీలుగా ఎన్నికైన విషయం తెలిసిందే. కొత్తగా ఎనిమిది మంది ఎమ్మెల్సీలు ఎన్నికయ్యారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్ రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం , మల్కా కొమురయ్య , అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. కాగా ఏడుగురు ఎమ్మెల్సీలు మాత్రమే ప్రమాణస్వీకారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీ గా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని విమర్శించారు. నిరుద్యోగుల సమస్యలపై మండలిలో గొంతు విప్పుతానన్నారు. విద్యాసంస్థలకు పెండింగ్లో ఉన్న బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. హెచ్సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన మరో బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలువుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వం అని రుజువు అయిందన్నారు. కలిసి కట్టుగా పని చేసి రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిరుద్యోగులకు తీపికబురు

## యూవర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సర్కార్ గ్రీన్ సిగ్నల్!




తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఎట్టకేలకు రేవంత్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గత 12 ఏళ్లుగా ఎదురు చూస్తున్న సమస్యను ఒక్క సంతకంతో ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు డైరెక్ట్ రిక్రూట్మెంట్కు కొత్త మార్గదర్శకాలను రూపొందిస్తూ జీఓ21 కూడా జారీ చేసింది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నియమించిన ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సులను ఆమోదిస్తూ మార్గదర్శకాలను నిర్దేశించింది. దీని ప్రకారం మొత్తం మూడు దశల్లో ఈ నియామక ప్రక్రియను పూర్తి చేస్తారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలు ఈ మార్గదర్శకాలను పాలకమండళ్ల సమావేశంలో ఆమోదించాల్సి ఉంటుంది. నియామకాల సమయంలో తెలంగాణ రాష్ట్ర రిజర్వేషన్, రోస్టర్ విధానాలను కచ్చితంగా పాటించాలి.

ప్రతి దశ తర్వాత అభ్యర్థుల జాబితా, మార్కులు అధికారిక వెబ్సైట్లలో పొందుపరచాలి. 1:10 నిష్పత్తిలో అంటే ఒక్కోపోస్టుకు 10 మంది చొప్పున రెండోదశకు పంపిస్తారు. అక్కడి నుంచి 1:5 నిష్పత్తిలో ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. అయితే మొత్తం ఖాళీల్లో కేవలం సగమే భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. తొలిదశలో అకడమిక్ రికార్డ్, పరిశోధన ప్రదర్శన ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిస్తారు. రెండో దశలో విషయ పరిజ్ఞానం, బోధన నైపుణ్యాలను పరిశీలిస్తారు. ఇందులో 30 మార్కులు కేటాయిస్తారు.

ఇక చివరి దశ అయిన ఇంటర్వ్యూకి 20 మార్కులుంటాయి. వీసీ అధ్యక్షతన ఎంపిక కమిటీ ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయి. అభ్యర్థి పరిజ్ఞానం, సబ్జెక్టు ప్రజెంటేషన్, రీసెర్చ్ ఆప్టిట్యూడ్, వ్యక్తిత్వం మూడో దశలో అంచనా వేసి మార్కులిస్తారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యాశాఖ పరిధిలో మొత్తం 12 యూనివర్సిటీలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 2,817 మంజూరు పోస్టులు న్నాయి. వాటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 1524 ఉండగా.. వాటిల్లో ప్రస్తుతం 463 మంది పనిచేస్తున్నారు. మిగిలిన 1061 పోస్టులు ఖాళీ ఏర్పడుతుంది. ప్రస్తుతం సర్కార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను మాత్రమే భర్తీ చేసేందుకు ఆమోదం తెలిపింది. అందులోనూ మొత్తం ఒకేసారి భర్తీ చేయకుండా.. కేవలం సగం పోస్టులే తొలుత భర్తీ చేస్తామని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పోస్టులు ఎందుకు భర్తీ చేయడంలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనికి ప్రభుత్వం నుంచి ఏ విధమైన సమాధానం వస్తుందో వేచి చూడాలి.

# కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలలు కనడం మానండి

- 11 ఏండ్లు తెలంగాణాకు ఏమి తెచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలి
- పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి.. చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోదీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదు. 10వేల భూములను కేసీఆర్, కేటిఆర్ లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేస్తుండు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడు సార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు..

తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడో సారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు సుకపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు..

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్లా.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోంది..

కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలలు కనడం మానండి. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఒక కళ.. రాష్ట్రం ఆర్థిక విధ్వంసం అయినా.. ఎన్ని కష్టాలు వచ్చిన.. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. ఇప్పుడు హెచ్సీయూ గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదు..

మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడువుతుంది అని మాట్లాడుతున్నారు..

అమిత్షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్టాలలో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.


# ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీయే

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచంలో అతిపెద్ద సభ్యత్వ నమోదమున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా పండుగ సందర్భంగా కాషాయ జెండా ఎగురవేసిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ : ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా శ్రీ సీతారామచంద్రుల కళ్యాణాన్ని ఎలా జరుపుకుంటున్నామో భారతీయ జనతా పార్టీ జెండా పండుగను కూడా గల్లి గల్లి లో జరుపుకుంటున్నామనీ, ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆశీర్వదించిన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.శ్రీరామనవమి సందర్భంగా దేశానికి మంచి జరగాలని, మానవ కళ్యాణం జరగాలని.. వేదుకుంటున్నాననీ, దేశానికి స్వతంత్రం వచ్చాక 1950లో రాజ్యాంగాన్ని అమలు చేసుకున్న తర్వాత.. అక్టోబర్ 1951 లో ప్రసాద్ ముఖర్జీ గారి నాయకత్వంలో ఆనాడు భారతీయ జనసంఘ ఏర్పడింది. దీన దయాల్ ఉపాధ్యాయ మార్గదర్శకత్వంలో అంబేద్కర్ రాజ్యంగ స్ఫూర్తి అయిన డెవలప్మెంట్ విత్ ఈక్వల్ డిస్ట్రిబ్యూషన్ అనే సిద్ధాంతాన్ని సమూలంగా అర్థం చేసుకొని దేశ సంపద చివరి మనిషి వరకు అందించే కర్తవ్యాన్ని ప్రభుత్వాలు నిర్వహించాలని మార్గనిర్దేశనం చేసారు. దేశానికి ఒక చీకటి అధ్యాయం ఎమర్జెన్సీ.ప్రజలందరూ జైల్లో మగ్గుతున్నప్పుడు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో ఉద్యమాలు జరిగి చీకటి అధ్యాయం ముగిసి సార్వత్రిక ఎన్నికలు జరిగితే అన్ని పార్టీల కలయికతో జనతపార్టీ ఎంత గొప్ప విజయాన్ని సాధించిందో ఇప్పటికీ మనం మర్చిపోలేము. ప్రస్తుత పరిస్థితి లాగా టీవీలు, సోషల్ మీడియా, సెల్ఫోన్ వ్యవస్థ లేదు. అయినా బదురుకున్నట్లే జమ్మూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆనాడు గెలిచారు. జైల్లో ఉన్న జార్జ్ ఫెర్నాండిస్ లాంటివాళ్ళు ఐదు లక్షల మెజారిటీతో గెలిచిన చరిత్ర మనం చూశాం. ఆ జనతా పార్టీ దేశంలో విఫలమైన తర్వాత ముక్కలైన తర్వాత వాజ్పేయి ఎల్కే అద్వాని నాయకత్వంలో ముంబైలో సమావేశమై.. జనసంఘం దీపం గుర్తుంటే.. భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుతో ఆవిర్భవించింది. ఐదు సూత్రాలను ఆనాడే పెట్టారు. ఆనాడు ఇద్దరు గెలిస్తే..ఒకరు గుజరాత్ నుంచి, మరొకరు హన్మకొండ పార్లమెంటు నుంచి జంగారెడ్డి గెలిచారు. రెండే ఎంపీలు గెలిచినా మొక్కవోని ధైర్యంతో ఎన్ని కిలోమీటర్ల ప్రయాణమైన ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని భావించి బిజెపిని రాష్ట్రాలలో గెలిపించడంలో, బిజెపిని దేశవ్యాప్తంగా విస్తరించడంలో మన నాయకత్వం చేసిన కృషి వర్ణించలేము. మచ్చ లేకుండా దేశాన్ని పరిపాలించిన నాయకుడు వాజపేయి. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతిగా చేసి మైనారిటీలను గౌరవించిన పార్టీ కూడా బిజెపినే. పరిపాలన చేతకాక పది నెలలకే వెలసిపోతున్న ఈ రోజుల్లో.. ముచ్చటగా మూడో సారి అధికారంలోకి వచ్చిన ఘనత బీజేపీకి దక్కింది. 2014లో అధికారంలోకి వచ్చి ఐదేళ్ల తర్వాత ఎన్నికలకు పోతే.. అలవి కానీ హామీలు ఇవ్వకుండానే.. 303 సీట్లు ఇచ్చి ప్రజలు ఆశీర్వదించారు బిజెపిని అజయమైన శక్తిగా మలచారు.2 స్కామ్, బోఫోర్స్ స్కాం, కోల్డ్ స్కాంలతో మంత్రులుగా పనిచేసిన వారే జైలలో మగ్గారు. ఇప్పుడు ఒక్క స్కామ్ లేకుండా దేశ ప్రజలు తలదించుకునే పరిస్థితి రాకుండా ప్రపంచ చిత్రపటం మీద భారత జాతి ఘనతను చాటిన నాయకుడు నరేంద్ర మోడీ ది అని అన్నారు.. ఒకనాడు భారతదేశమంటే పేద దేశం. పక్క దేశాలు సహాయం చేస్తే తప్ప బ్రతికే పరిస్థితి లేదు. వరల్డ్ బ్యాంక్ నిధులు ఏషియన్ బ్యాంక్ అప్పులు బంగారం కుదవ పెడితే తప్ప జీతాలు ఇవ్వలేని పరిస్థితి.. ఆర్థిక వ్యవస్థ చిద్రమైనది.మోదీ పాలనలో 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న దేశాన్ని ఐదవ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్ది ప్రపంచంలో ఎవరికి అవసరం ఉన్న వారికి సాయం చేసే పరిస్థితిలో తీసుకువచ్చారు. శ్రీలంకకు సాయం అందిస్తామని చెప్పొచ్చారు. అప్పట్లో బెంగాల్ లో కరువు వస్తే లక్షల మంది చనిపోయారు. కానీ ఇప్పుడు ప్రపంచంలో ఎవరికి ఆకలి వేసిన, ఆపద వచ్చిన, అవసరం వచ్చిన ఆదుకోగలిగే సాయం చేయగలిగే.. అన్నం పెట్టగలగే శక్తి సత్తా భారతదేశానికి మాత్రమే ఉందని మేధావులు అంతా మాట్లాడుతున్నారు. మెడికల్ కాలేజీలు, రైల్వే లైన్లు, రైల్వే స్టేషన్లు, నేషనల్ హైవేలు ఒకటి ఏమిటి ఏ రంగంలోనైనా భారతదేశంలో దూసుకుపోతుంది. రామసేతు మీద కూడా 540 కోట్లతో బ్రిడ్జి కట్టుకున్నాం అని అన్నారు. ప్రపంచంలోనే అతి ఎక్కువ సభ్యత్వం ఉన్న పార్టీ బిజెపి. తెలంగాణలో 45 లక్షల సభ్యత్వంతో పార్లమెంటు ఎన్నికల్లో 35% ఓట్లు సాధించి ఎనిమిది సీట్లు గెలిపించుకొని రేపు రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా గెలిచే పార్టీ బిజెపినే అనే సంకేతం ప్రజలు ఇచ్చారు.కలిసిమెలిసి పని చేద్దాం ప్రజలకు విశ్వాసాన్ని కల్పిద్దాం అని బిజెపి నాయకులు కార్యకర్తలకు ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు.



# ప్రభుత్వం ప్రతిష్టకు ప్రాకులాడ వద్దు

- 400 ఎకరాల భూమిని సెంట్రల్ యూనివర్సిటీ స్వాధీనం చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి ప్రభుత్వం ప్రతిష్టకు పాకులాడకుండా 400 ఎకరాల ప్రభుత్వ భూమిని సెంట్రల్ యూనివర్సిటీకి అప్పజెప్పాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. చాలా చిన్న విషయం గోరుతో పోయేదాన్ని గొడ్డలితో నరికే విధంగా మార్చారు. నేడు సచివాలయం మీడియా పాయింట్ వద్ద ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై ఉన్న నిర్బంధ కాండను తొలగించాలని కోరారు.

ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులలో యున్న విషయాన్ని సమాజం గ్రహించింది. సహకరించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కానీ ప్రభుత్వం ప్రతి సమస్యను రాజకీయం కోణంలో చూస్తుందని పరిష్కారం చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని విమర్శించారు. ముఖ్యమంత్రి పట్టింపులకు పోకుండా ఎస్సీ / ఎస్టీ / బీసీలకు ఉన్నత విద్య అందించే యూనివర్సిటీ విస్తరించాలని కోరారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ దక్షిణ భారతదేశంలో గొప్ప జీవ వైవిధ్యం కలిగిన క్యాంపస్లలో ఒకటిగా పేరుగాంచింది. ఇక్కడ వందల సంఖ్యలో వృక్షాలు, ప్రాణి జాతులు ఉండగా, విశ్వవిద్యాలయం స్థాపన నుంచే హార్టికల్చర్ మరియు ల్యాండ్ స్కేప్ విభాగం ద్వారా దీనిని కాపాడుతుంది. భూమి స్వాదినం తటస్థంగా జరగకపోతే, ఈ జీవ వైవిధ్యం కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది.50 ఏళ్ల అకాడెమిక్ వారసత్వం మరియు పర్యావరణ పరిరక్షణ నిర్లక్ష్యానికి బలి కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిదీ. ఈ విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం ఇప్పుడే చర్యలు అవసరం. యునివర్సిటీ విద్యార్థులపై పోలీసులు లారీ దార్జి దౌర్జన్యం అరికట్టాలి. ఈ సమస్యపై అన్నీ పార్టీలు స్పందించి మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు. హై కోర్ట్ సుప్రీం కోర్ట్ లు కూడా స్పందించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాం. యునివర్సిటీ మరుస్తామనే ఆలోచన ఉపసంహరించుకోవాలి.

**ఫీజుల బకాయిలు చెల్లించండి**

విద్యా సంవత్సరం ముగిస్తున్న గత మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలు దాదావు 4వేల కోట్లు వెంటనే చెల్లించాలని కోరారు. ఎలా సంవత్సరాల తరబడి పెండింగ్ లో పెట్టడం వలన విద్యార్థులు ఈ స్కీం క్రింద విద్యార్థులు ఊగిలాడుతున్నారన్నారు.హాస్టల్ మెస్ బకాయిలు అద్దె చెల్లించాలి.

బీసీ/ఎస్సీ/ఎస్టీ హాస్టళ్ళ మెస్ బకాయిలు నాలుగు నెలలుగా చెల్లించడం లేదు. అలాగే అద్దె భవనాల బకాయిలు మూడు సంవత్సరాల నుంచి చెల్లించడం మానేశారు. దీనివలన మూసివేసే ప్రమాదం అయింది. అదేవిధంగా విదేశీ విద్య స్టై ఫండ్ 2 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నవి. వెంటనే చెల్లించాలని కోరారు.

**హాస్టళ్లకు స్వంత భవనాలు నిర్మించాలి**

మన రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 295 హాస్టళ్ళు నిర్వహిస్తున్నారు. కానీ ఒక హాస్టల్ కి కూడా స్వంత భవనం లేదు. హాస్టళ్ళు ప్రారంభించి 27 సంవత్సరాలు అవుతున్న ఒక దానికి కూడా స్వంత భవనాలు లేకపోవడం అన్యాయం. అలాగే 320 బి.సి గురుకులాలకు స్వంత భవనాలు లేవు.

అన్నీ ప్రభుత్వ ఆఫీసులకు స్వంత భవనాలు యున్నవి. అన్నీ పాఠశాలలకు స్వంత భవనాలు యున్నవి. కానీ కేవలం బి.సి హాస్టళ్ళకు, గురుకులాలకు ఒక్క స్వంత భవనాలు నిర్మించకపోవడంతో న్యాయం ఏమైనయుందా! చివరకు వందల కోట్ల రూ. పెట్టి ఫ్లై ఓవర్స్, స్కై ఓవర్స్ అండర్ -వర్స్ నిర్మిస్తున్నారు. ఉన్నత చదువులు చదువుక్నో, బి.సి విద్యార్థులకు స్వంత భవనాలు నిర్మించాలనే ఆలోచన ఎందుకు రావడం లేదు. దీని మూలంగా మానవ వనరులను తీర్చిదిద్దవలసిన హాస్టళ్ళు, గురుకురాలు - సౌకర్యాలు లేక జ్ఞాన వికాసం పొందలేక పోతున్నారు. ఇది ఎదుగుతున్న సమాజనికి నష్టం. ఇది బిసి విద్యార్థులకు నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. అంటే కాదు మానవ వనరులను తీర్చి దిద్దా లేకపోతున్నాం.

ఇది దేశానికి తీరని నష్టం.

స్వంత భవనాలు లేకపోవడం వలన అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాలలో చాలీ-చాలని వసతులతో విద్యార్థులు కిక్కిరిసి యున్నారు. దీని వలన విద్యార్థులు ఆరోగ్యం దెబ్బతింటుంది.

చదువు దెబ్బతింటుంది. పైగా ఏటా అద్దె కింద కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. కావున అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో నీల వెంకటేష్, అనంతయ్య, రాజేందర్, మణికంఠ, ఆశిష్ గౌడ్, లింగం, రామ్, ఉమేశ్ యాదవ్, చందు, రాహుల్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రాములవారిని
# అవమానించారు

- నిరుపేద ఇంటికి వెళ్లి సన్న బియ్యంతో భోజనం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాట్ కామెంట్స్.





తెలంగాణ బ్యూరోప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాముల వారిని అవమానించారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నిన్న తెలంగాణ ప్రజలు రెండు అవురూప దృశ్యాలు చూశారని వ్యాఖ్యానించారు. భద్రాచలంలో సీతారాముల కళ్యాణం కన్నులపండువగా అత్యంత వైభవంగా జరిగిందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదా లో రేవంత్ రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారని తెలిపారు. గత పదేళ్లుగా ఈ దృశ్యం కోసం తెలంగాణ ప్రజలు, రామభక్తులు ఎదురు చూస్తున్నాట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏదాది ముఖ్యమంత్రి దంపతులు అత్యంత భక్తి , విశ్వాసాలతో రాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని.. దక్షిణ అయోధ్యగా పిలుచుకునే భద్రాచలాన్ని గత పదేళ్లలో కేసీఆర్ పూర్తిగా నిర్లక్ష్యం చేసాడని విస్మరించారు. కేసీఆర్ తన మనవడు హిమాన్షుతో పట్టు వస్త్రాలు పంపించి భద్రాచలం రాములవారిని అవమానించారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ చర్యలతో రామ భక్తులు ఎంతో మనోవేదనకు గురయ్యారని, కేసీఆర్ కు తెలంగాణ ప్రజలంటే లెక్క లేదు.. చివరకు దేవుళ్ల విషయంలో కూడా ఆయన తీరు అలాగే ఉందని అన్నారు. అలాగే కేసీఆర్ ఒక నియంత, ఆయన అహంకారపూరిత వైఖరిని ప్రజలు గమనించాలని.. మా ముఖ్యమంత్రి ప్రజా పాలనను, తెలంగాణ విశ్వాసాల పట్ల నిబద్ధతను ప్రజలు గమనించాలని ఆయన అన్నారు.

## తెలంగాణకు వర్ష సూచన
# తొమ్మిది జిల్లాలకు ఎల్లో అలెర్ట్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూవుతుండడంతో బెంబేలెత్తిపోతున్నారు. ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటేను జంకుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు చెప్పింది. రాగల మూడునాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ మధ్య బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది. రాగల 24గంటల్లో బంగాళాఖాతంలో వాయువ్య దిశగా పయనించనున్నది. అనంతరం 48గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతానికి చేరుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఇవాళ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. మంగళవారం, బుధవారాల్లో రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరువులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఈ నెల 13 వరకు రాష్ట్రంలో పలుచోట్ల అక్కడక్కడ వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది.

# కొందరు అధికారులే నిజమైన అంధులు

## తెలంగాణ దివ్యాంగుల శాఖ అధికారుల తీరుపై హైకోర్టు జడ్జి జస్టిస్ తీవ్ర ఆగ్రహం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ దివ్యాంగుల శాఖ అధికారుల తీరుపై హైకోర్టు జడ్జి జస్టిస్ నగేష్ భీమపాక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంధులను కోర్టుల చుట్టూ తిప్పించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. కొందరు అధికారులే నిజమైన అంధులని ఆయన వ్యాఖ్యానించారు. అన్యాయంగా ఉద్యోగాల నుంచి తొలగించారని కొందరు అంధ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. వేరువేరు కారణాలతో తొలగించడంపై 8 ఏళ్లుగా వారు న్యాయపోరాటం చేస్తున్నారు. వారంతా కోర్టుల చుట్టూ తిరగడానికి కారణమైన అధికారులపై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారుల తీరుతో కొందరి అంధుల ఉద్యోగ జీవితం మసకబారుతోందని ధర్మాసనం పేర్కొంది.

# హెచ్‌సీయూ భూ వివాదంపై హైకోర్టు విచారణ

## ఈ నెల 24కి వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టు






తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో ఇటీవల కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా ఫేక్ వీడియోలు, తప్పుడు ఫోటోలను ప్రసారం చేస్తూ కావాలనే వివాదం సృష్టిస్తున్న దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఫేక్ ప్రచారంలో యూనివర్సిటీ భూములను అక్రమంగా ఆక్రమించారని, పర్యావరణాన్ని ధ్వంసం చేశారనీ, వన్యప్రాణులకు నష్టం వాటిల్లిందంటూ ఊహాగానాలు వ్యాప్తి చెయ్యడం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్గా స్పందిస్తూ, ఈ తప్పుడు ప్రచారంపై చట్టపరంగా కోర్టుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. దీనితో ఆ కేసు నేడు విచారణ చేపట్టారు. ఇక హెచ్సీయూ భూ వివాదం సంబంధించిన కేసుపై ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగుతోంది.

తాజాగా ఈ వ్యవహారంపై హైకోర్టు విచారణను ఈ నెల 24కి వాయిదా వేసింది. డివిజన్ బెంచ్ వ్యాఖ్యానిస్తూ, ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నదని పేర్కొంది. అలాగే కోర్టుకు కౌంటర్, రిపోర్ట్లు ఈ నెల 24 లోగా సమర్పించాలని సంబంధిత అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ పరిణామాలతో హైదరాబాద్ యూనివర్సిటీ భూముల వివాదం మరింత కీలకంగా మారింది. సోషల్ మీడియా వేదికగా అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. విచారణ సందర్భంగా న్యాయపరమైన నివేదికలు, వాస్తవ ఆధారాలతో కూడిన వివరాలు కోర్టుకు సమర్పించనున్నారు.

## హెచ్‌సీయు భూ వివాదంపై మంత్రుల కమిటీ సమావేశం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేవంత్ సర్కారుకు తలనొప్పిలా మారిన కంచ గచ్చిబౌలి భూ వివాదం కొలిక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇవాళ ప్రతినిధి బృందంతో తెలంగాణ మంత్రుల కమిటీతో భేటీ అయింది. ఈ సమావేశంలో కొన్ని రోజులుగా హాట్ టాపిక్ అయిన హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూ వివాదంపై తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో (యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్) ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీసులను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయంలో సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. ఇలా ఉండగా, మీటింగ్ ముగిసిన వెంటనే తెలంగాణ సర్కారు కీలక ఆదేశాలు జారీ చేసింది. హెచ్సీయు విద్యార్థులపై నమోదైన కేసులు ఉపసంహరణ చేయండిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసులు వాపసుకు ఆదేశాలిచ్చారు.

# మతం పేరుతో బీజేపీ రాజకీయాలు

● పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ● నియోజకవర్గాల పునర్విభజన దేశానికి అత్యవసరం : ఎంపీ తిరుమావళవన్
● రాజకీయ భవిష్యత్తు తీర్చిదిద్దే నియోజకవర్గాల పునర్విభజనపై రాష్ట్రానికి అన్యాయం జరగవద్దు : ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం
● తమిళనాడు విల్లుపురం ఎంపీ డి. రవి కుమార్ ● పునర్విభజనను కేంద్ర ప్రభుత్వం ఒక ఆయుధంగా ఉపయోగించాలని చూస్తోంది : తమిళనాడు విల్లుపురం ఎంపీ డి రవికుమార్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన దక్షిణ భారత భవిష్యత్తు సెమినార్‌ తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఏప్రిల్ 7, 2025న హైదరాబాద్ బేగంపేటలోని టూరిజం ప్లాజాలో జరిగిన పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన దక్షిణ భారత భవిష్యత్తు అనే రాష్ట్రస్థాయి సెమినార్లో వివిధ రాజకీయ పార్టీల నేతలు, సామాజిక కార్యకర్తలు, విశ్లేషకులు పాల్గొని బీజేపీ తీసుకువస్తున్న పార్లమెంటరీ పునర్విభజనపై ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, ఈ పునర్విభజన కేవలం నియోజకవర్గాల సరిహద్దులు మార్చడమే కాదు, దేశ రాజకీయ భవిష్యత్తును రూపుదిద్దే కీలక ఘట్టం. దక్షిణాది రాష్ట్రాల ప్రజాస్వామిక ప్రాతినిధ్యాన్ని నెమ్మదిగా తగ్గించాలనే కుట్ర ఇది. ఇందుకు రాజకీయ శక్తులు ఎంతో సూటిగా పనిచేస్తున్నాయి. దీనిని ఎదుర్కోవాలంటే ప్రజలు, రాజకీయ పార్టీలు, విద్యావంతులు, సమాజ బలగాలు అన్ని కలిసి పోరాటం చేయాలి అని స్పష్టం చేశారు. వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు, చిదంబరం ఎంపీ డా. తిరుమావళవన్ మాట్లాడుతూ ప్రస్తుతం జరిగే పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన అనేది దేశానికి అతి ముఖ్యమైనది. జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. దేశ హితం కొరకు జనాభా నియంత్రణను పకడ్బందీగా అమలుచేసిన దక్షిణాది రాష్ట్రాలకు ఇది ఒక శాపంగా మారుతుంది. మోదీ ప్రభుత్వం పునర్విభజన పేరుతో ఉత్తరాది రాష్ట్రాలలో ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల లోక్ సభ సీట్లను భారీగా పెంచాలని కుట్రలు చేస్తుంది. దీంతో పార్లమెంటులో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ, బీజేపీ తన రాజకీయ ఎజెండాను అమలుచేయాలని చూస్తుంది. జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటులో రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. దీంతో దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం లేకుండానే పార్లమెంటులో చట్టాలు రూపొందే అవకాశం ఉంటుంది. హిందూమతం ఒక వ్యక్తిగత విశ్వాసమైతే, హిందుత్వవాదం మాత్రం ఆర్ఎస్ఎస్ రాజకీయ ఐడియాలజీ అని, బీజేపీ దానిని ప్రయోజనంగా మార్చుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు, ఆదివాసులు, ముస్లిం ఓట్లు అధికంగా ఉన్న నియోజకవర్గాలను విభజన చేసి, అశాస్త్రీయంగా వాటి సరిహద్దులను కూడా మార్చడానికి కుట్రలు చేయబోతుంది. అందుకే దక్షిణాది రాష్ట్రాల పునర్విభజన పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. తమిళనాడు సీఎం స్టాలిన్ ఆధ్వర్యంలో చెన్నైలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల అఖిలపక్ష సమావేశంలో లోక్‌సభ సీట్లను పెంచవద్దు యథాతథంగా ఉంచాలి అనే




తీర్మానం చేయడం గమనించదగ్గది. దీనిని తెలంగాణలోని రాజకీయ పార్టీలు కూడా మద్దతు తెలపాలి అని స్పష్టం చేశారు.

తమిళనాడు విల్లుపురం ఎంపీ డి. రవి కుమార్

వునర్విభజనను కేంద్ర ప్రభుత్వం ఒక ఆయుధంగా ఉపయోగించాలని చూస్తుంది. గత ఎన్నికలలో 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మార్చుతాం అని బీజేపీ నాయకులు ప్రకటించారు. కానీ దేశ ప్రజలు దీనిని తిప్పికొడుతూ బీజేపీని 240 సీట్లకు పరిమితం చేశారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీ అధికారంలోకి రావాలని తీవ్రంగా ప్రయత్నం చేసింది. ఇది సాధ్యం అయ్యే పరిస్థితి లేదు. దీంతో వునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించాలనే కుట్రలకు తెర తీశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీల అంతిమ లక్ష్యం దేశాన్ని హిందూ రాష్ట్రంగా ప్రకటించడం. దీనికి పార్లమెంటులో 2/3 మెజారిటీ అవసరం. బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తరాది, హిందీ బెల్టు రాష్ట్రాలలో సీట్లను పెంచేలా వునర్విభజనను ప్లాన్ చేయబోతుంది. కావున దీనిని దక్షిణాది రాష్ట్రాలు అర్థం చేసుకోవాలి. లేకపోతే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉంది. ఇదే జరిగితే బీజేపీ తన రాజకీయ ఏజెండాలో భాగమైన చట్టాలను పార్లమెంటులో ఆమోదించుకుంటుంది. అంతిమంగా ప్రస్తుత రాజ్యాంగాన్ని రద్దు చేసి, తన సొంత రాజ్యాంగాన్ని అమలు చేసుకుంటుంది. అందుకే ఈ వునర్విభజనను మనం తీవ్రంగా వ్యతిరేకించాలి. ప్రజలందరూ ఏకతాటిమీదికి వచ్చి పోరాటం చేయాలి అని హెచ్చరించారు. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ మాట్లాడుతూ మతం పేరుతో రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపికి లౌకిక, ప్రజాస్వామ్య రాజకీయపార్టీలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. మోదీ పదవీవ్యామోహ పిశాచి అని, అందుకే ఆయన శాశ్వతంగా అధికారంలో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇందులో భాగంగానే దక్షిణాధి రాష్ట్రాలకు అన్యాయం చేసే విధంగా నియోజకవర్గాల వునీర్విభజన ప్రక్రియను చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గాల వునీర్విభజన ప్రక్రియను చేపట్టకుండా అడ్డుకుంటామని, దక్షిణాది, తెలంగాణ రాష్ట్రానికి ఒక ఇంచు నష్టం జరగకుండా అడ్డుకుంటామని,అందుకు ప్రజాస్వామ్య బద్ధంగా ఎంతదూరమైనా వెళ్తామని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాలకు కనీసం 35 శాతం అధికంగా నియోజకవర్గాలను పెంచాలని, లేదా మరో 25 ఏళ్ల పాటు నియోజవకవర్గాల వునీర్విభజన అంశాన్ని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్యపద్మ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా, నియంతృత్వంగా వ్యవహారిస్తోందని మండిపడ్డారు. కేంద్రంలో తమ అధికారాన్ని మరింత సుస్థిరంగా చేసుకునేందుకు నియోజకవర్గాల వునీర్వభజన అంశాన్ని ఒక ఆయుధంగా మాల్చుకున్నదని ఆరోపించారు. కుటుంబ నియంత్రణ పాటించాలని కేంద్రం సూచనలను దక్షిణాధి రాష్ట్రాలు పాటించాయని, ఉత్తరాధి రాష్ట్రాలు పాటించలేదని, ఇప్పటికైనా కుటుంబ నియంత్రణను పూర్తిగా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని, ఆ తర్వాతనే నియోజకవర్గాల వునర్విభజన అంశంపైన ఆలోచన చేయాలని సూచించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాల వునర్విభజనను శాస్త్రీయ పద్ధతిన చేపట్టాలని లేదా నిష్పతి ప్రకారం చేపట్టాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచి, అందులో సగం సీట్లన ధమాషా పద్ధతిన ఎన్నికలు నిర్వహించాలన్నారు. సిపిఐ (ఎం.ఎల్. )న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు కె.గోవర్ధన్ మాట్లాడుతూ భారతదేశాన్ని హిందూ దేశంగా ప్రకటించాలనే లక్ష్యంగానే బిజెపి ప్రయత్నిస్తోందని, అందుకే ఉత్తరాధి, దక్షిణాది అనే ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతోందని ఆరోపించారు.

దళిత బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినయ్ మాట్లాడుతూ ఎపిలో పవన్, జగన్, చంద్రబాబు బిజెపికి మారుపేరుగా ఎపిలో చెలామణి అవుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, తెలంగాణ జన సమితి పార్టీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వరరావు, అంబటి శ్రీనివాస్, తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శులు దర్మార్జున్, బైరి రమేష్, నిజ్జన రమేష్ ముదిరాజ్ పల్లె వినయ్, ఆషప్ప, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, రాష్ట్ర యువజన అధ్యక్షుడు సలీం పాషా, విద్యార్థి విభాగం అధ్యక్షుడు అరుణ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు కె. రామచంద్రమూర్తి , ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన డా. సుధాకర్, సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ నేత కె. గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ – మాస్ లైన్ అన్వేష్ , రైతు స్వరాజ్య వేదిక కన్వీనర్ కన్నెగంటి రవి, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు అంబటి నాగయ్య, వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జీలకర శ్రీనివాస్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, సిడిఎస్ చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య, సిపిఐ కార్యదర్శి పశ్య పద్మ , ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ సీ యు విద్యార్థులపై నమోదు చేసిన కేసులను

## ఉపసంహరించుకోవాలి

**పోలీసు అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సచివాలయంలో హెచ్ సి యు టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్ తో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి చర్చల అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు. జ్యుడిషియల్ రిమాండ్లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు.

## గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం చేయాలి

● బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నష్టం చేసే జీవో29 ను రద్దు చేయాలి
● బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:జీవో 29 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రూప్ వన్ అభ్యర్థులు తెలంగాణ భవన్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు, వారికి బీసీ ఆజాది ఫెడరేషన్ జాతి అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జక్కని సంజయ్ మాట్లాడుతూ కేవలం అగ్రవర్ణాలకు ఉద్యోగాలను కట్టబెట్టడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచిస్తుందని, అణగారిన వర్గాల పట్ల మొదటినుంచి అణిచివేత ధోరణినితో వ్యవహారిస్తుందని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో ఉదయపూర్ డిక్లరేషన్ తుంగలో తొక్కారని, ఎంపీ సీట్ల కేటాయింపులోను అణగారిన వర్గాలను మోసం చేశారని, ముఖ్యమంత్రి అయ్యాక నామినేటెడ్ పదవులు, ప్రభుత్వ కాంట్రాక్టులు పూర్తిగా అగ్రవర్ణాలకు కేటాయిస్తున్నారని ప్రస్తుతం గ్రూప్ వన్ నియామకాల్లోను జీవో 54 రద్దుచేసి జీవో 29ను అమలు చేసి అగ్రవర్ణ విద్యార్థులకు ఉద్యోగాలు కట్టబెట్టే ప్రయత్నం చేస్తూ రాష్ట్రంలో రెడ్ల రాజ్య స్థాపన ధ్యేయంగా పనిచేస్తున్నాడని ముఖ్యమంత్రి గారు వెంటనే జీవో 29 రద్దుచేసి గ్రూప్ వన్ అభ్యర్థులకు న్యాయం చేయాలని, రాష్ట్రంలో అమల్లో ఉన్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు నిజమైన అగ్రవర్ణ పేదలకు దక్కే విధంగా సవరించాలని లేనిపక్షంలో మరో తెలంగాణ ఉద్యమాన్ని తలపించేలా విద్యార్థుల పోరాటాలను చేస్తామని హెచ్చరించారు..

ఈ కార్యక్రమంలో గ్రూప్ వన్ అభ్యర్థులు ప్రత్యూష రాథోడ్, దామోదర్, శేఖర్, అంబేద్కర్ ఆజాది సంఘం అధ్యక్షులు కొంగర నరహరి తదితరులు పాల్గొన్నారు.

మీనాక్షి నటరాజన్‌కు

## సచివాలయంలో పనేంటి?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సచివాలయంలో మంత్రుల కమిటీతో ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ సమీక్ష చేయడమేంటని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంజయ్ మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణపై ఏఐసీసీ అధిష్ఠానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంతడ్డి రబ్బర్ స్టాంపులా మారారన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరుండాలనేది ముఖ్యమంత్రి విచక్షణాధికారమని, కానీ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించడం.. సచివాలయంలో కాంగ్రెస్ నేత సమీక్ష చేయడం, హెచ్సీయూ భూముల వ్యవహారం వంటివి తెలంగాణలో పాలన భ్రష్టు పట్టిందనడానికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణ సొమ్మును దోచుకుని ఢిల్లీకి కప్పం కడుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై మజ్లిసను గెలిపించాలనుకుంటున్నాయని ఆరోపించారు. దేశద్రోహ ఎంఐఎం, దేశభక్త బీజేపీ మధ్య హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ జరుగుతోందని చెప్పారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏనాడో కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. కేంద్రం సంక్షేమ పథకాలను తెలంగాణలో పూర్తిగా అమలు చేయడం లేదన్నారు. సన్నబియ్యం పథకానికి కేంద్రం రూ. 37 ఇస్తుంటే రాష్ట్రం రూ. పది మాత్రమే భరిస్తోందని చెప్పారు. అలాంటప్పుడు రేషన్ షాపుల వద్ద మోదీ ఫొటో ఎందుకు పెట్టడం లేదని సంజయ్ ప్రశ్నించారు.

## అభాగ్యుల అభ్యున్నతిలో తెలంగాణ రోల్ మోడల్

● సామాజిక న్యాయ సాధన దిశలోనే ప్రతి పైసా ఖర్చు చేస్తున్నాం ● డెహ్రాడూన్ చింతన్ శివిర్‌లో ప్రసంగం
● ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; అభాగ్యుల అభ్యున్నతిలో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు మంత్రి సీతక్క. సామాజిక న్యాయ సాధన దిశలోనే ప్రజా ప్రభుత్వం ప్రతి పైసా ఖర్చు చేస్తోందన్నారు. సామాజిక న్యాయం, సాధికారత పై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డా. వీరేంద్ర కుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్ లో జరిగిన చింతన్ శివిర్ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో వయవృాఎద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమం, అభివృాఎద్ధి కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృాఎషి, అమలవుతున్న పథకాలను వివరించారు. ఆయా వర్గాల సంక్షేమం కోసం కేంద్ర సహకారాన్నిఅభ్యర్ధించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం చేస్తున్న కృాఎషిని మంత్రి సీతక్క గుర్తు చేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాల్లో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడమే సామాజిక న్యాయమని... ఆ దిశలో రెండు కీలక బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీకవంగా ఆమోద ముద్ర వేసిందని తెలిపారు. బీసీ వర్గాలకు జనాభా ప్రాతిపదికన విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లను 42 శాతం వరకు పెంచడంతో పాటు, 30 ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినట్లు వెల్లడించారు. ఈ రెండు బిల్లులు సామాజిక న్యాయాన్ని అమలు చేసే దిశలో గొప్ప మైలు రాల్లుగా నిలుస్తాయన్నారు మంత్రి సీతక్క. సంపన్నులు తినే సన్న బియ్యాన్ని ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా కోట్ల మంది ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో సన్న బియ్యం పేదలకు అందించే ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోందన్నారు. దీంతో పాటు అణగారిన వర్గాలు, పేదల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. ఇలా ఎన్నో పథకాలతో పేదలు, అణగారిన వర్గాలు ఆత్మగౌరవంతో బతికే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృాఎషి చేస్తూ సామాజిక న్యాయానికి పర్యాయ పదంగా నిలుస్తోందన్నారు.

దళితులు, ఆదివాసీలు, మహిళలు చారిత్రాత్మకంగా అణచివేయబడ్డారు. వివక్షకు వ్యతిరేకంగా చాలా కాలంగా పోరాడుతున్నారు. సీనియర్ సిటిజన్లు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్లు ఇప్పటికీ నిర్లక్షానికి గురవుతున్నారు.

భారత రాజ్యాంగం ఈ అన్యాయాలను గుర్తించి న్యాయమైన, సమ్మిళిత సమాజం కోసం కృాఎషి చేస్తోంది. అందుకే నిజమైన సామాజిక న్యాయం వైవు సమిష్టిగా కదలడం మన విధి అన్నారు మంత్రి సీతక్క. సమానత్వ సాధన దిశలో తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంరక్షణ, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు సీతక్క. దాతృాఎత్వంలో కాకుండా సామాజిక న్యాయం ఎత్తి పట్టే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృాఎషి చేస్తుందన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారు చెప్పినట్లుగా, అభివృాఎద్ధి అంటే కర్మాగారాలు, ఆనకట్టలు లేదా రోడ్ల నిర్మాణమే కాదు. అభివృాఎద్ధి అంటే ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం, నైతిక విలువలను పెంపొందిచడమన్నారు సీతక్క. అభాగ్యుల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు.

దివ్యాంగులు ఆత్మ గౌరవంతో బతికేలా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. రూ. 300 కోట్లతో రాజీవ్ యువ వికాసం ద్వారా 25 వేల మందికి స్వయం ఉపాధి కల్పిస్తమన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు ప్రతి రంగంలో దివ్యాంగులకు జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. తెలంగాణలో 32.69 లక్షల మంది వయోవృాఎద్దుల నెలవారి పెన్షన్ కోసం గత ఏడాది రూ. 3056.94కోట్లను వెచ్చించినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా పది లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందచేస్తున్నామన్నారు.


పిల్లల నుంచి ఇబ్బందులు ఎదుర్కుంటున్న వృాఎద్దులకు న్యాయ సహాయం అంద చేస్తున్నట్లు తెలిపారు. ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం ప్రతి జిల్లాలో మైత్రి క్లినిక్ ల ఏర్పాటుతో పాటు 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్ గా నియమించినట్లు వెల్లడించారు. 2 లక్షల సబ్సిడీతో 72 మంది కి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. సామాజిక న్యాయ సాధన దిశలోనే తెలంగాణ ప్రభుత్వం ప్రతి పైసా ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, వయోవృాఎద్దులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సాధికార శాఖ జాయింట్ డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు.

## బీసీ ఆజాది ఆమరణ దీక్షకు మద్దతు కూడగడుతున్న జక్కని సంజయ్ నేత

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశవ్యాప్త కుల గణన చేయాలని, తెలంగాణ బీసీ బిల్ ను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని బీసీ ఆజాది పోరాటము ఢిల్లీలో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపకులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది, గత మాసం నుంచి బీసీ ఆజాది నేతలు ఢిల్లీలో ఉంటూ అన్ని పార్టీల మద్దతును కూడగడుతున్నారు, అంతేగాక బీసీల డిమాండ్లను పరిష్కరించే వరకు తమ పోరాటాన్ని ఆపాబోమని బీసీ నేత బత్తుల సిద్దేశ్వర పటేల్ ఏప్రిల్ ఒకటి నుంచి ఆమరణ దీక్ష చేపట్టారు, నేటికీ ఏడవ రోజుకు చేరుకుంది, ఆయన ఆరోగ్య పరిస్థితి విషమిస్తుండగా జాతీయస్థాయిలో ఉన్న అన్ని పార్టీల మద్దతును కుడాగట్టినందుకు బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నిరంతరం కష్ట పడుతున్నారు, ఈ క్రమంలో నేడు ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యాలయంలో కేసీసీ విభాగం జాతియ అధ్యక్షుడు, మాజీ ఎంపీ మాజీ ఐఆర్ఎస్ ఉదిత్ రాజు, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కార్యాలయంలో ఢిల్లీ మాజీ హోమ్ మంత్రి సౌరవ్ భరద్వాజ్, జేడీయు జాతీయ కార్యాలయంలో జాతీయ కార్యదర్శి మహేష్ కుమార్ యాదవ్, ఆజాద్ సమాజ్ పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలను, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టాక్సీ ఆటో అసోసియేషన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు రవి రాథోడ్ లను కలిసి బీసీ ఆజాది ఆమరణ దీక్షకు మద్దతు తెలపాలని కోరడం జరిగింది, దీక్ష చేస్తున్న భక్తుల సిద్దేశ్వర పటేల్ ఆరోగ్యం క్షీణిస్తున్నదని తనకేమైనా జరిగితే కేంద్ర ప్రభుత్వం ఉంది సంపూర్ణ బాధ్యత అని జక్కని సంజయ్ మీడియా తెలిపారు, బీసీ ప్రధానిగా చెప్పుకునే నరేంద్ర మోడీకి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ బిల్లు, వక్ఫ్ బోర్డు బిల్లు, విద్యాహక్కు చట్టాన్ని మార్చే బిల్లు, ఆదాని అంబానీలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం తప్ప బీసీల అంశం కనబడడం లేదా అని ప్రశ్నించారు, కేంద్రంలో నేటికీ బీసీల మంత్రిత్వ శాఖ లేకపోవడం సిగ్గుచేటని, దేశ చరిత్రలో నేటి వరకు 13 బీసీ కమిషన్లు ఏర్పడగా మొదటిసారి బిజెపి నేతృాఎత్వంలో బీసీ కమిషన్కు 10వ తరగతి ఫెయిల్ అయిన వ్యక్తిని చైర్మన్ గా పెట్టడం బీసీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎంపీలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు, 24 గంటల్లోగా కేంద్ర ప్రభుత్వం బీసీల అంశంపై స్పష్టత ఇవ్వకపోతే బిజెపి జాతీయ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆజాది సంఘం అధ్యక్షులు కొంగర నరహరి కమల్ ప్రసాద్, చతుర్భుజ్ ఉన్నారు.





## ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ యోబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని రాందేవ్ రావు ఆసుపత్రి సీఈఓ అన్నారు. ఆరోగ్య దినోత్సవాన్ని వురస్కరించుకొని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్యాకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అనే నినాదం తో ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు తల్లి పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.దీన్ని వురస్కరించుకొని రాందేవ్రావు హాస్పటల్ వారు తల్లి పిల్లల వైద్య శిబిరం నిర్వహిచడం జరిగిందిఇందులో భాగంగా ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచితగైనెకలజీ కన్సుల్టేషన్, పెడియట్రిక్ కన్సల్టెషన్, మామోగ్రఫీ ( రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్), హెచ్ పి వి వాక్సినేషన్ ( 1 మాత్రమే), జి ఆర్ బి ఎస్, పాప్ స్మెయర్ తదితర వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ క్యాంపు నందు 60 మంది చిన్న పిల్లలకు 40 మంది పెద్దలకు హెచ్ పి వి వాక్సిన్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఛాయా దేవి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం గా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది తద్వారా ఆ కుటుంబం మరియు దేశం సుభిక్షం గా ఉంటుందని తెలిపారు. డాక్టర్ భవాని దివ్య మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదం తో పిల్లలు ఆరోగ్యం గా ఉండాలని ఉచిత హెచ్ పి వి వాక్సినేషన్ ఇవ్వడం ద్వారా పిల్లలకు సర్వైకల్ మరియు ఇతర క్యాన్సర్ ని నివారించవచ్చు అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని రాందేవ్రావు హాస్పిటల్ చేయడం ఆనందం గా ఉందని హాస్పిటల్ యాజమాన్యం విక్రం దేవ్ రావు, మీరా రావ్, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావ్, హాస్పిటల్ ఎండి డాక్టర్ కె కమలాకర్ తెలిపారు. వరల్డ్ హెల్త్ డే రాందేవ్ రావ్ హాస్పిటల్ లో జరగడం ఆనందం గా ఉందని తెలిపారు.

## హెచ్‌యుసి అటవీ సంరక్షణపై సుప్రీంకోర్టు స్టే గొప్ప విజయం



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అటవీ సంరక్షణపై గొప్ప విజయం అది ఎమ్మెల్సీ దాసో శ్రావణ్ అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు బి.ఆర్. గవాయ్, ఆగస్టిన్ జార్జ్ మసీహ్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాంచ గచ్చిబౌలి అటవీ ప్రాంతాన్ని ధ్వంసం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలపై స్టే విధిస్తూ చారిత్రాత్మక ఉత్తర్వులు ఇచ్చినందుకు గాను హృాఎదయవూర్వక కృాఎతజ్ఞతలు తెలిపారు. హైకోర్టు విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో తాత్కాలిక నిరోధం మాత్రమే కాదు, ఇది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతత్వానికి, అధికార దుర్వినియోగానికి ఒక గట్టి సమాధానం. శాంతియుతంగా పోరాటం చేస్తున్న విద్యార్థులపై దుర్మార్గంగా లాఠీచార్జి చేయించిన ప్రభుత్వం, నిర్దోషులపై అక్రమ కేసులు బనాయించిన పోలీస్ వ్యవస్థకు ఇది న్యాయస్థానం ద్వారా సముచిత బుద్ధి చెవినట్లయితే అన్నారు. ఈ మహోన్నత విజయాన్ని సాధించిన హెచ్ సి యు విద్యార్థులకు, అధ్యాపకులకు, పర్యావరణ పరిరక్షణ సంఘాలకు, విపక్ష పార్టీలకు బిఆర్ఎస్ వట ఫౌండేషన్ లాంటి సంస్థలకు నా హృా ఎదయవూర్వక అభినందనలు. పోలీసులు అక్రమంగా అరెస్టులు చేసి వేధించినా, అబద్ధవు కేసులతో బెదిరించినా, విద్యార్థులు తమ ధైర్యాన్ని కోల్పోలేదు. వారి నిబద్ధతకు, ఆత్మస్థైర్యానికి, త్యాగానికి గర్వపడాల్సిన సమయం ఇది అన్నారు. సుప్రీంకోర్టు స్టే ఈ ఉద్యమం సరైనదని, విద్యార్థుల పోరాటం న్యాయబద్ధమైనదని స్పష్టం చేసింది. ఈ విజయంతో మనం అందరూ గర్వించాల్సిన కొన్ని ముఖ్యమైన అంశాలలో ఇది విద్యార్థుల, అధ్యాపకుల, పర్యావరణ ఉద్యమకారుల గెలువు. ఇది అరణ్య దేవతలైన చెట్లకు, నిశ్శబ్దంగా సంచరించే స్టార్ టార్టిల్స్కి లభించిన రక్షణపైగా, ఇది కేవలం ఒక ఉద్యమానికి కాదు, భవిష్యత్ తరాలకు మన ప్రకృాఎతిని అందించాలనే మహత్తర సంకల్పానికి లభించిన విజయపతాకం. ప్రకృాఎతిని కాపాడే గొంతులు ఎన్నటికీ మౌనంగా ఉండవు – న్యాయం ఎప్పుడూ విజయం సాధిస్తుంది. అని అభిప్రాయపడ్డారు.

## ఆర్‌టిసిలో సమ్మె సైరన్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని టీఎస్ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగేందుకు రంగం సిద్దమైంది. ఆ క్రమంలో సంస్థ యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. అలాగే ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం వైఖరిపై జేఏసీ నేతలు నిప్పులు చెరిగారు. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్లోని బస్ భవన్లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్తోపాటు లేబర్ కమిషనర్ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీసులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలువునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు పీఆర్సీ లేదు.. ఇటు జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు.ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు.ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృాఎతంగా సమ్మె బాట పట్టనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

భారతదేశం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆదర్శంగా నిలుస్తూ, అత్యంత విస్తృతమైన శాసనసభ వ్యవస్థను కలిగి ఉంది. ఈ వ్యవస్థలో బడ్జెట్ సమావేశాలు అత్యంత కీలకమైనవి. ఎందుకంటే వీటిలో ప్రభుత్వ వ్యయాలు, ఆదాయాలు, పన్నుల విధానం, సంక్షేమ పథకాల వెనుక ఉన్న ఆర్థిక వ్యూహం మొదలైనవి పార్లమెంట్ ఎదుట ఉంచబడతాయి. బడ్జెట్ సమావేశాల నిర్వహణ సాంకేతికంగా మరియు రాజకీయంగా ఒక సవాల్ గానే ఉంటుంది. ఎందుకంటే ఇది కేవలం సంఖ్యల సమీకరణం మాత్రమే కాకుండా, ప్రజల అవసరాలను తీర్చే సామర్థ్యాన్ని కలిగిన పాలనా పద్ధతిని సూచిస్తుంది. 2014 నుండి భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోడీ మరియు 2019 తర్వాత హోంశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అమిత్ షా ఈ సమావేశాల నిర్వహణలో ముఖ్యపాత్ర పోషించారనే విషయం నిర్ధారణతో చెప్పవచ్చు.

నరేంద్ర మోడీ ప్రభుత్వం మొదటి సారిగా అధికారంలోకి వచ్చిన 2014 సంవత్సరం నుండి పార్లమెంటరీ వ్యవహారాలకు ప్రాధాన్యతనిస్తూనే వచ్చింది. మోడీ, ఓ కార్యనిర్వాహక నాయకుడిగా పార్లమెంటులో జరిగే చర్చలను క్షుణ్ణంగా పర్యవేక్షించే నాయకుడిగా నిలిచాడు. అమిత్ షా, ముఖ్యంగా రెండవ సారిగా అధికారంలోకి వచ్చిన తరువాత, పార్లమెంటు వ్యవహారాలపై మరింత ప్రభావాన్ని చూపించారు. రాజ్యసభలో బిల్లు ఆమోదం సాధించేందుకు అవసరమైన

## మోడీ-షా బడ్జెట్ యుగం!

వ్యూహాలను అమలుపరచడంలో ఆయన ప్రావీణ్యత చూపారు. బిల్లులు ప్రవేశపెట్టే విధానం, బిల్లులపై చర్చలను సమర్థవంతంగా నడిపించడం, ఓట్ల సమీకరణ, విపక్షాలను ఎదుర్కొనడంలో అమిత్ షా చూపిన కౌశలం ఫ్లోర్ మేనేజ్మెంట్లో కీలకమైంది.మొదటగా గమనించదగిన అంశం ఏమిటంటే, మోడీ–షా ద్వయం నాయకత్వంలో బిల్లుల ఆమోదం వేగంగా జరిగే ప్రక్రియగా మారింది. గతంలో చాలా బిల్లులు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలకు వెళ్లేవి, విస్తృత చర్చలకు లోనవేవి. కానీ 2019 తరువాత ఈ ప్రక్రియలో వేగం పెరిగింది. ఉదాహరణకు, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ నిషేధం, సిటిజెన్ అమెండ్మెంట్ యాక్ట్ (సి ఏ ఏ) వంటి కీలక బిల్లులు తీవ్ర విభేదాల మధ్యలోనూ వేగంగా ఆమోదించబడ్డాయి. ఇది వారి ఫ్లోర్ మేనేజ్మెంట్ సామర్థ్యాన్ని సూచించగా, విపక్షాలు ఈ బిల్లుల చర్చకు తగిన సమయం ఇవ్వలేదని విమర్శించాయి. అయినప్పటికీ, ఈ వ్యవస్థలో వేగం, స్పష్టత మరియు కేంద్ర బిందువు నైతిక సమర్థతను మోడీ ప్రభుత్వం విజయవంతంగా ప్రతిష్టించింది.ఇదిలా ఉండగా, బిల్లుల సంఖ్యలో పెరుగుదల కనిపించినప్పటికీ, సమావేశాల వ్యవధిలో తగ్గుదల గమనించదగ్గ అంశం. కొన్ని సార్లు బడ్జెట్ సమావేశాలు మూడవ వారానికి తగ్గిపోతూ, మొత్తం సమావేశ రోజుల సంఖ్య 50 దాటక పోవడం ఒక ఆందోళనకర అంశంగా కనిపిస్తోంది. ఇందుకు కారణాలు రాజకీయ పరిస్థితులు, ఎన్నికల షెడ్యూల్, ఆందోళనలు వంటి వాటి ప్రభావంగా ఉన్నప్పటికీ, పార్లమెంటరీ చర్చలకు తగిన స్థలాన్ని కల్పించకపోవడం ప్రజాస్వామ్యంలో నష్టం కలిగించగలదు. ముఖ్యంగా ప్రజల సమస్యలపై చర్చకు సమయం కేటాయించకపోవడం జాతికి ఓ దౌర్భాగ్యకర ధోరణి.ఇక్కడే ప్రజా సమస్యలపై మనం కాస్త లోతుగా ఆలోచించాలి. బడ్జెట్ సమావేశాల్లో ఆహారం, ఆరోగ్యం, విద్య వంటి అంశాలపై చర్చలు ఉండాలి. బడ్జెట్లో వీటి కోసం కేటాయించిన నిధులపై సమగ్రంగా చర్చ జరిగితేనే వాటి అమలులో నాణ్యత ఉంటుంది. ఉదాహరణకు, మిడ్ డే మీల్స్, ఐ సి డి ఎస్ , ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల నిధు ల కేటాయింపులు సంవత్సరానికొకసారి మాత్రమే కాకుండా, అర్ధవార్షిక సమీక్షలతో కూడినవి కావాలి. అదే విధంగా, గ్రామీణ విద్యావ్యవస్థకు బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ అంశాలపై పార్లమెంటులో తీవ్రమైన చర్చలు జరగాలి. కానీ నేటి సమావేశాలలో ఈ అంశాలకు కేటాయించే సమయం నిరాశ కలిగించే స్థాయిలో ఉంటుంది.

అలాగే వ్యవసాయ రంగం కూడా బడ్జెట్ చర్చల్లో కీలకంగా ఉండాలి. ఎందుకంటే దేశంలోని 60 శాతానికి పైగా జనాభా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి ఉంది. రైతు భరోసా, పీఎం కిసాన్, రైతు ఉత్పత్తుల ధరలు, నీటి వనరుల వినియోగం వంటి అంశాలు బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యంగా చర్చించబడాలి. కానీ ఈ అంశాలు చాలావరకు చిన్న సెషన్ల రూపంలో మాత్రమే ప్రస్తావించబడుతున్నాయి. ఈ పరిస్థితి ప్రజాస్వామ్య చింతనలో లోపాలను సూచిస్తుంది. ప్రభుత్వానికి హేతుబద్ధ నిర్ణయాలను తీసుకునే సమర్థత ఉన్నా, సమగ్ర ప్రజా చర్చల ద్వారా వచ్చిన నిర్ణయాలకే దీర్ఘకాలిక స్థిరత్వం ఉంటుంది. అనుసంధానంగా, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం కూడా సమగ్రంగా పెరగాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం పరిమిత సంఖ్యలో ఎంపీలు మాత్రమే చర్చల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. మిగిలిన వారు సభలకు హాజరుకానివారు కావడం, లేక చర్చల్లో పాల్గొనకుండా కూర్చునే ధోరణి ప్రజాస్వామ్యానికి తలవంచే అంశం. ప్రతి బడ్జెట్ చర్చను వారు తమ నియోజకవర్గ అవసరాల ప్రాతిపదికన చూడాలి. స్థానిక స్థాయిలో ఉన్న సమస్యలను రాష్ట్రం స్థాయిలో, ఆపై కేంద్ర బడ్జెట్ చర్చల్లో ప్రస్తావించగలగాలి. కానీ ఇది చాలా కొద్దిమందిలో మాత్రమే కనిపిస్తోంది. ముఖ్యంగా మహిళా ఎంపీల భాగస్వామ్యం, ఎస్సీ ఎస్టీ ఎంపీల అభిప్రాయాల వినిపింపు వంటి అంశాలపై మరింత నిశితంగా దృష్టి పెట్టాలి.

ఇక బడ్జెట్ సమావేశాల లౌకిక నిర్మాణం కూడా మరింత ఆధునికతతో కూడినదిగా ఉండాలి. ప్రస్తుతం ఉన్న హాల్ నిర్మాణాలు, ఎలక్ట్రానిక్ వ్యవస్థలు, డిజిటల్ వోటింగ్ విధానాలు ఇంకా అభివృద్ధి చెందాలి. ఎంపీలకు డిజిటల్ డాష్బోర్డు అందించాలి. వారి నియోజకవర్గ సమస్యలు, ప్రజల ఫీడ్బ్యాక్, బడ్జెట్ ప్రతిపాదనల విశ్లేషణలు అందించే విధంగా పార్లమెంట్ వేదికను అభివృద్ధి చేయాలి. ఈ మార్పుల వలన సమావేశాల సమర్థత పెరిగి ప్రజల అభిప్రాయాలకు ప్రతినిధ్యం కలుగుతుంది.

మొత్తానికి, భారత బడ్జెట్ సమావేశాలు ఒక ప్రామాణిక ప్రజాస్వామ్య ప్రక్రియ. మోడీ మరియు అమిత్ షా నాయకత్వంలో కొన్ని దశలలో వేగవంతమైన పాలన, చురుకైన బిల్లు ఆమోదం, ఫ్లోర్ మేనేజ్మెంట్లో నైపుణ్యం కనిపించినా, సమగ్ర ప్రజా చర్చ, ప్రజల సమస్యలపై దృష్టి, సమావేశాల వ్యవధిలో పెరుగుదల వంటి అంశాలపై ఇంకా మెరుగుదల అవసరం ఉంది. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇది ఎంతో అవసరం. బడ్జెట్ సమావేశాలు కేవలం ప్రభుత్వ లక్ష్యాలను నొక్కి చెప్పే వేదికగా కాకుండా, ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించే వేదికగా మారాలి. ఈ మార్పే భవిష్యత్ భారత ప్రజాస్వామ్య నిర్మాణానికి బలమైన పునాది అవుతుంది.

# నగరాలకు కొత్త శోభ ఎలా?



- నగరీకరణలో పట్టణాలుగా మారుతున్న అనేక పల్లెలు
- అనేక బస్తీల్లో దశాబ్దాలుగా నివసిస్తూ ఉన్నా లేని అధికారిక అనుమతులు
- ఎప్పుడూ అస్థిరమైన జీవితాలతో కానరాని కనీస సౌకర్యాలు
- వారికి తక్కువ ఖర్చుతో మంచి నాణ్యత కలిగిన ఫాబ్రికేటెడ్ ఇళ్లు ఇవ్వాలి
- అవి శుభ్రతకే కాదు ,మానవ గౌరవానికి ప్రతీకలు

**తేజస్వి**
**హైదరాబాద్**

భారతదేశం గణనీయంగా పట్టణీకరణ దిశగా పయనిస్తున్న దేశం. ఈ వేగవంతమైన నగరీకరణలో భాగంగా అనేక పల్లెలు పట్టణాలుగా మారుతున్నాయి, పట్టణాలు మెట్రో నగరాలుగా ఎదుగుతున్నాయి. కానీ ఈ ప్రగతిలో పొంచి ఉన్న ప్రమాదం కూడా ఉంది %-% అదే అపరిశుభ్రమైన వాతావరణంతో ఉండే బస్తీలు. ముంబయి, హైదరాబాద్, కోల్కతా, చెన్నై వంటి పెద్ద నగరాల్లో లక్షలాది మంది ప్రజలు బస్తీల్లో నివసిస్తున్నారు. పట్టణాల్లో బస్తీల రూపంలో ఏర్పడిన అస్వచ్ఛతకు మూలకారణం %-% స్థిర నివాస హక్కు లేకపోవడమే. ముంబయిలో ధారావి, హైదరాబాద్లో రాయదుర్గం ప్రాంతాలు, చెన్నైలో కూయంబేడు ప్రాంతం వంటి అనేక బస్తీల్లో ప్రజలు దశాబ్దాలుగా నివసిస్తూ ఉన్నప్పటికీ వారి నివాసాలకు ప్రభుత్వ పత్రాలు లేవు. దీనివల్ల వారు ఎప్పుడూ అస్థిరమైన జీవితమే గడుపుతారు. స్థిరత్వం లేకపోవడం వల్ల వారు తమ పరిసరాలను మెరుగుపరచడానికి ఆసక్తి కనబరచరు. కనీసం ఒక గుడిసెకు మెటల్ షీట్ వేసుకోవాలన్నా, సిమెంట్ ఫ్లోర్ వేయాలన్నా, ఏదైనా ఆధునిక సౌకర్యం పొందాలన్నా భయంతో వెనక్కి తగ్గిపోతారు.అందుకే నగరాల్లో ఈ బస్తీలు వల్ల ఎప్పుడూ నగరాల్లో ఎక్కువశాతం అపరిశుభ్రత సమస్య తలెత్తుతూనే ఉంటుంది.

బస్తీలలో ఇలాంటి మాలిన్యం ఉండటానికి మరో ప్రధాన కారణం గుడిసెల నిర్మాణం. ప్లాస్టిక్ షీట్లతో, బురదతో, మట్టి గోడలతో చేసిన ఈ గుడిసెలు వర్షాకాలంలో చెత్త చెదరిపోయి వీధులన్నీ మురికి నిల్వలుగా మారుతాయి. వేసవిలో వేడి, చలికాలంలో చలితో జీవించడం మామూలు విషయం. వీటి ప్రక్కన వంటదినుసులు, మంచి నీరు, పిల్లలు ఉండడంతో అంతా నివాసయోగ్యత లేని ప్రాంతంగా మారిపోతుంది. ఈ పరిస్థితిని శాశ్వతంగా మార్చాలంటే తక్కువ ఖర్చుతో మంచి నాణ్యత కలిగిన ఫాబ్రికేటెడ్ ఇళ్లు నిర్మించాలి. ఇవి టెక్నాలజీ ఆధారంగా ప్రీ-ఫ్యాబ్రికేటెడ్ సిస్టమ్లను ఉపయోగించి నిర్మించేవి. స్వచ్ఛమైన, వేడి నిరోధక, వర్ష నిరోధక గోడలతో, తక్కువ స్థలంలో ఎక్కువ కుటుంబాలకు తగిన ఆధునిక పద్ధతిలో నిర్మించవచ్చు.అలాగే తక్కువ ఖర్చుతోను చేయవచ్చు. ప్రతి ఇంటికి టాయిలెట్, నీటి కనెక్షన్, శుభ్రమైన డ్రైనేజీ వ్యవస్థను కలిపితే, ఇంటి పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా ఉంటుంది. ఇవి మల్టీ–స్టోరీగా నిర్మిస్తే, నగరంలో లభ్యమయ్యే స్థలం తక్కువగా ఉన్నా ఎక్కువ మందికి నివాస అవకాశాలు లభిస్తాయి. ఫాబ్రికేటెడ్ ఇళ్లు కేవలం శుభ్రతకే కాదు ,మానవ గౌరవానికి ప్రతీకగా నిలుస్తాయి. వీటి కోసం ప్రభుత్వాలు భారీగా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు, తక్కువ బడ్జెట్ తో విడుతల వారిగా వందల ఇళ్ళ నిర్మాణంతో మొదలుపెట్టవచ్చు. బస్తీల అస్వచ్ఛత మరొక మూలకారణం – నిరుద్యోగం లేదా అస్థిర ఉపాధి. బస్తీలలో నివసించే ప్రజలలో చాలా మంది రోజువారీ కూలీలు, తాత్కాలిక ఉద్యోగస్తులు. వీరికి స్థిర ఆదాయం లేకపోవడం వల్ల జీవితంలో నిరాశ పుట్టి, పరిసరాల శుభ్రతను పరిరక్షించాలనే భావం కనపడదు. ఒక వ్యక్తి తన జీవనోపాధి స్థిరంగా ఉండదనే అస్థిరతలో ఉండగా, అతనికి పరిసరాల పరిశుభ్రత మీద శ్రద్ధ ఉండదు.

బస్తీల అస్వచ్ఛత మరొక మూలకారణం నిరుద్యోగం లేదా అస్థిర ఉపాధి. బస్తీలలో నివసించే ప్రజలలో చాలా మంది రోజువారీ కూలీలు, తాత్కాలిక ఉద్యోగస్తులు. వీరికి స్థిర ఆదాయం లేకపోవడం వల్ల జీవితంలో నిరాశ పుట్టి, పరిసరాల శుభ్రతను పరిరక్షించాలనే భావం కనపడదు. ఒక వ్యక్తి తన జీవనోపాధి స్థిరంగా ఉండదనే అస్థిరతలో ఉండగా, అతనికి పరిసరాల పరిశుభ్రత మీద శ్రద్ధ ఉండదు. కాబట్టి అస్వచ్ఛత మరియు ఉపాధి అనేవి ఒకదానికొకటి అనుసంధానమై ఉన్న అంశాలు.ఈ సమస్యను పరిష్కరించాలంటే వీరికి ఇళ్ళు ఏర్పాటు చేయడంతో పాటు ,వారిని ఉపాధి కేంద్రాలకు అనుసంధానం చేయాలి. ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి, యువతకు శిక్షణ ఇవ్వాలి. శుభ్రత ఆధారిత ఉపాధి రంగాలు %-% చెత్త రీసైక్లింగ్, డ్రైనేజీ నిర్వహణ, మురుగు శుద్ధి, వృద్ధ ఉత్పత్తుల ప్రాసెసింగ్ వంటి రంగాల్లో వారు నైపుణ్యం కలిగి ఉంటే, పరిశుభ్రతకే ఒక సంపాదన మార్గం అవుతుంది. మహిళలకు హ్యాండ్మేడ్ ప్రాడక్ట్స్, టెయిలరింగ్, హోం ఫుడ్స్ తయారీ వంటి రంగాల్లో అవకాశాలు ఇవ్వాలి. ఈ ఉపాధి మార్గాలు వారి జీవితాల్లో స్థిరతను తీసుకురావడంతో పాటు, పరిసరాల పరిశుభ్రత మీద శ్రద్ధ కలిగిస్తాయి.

శుభ్రత అనేది వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా సామూహికంగా రూపొందించే ఒక సంస్కృతి. కానీ అది ఏర్పడాలంటే మౌలిక వసతుల ప్రాముఖ్యతను విస్మరించకూడదు. బస్తీలలో నివసించే ప్రజలు చాలా చిన్న స్థలంలో నివసిస్తూ, నీరు, విద్యుత్, టాయిలెట్లు, డ్రెయినేజీ వంటి ప్రాథమిక వసతులకు నిత్యం పోరాడుతున్నారు. నగరాల్లోని చెత్త సమస్యను దాదాపు 40% మేర బస్తీల నుంచి వచ్చే మురికి కారణంగానే ఏర్పడుతోంది.సురక్షితమైన తాగునీటి వ్యవస్థ, శుద్ధ డ్రెయినేజీ వ్యవస్థ, చెత్త నిర్వహణ మెకానిజం, మరియు విద్యుత్, వీధిదీపాల వ్యవస్థ బస్తీల పరిశుభ్రతకు మూలస్థంభాలు. ప్రతి ఇంటికి నీటి కనెక్షన్, ఫ్యాన్, లైట్, టాయిలెట్ కల్పించడం మాత్రమే కాకుండా, ప్రతి 100 ఇళ్లకు ఒక కమ్యూనిటీ హాల్, ఆరోగ్య కేంద్రం, స్కూల్ ఉండే విధంగా మౌలిక రూపకల్పన జరగాలి. చెత్తను వేరు చేసే వ్యవస్థతో పాటు, వ్యర్థాలను రీసైక్ల్ చేయగల స్మాల్ స్కేల్ యూనిట్లను బస్తీల వద్దనే ఏర్పాటు చేయాలి. ఇలా చేయడం ద్వారా శుభ్రతకు మౌలిక స్థాయిలో స్థిరత అందుతుంది.కొత్త ఇళ్ళ నిర్మాణంతో పాటు ఇవన్నీ కూడా ఆ నిర్మాణ ప్రక్రియలో భాగమయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

శుభ్రత అనేది ఒక జీవనశైలి. ఇది ఒక్క ప్రభుత్వ పనిచేయటం ద్వారా సాధ్యపడదు. బస్తీ ప్రజలలో ఆ శ్రద్ధ, ఆ స్ఫూర్తి కలిగితేనే అది స్థిరంగా నిలుస్తుంది. అందుకే అవగాహన శిబిరాలు, శిక్షణా కార్యక్రమాలు, మరియు కమ్యూనిటీ భాగస్వామ్యం కీలకం. ప్రతి బస్తీలో శుభ్రత వాలంటీర్ల బృందం ఉండాలి. వీరికి శిక్షణ ఇచ్చి, వారు తాము నివసించే పరిసరాల్లో పరిశుభ్రతను పాటించేందుకు నాయకులుగా ఉండాలి. పిల్లలకు స్కూల్ స్థాయిలో శుభ్రత పాఠాలు నేర్పాలి. మహిళా సంఘాలు శుభ్రత కార్యకలాపాల్లో భాగమవ్వాలి.కొత్తగా నిర్మాణం చేసి ఇచ్చిన తర్వాత , వాటిల్లో మెరుగ్గా ఉన్న వాటిని ఆదర్శంగా గుర్తించి వాటిని మెట్రో నగరాల్లో ఉదాహరణగా చూపించాలి. ప్రతి ఇంటికి ఒక 'క్లీన్ హౌస్' గుర్తింపు ఇవ్వడం ద్వారా, వారు తమ ఇంటిని గౌరవంగా చూసుకునే విధంగా ప్రేరణ కలిగించాలి. శుభ్రతను కేవలం శాసనాల వల్ల కాదు %-% మానసిక మార్పుల ద్వారా సాధించాలి. ఆ మార్పు ప్రజల భాగస్వామ్యం ద్వారానే సాధ్యమవుతుంది.ఈ దిశగా ప్రభుత్వాలు పని చేస్తే, భారత నగరాలు కొత్త శోభతో ముస్తాబవుతాయి.

# డీలిమిటేషన్.. సౌత్ కు డేంజరే!

- ఉత్తరాది రాష్ట్రాలు ఎంతో లాభం
- దక్షిణాది గళం.. తగ్గితే ప్రమాదం
- కలిసికట్టుగా పోరాడితేనే ప్రయోజనం
- లేకుంటే తప్పదు భారీ మూల్యం
- జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా?




**-ఫిరోజ్ ఖాన్,**
**9640466464**

సంఖ్యాబలంతో లోక్ సభ, రాజ్యసభలో వక్ఫ్ అమెండ్ మెంట్ బిల్లు-2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జేడీయూ, తెలుగుదేశం పార్టీ వంటి మిత్రపక్షాల సహకారంతో భారతీయ జనతాపార్టీ రెండు సభల్లోనూ బిల్ పాస్ అయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితే వక్ఫ్ బిల్లు విషయంలో దూకుడుగా వెళ్లిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశముంది. ఎన్డీఏ, ఇండియా ఏ కూటమిలో ఉన్నా.. సౌత్ స్టేట్స్ కలిసికట్టుగా పోరాడకపోతే... దక్షిణాది రాష్ట్రాలకు, అక్కడి ప్రజలకు తీరని నష్టం జరిగే ప్రమాదముంది. 2011 లేదా 2025లో చేపడుతారని భావిస్తున్న జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే ఎంపీ స్థానాల సంఖ్య 800 నుంచి 1000 వరకు పెరగొచ్చు. అయితే ఈ ప్రక్రియలో ఉత్తరాది రాష్ట్రాలు ఎంతో లాభపడుతుండగా, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదమున్నది. దీంతో భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువలేకుండాపోతుంది.

**సీట్ల సంఖ్య ఇలా..**

1951–52లో దేశ జనాభా 36 కోట్లు. అప్పుడు లోక్ సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో ఎమర్జెన్సీ సమయంలో లోక్ సభ సీట్ల సంఖ్యకు మరో 25 ఏళ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణచేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా.. అప్పట్లో ప్రధానిగా ఉన్నా వాజ్ పేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్సభ స్థానాల సంఖ్యను పెంచకుండా పునర్ వ్యవస్థీకరణ చేశారు. కొన్ని జనరల్ స్థానాలను ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించి.. వారి ప్రాతినిధ్యం పెంచారు. లోక్ సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడో సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని భావిస్తున్నది. ప్రస్తుతం 2011 సెన్సస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కరోనా కారణంగా 2021 జనగణనను వాయిదా వేశారు. కేంద్ర ప్రభుత్వం 2025లో జనగణన చేస్తుందనే ప్రచారం సైతం జరుగుతున్నది. జనగణనకు ఇంకా ఏడాది సమయం ఉన్నందున, 2021లో చేపట్టాల్సిన జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది.

**ఉత్తరాది రాష్ట్రాలు లాభపడేది ఇలా..**

ఉత్తర్రప్రదేశ్లో ప్రస్తుతం సీట్ల సంఖ్య 80. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 160కి పైగా పెరిగే అవకాశముంది. అంటే సీట్ల సంఖ్య దాదాపు రెట్టింపు అవుతుంది. ఆ రాష్ట్ర ప్రాతినిధ్యం 14.7% నుంచి 16 శాతానికి పెరుగుతుంది. రాజస్థాన్ లో ప్రస్తుతం 25 ఎంపీ సీట్లు ఉండగా, అవి కూడా 52కి పెరుగుతాయని అంచనా. ఇక్కడ కూడా సీట్లు రెట్టింపు అవుతున్నాయి. అలాగే బిహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు కూడా గణనీయస్థాయిలో పెరిగే అవకాశాలున్నాయి.

**దక్షిణాది నష్టపోయేది ఇలా..**

1952లో పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 కాగా, ఇందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్ల సంఖ్య 522కి కాగా, దక్షిణాది వాదా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్ల సంఖ్య 545 కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే ప్రస్తుతం డీలిమిటేషన్ తో తెలంగాణ లోక్ సభ సీట్ల సంఖ్య 17 నుంచి 39కి పెరిగే అవకాశముంది. అంటే పెరుగుదల 48 శాతం మాత్రమే. దీని ద్వారా పార్లమెంటులో తెలంగాణ ప్రాతినిధ్యం 3.1 శాతం నుంచి 3.3 శాతానికి చేరుకుంటుంది. అదే ఆంధ్రప్రదేశ్ ను తీసుకుంటే సీట్ల సంఖ్య 25 నుంచి 52కు పెరుగుతుండగా, ఏపీ వాటా మాత్రం 4.6 శాతం నుంచి 4.3 శాతానికి పడిపోతుంది. తమిళనాడులో 28 శాతం సీట్లు పెరగనుండగా.. కేరళలో కేవలం ఒక్క శాతం మాత్రమే సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇలా అయితే పార్లమెంటులో తమిళనాడు ప్రాతినిధ్యం 7.2 శాతం నుంచి 6.4 శాతానికి, కేరళ ప్రాతినిధ్యం 3.7 శాతం నుంచి 2.9 శాతానికి పడిపోతుంది.

**ఆందోళనకు కారణాలేమిటి?**

జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటగలిగిన పార్టీలు దేశంలో అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువ. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులు కోల్పోయే ప్రమాదముంది. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని నెత్తిన రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా నిధుల విషయంలోనూ మొదటి నుంచీ అన్యాయం జరుగుతున్నది. పార్లమెంటులో దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గితే కేంద్రం నుంచి న్యాయం జరిగే అవకాశాలు చాలా తక్కువ.

**పోరాడితేనే..**

డీలిమిటేషన్ తో జరిగే నష్టంపై ఆందోళనలతో దక్షిణాదికి చెందిన మెజార్టీ పార్టీలు ఏకమై జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే తమిళనాడులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి నిర్వహించారు. తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు రేవంత్రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీ.కె. శివకుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందులో పాల్గొన్నారు. ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ సైతం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ మీటింగుకు హాజరయ్యారు. ఇక్కడ పలు తీర్మానాలను ఆమోదించి కేంద్రం ముందు ఉంచారు. ఇందులో ముఖ్యమైనది పార్లమెంట్ నియోజకవర్గాల సంఖ్యను మరో 25 ఏళ్లు మార్చకూడదు. అనంతరం డీ లిమిటేషన్ ను వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీ సైతం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. జేఏసీ రెండో సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపిన ఏపీకి చెందిన తెలుగుదేశం, జన సేనతోపాటు అనుకూలంగానో, వ్యతిరేకంగానో ఎలా ఓటు వేశారో తెలియని గందరగోళంలో ఉన్న జగన్ పార్టీ సైతం ఈ జేఏసీలో యాక్టివ్ గా కనిపించడం లేదు. సీట్ల వాటాలో దక్షిణాదికి నష్టం జరిగితే అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంటుందని ఆ రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు గుర్తించాలి. లేకపోతే ఆయా పార్టీల అధినేతలు ప్రజల ముందు ముద్దాయిగా నిలబడాల్సి ఉ

# గ్రామాలలోని సీనియర్ సిటిజన్స్ అవస్థలు అన్నీ ఇన్నీ కాదయా !

ముఖ్యంగా భారతదేశంలోని గ్రామాలలో నివసించే సీనియర్ సిటిజన్స్ పరిస్థితి ఇప్పుడు మరీ దయనీయంగా మారింది.అయితే పట్టణాలలోని వృద్ధుల పరిస్థితి ఈ విషయంలో కాస్తంత మెరుగ్గా వున్న,గ్రామాలలోని వృద్ధుల పరిస్థితి మాత్రం ఎలా తయారు అయ్యింది అంటే వారి సొంత కుటుంబాల నుంచే ఈసడింపులకు ,వేధింపులకు చాలా తీవ్ర స్థాయిలో గురవుతున్నారు.దీనికి ప్రదాన కారణం వారికి ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం,వారు వయస్సు రీత్యా ఎలాంటి పని చేయలేక ఒక జీవచ్ఛవంలా బ్రతుకులు వెల్లదిస్తున్నారు.ప్రస్తుత సమాజంలో దాదాపు 33 % శాతం మంది వృద్ధ మహిళలకు ఎలాంటి ఆదాయం లేదు,కేవలం 11 శాతం మంది మాత్రమే పెన్షన్ పొందుతున్నారు,ఇక 16.3 శాతం మంది మాత్రం సామాజిక పెన్షన్ పొందుతున్నారు. మిగతా శాతం వృద్ధులంతా ఎలాంటి ఆదాయం లేక తిని తిన గానక పస్తులుంటూ, వారికి భరోసా గా, ఆసరాగా నిలిచేవారు కరువై వాళ్ళ జీవితం దిన దిన గండంగా, కడు దుర్భరంగా మారిపోయింది అనే మాట ఎవరు కాదనలేని వాస్తవం.ఇక ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023 ప్రకారం 60 ఏళ్ళు అంతకంటే ఎక్కువ వయస్సు గల వారు దాదాపు 15 కోట్ల మంది వున్నారు,ఈ సంఖ్య 2050 నాటికీ అయితే మరింత పెరిగే అవకాశం వుంది.కాబట్టి వృద్ధుల గురించి మన ప్రభుత్వాలు ఎంతో బాధ్యతగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది అన్న మాట.అయితే ఇప్పటి వరకు వృద్దులకు ఓల్డ్ ఏజ్ హోమ్స్ తప్ప మరో మార్గం లేదు,అయితే ఇవి సమకూర్చేవి తినడానికి తిండి, ఉండటానికి కాసింత నీడను ఇస్తాయి తప్ప ఒంటరితనం నుంచి మాత్రం బయటపడే మార్గాన్ని మాత్రం ఇవి చూపించలేవు.అందుకే ఇలాంటి వారికి రీ మ్యారేజ్ ద్వారా స్వాంతన పొందేందుకు ఒక మంచి అవకాశం వుంది,లేకపోతే వృద్దులు ప్రమాదాలకు, దోపిడీలకు గురయ్యే ప్రమాదం పొంచి వుంది.దీనికి మరో పరిష్కార మార్గం నలుగురు వృద్దులు కలిసి ఒక చోట ఉండవచ్చు,దీనివల్ల ఒంటరితనం పోగొట్టుకొని ఉన్నంతలో వారంతా ఎలాంటి లోటు లేకుండా సుఖంగా జీవించడానికి ఒక సువర్ణ అవకాశం ఏర్పడుతుంది.అంతేకాదు ఇటీవల సీనియర్ కేర్ సంస్కరణలపై ' నీతి అయోగ్ ' సమర్పించిన నివేదిక ప్రకారం వృద్ధుల ఆర్థిక సాది కారతను నిర్ధారించడానికి ప్రభుత్వ నిధుల కవరేజిని పెంచడం,తిరిగి పని నైపుణ్యాల వైపు మళ్ళించడం,తప్పనిసరి పొదుపు ప్రణాళికలు, రివర్స్ మార్టిగేజ్ మెకానిజమ్స్,పన్ను,జీ ఎస్టీ సంస్కరణలు వంటి అనేక చర్యలు చేపట్టడం మూలాన వారి ఆర్థిక స్థితి మెరుగయ్యే అవకాశం వుంది అనే విషయాన్ని అత్యంత క్లుప్తంగా ఆ నివేదిక తెలియజేసిన విధానం ఎంతైనా హర్షణీయం.ఒక విధంగా అవన్నీ కూడా అమలుపరచి ఓ మంచి ఫలితాన్ని రాబట్టే మంత్రదండం అని కూడా నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఏదిఏమైన 60 ఏళ్ళు పై బడిన వృద్దులు మన భారతదేశంలో ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావు.ఒక వైపు సొంత ఇంటి వారి నుంచే అవమానాలు,అవహేళనలు,అపహాస్యాలు,మరో వైపు ఈ సమాజంలోని ప్రజలు వారిపై చిన్నచూపు చూడటం,ఇక ప్రభుత్వాలు సైతం యువతపై చూపే శ్రద్ధ,ఆసక్తి, జీవనోపాధి విషయంలో వారికి కలిగించే ఎనలేని భరోసా ఈ వృద్ధులపై చూపకపోవడంతో అది మొదటికే మోసం వచ్చే పరిస్థితికి దాపురించడం తథ్యం.ఏమైనా ఇప్పటికయినా మన రాజకీయ,మేధావి రంగాల వారు,మానవ హక్కుల సంఘాల వారు,మన ప్రభుత్వాలు ప్రత్యేకించి ఎలాంటి ఆర్థిక తోడ్పాడు లేని 60 ఏళ్ళు దాటిన పేద వృద్ధుల సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించి వారిని ఈ సమస్యల సుడిగుండం నుంచి గట్టేకించే మార్గాలను అన్వేషించక పోతే మాత్రం మన భారతదేశంలోని 15 కోట్ల మంది వృద్ధుల పరిస్థితి నానాటికి తీసికట్టుగా మారి వారికి మరణం తప్ప మరో మార్గం లేక వారంతా ఆత్మహత్యల వైపు సైతం పయనించే ప్రమాదం రానున్న భవిష్యత్ లో పొంచి వుంది.తద్వారా ఆ దుష్పరిణామం మన భారతదేశం యొక్క కీర్తి, ప్రతిష్టలకు ఒక మాయని మచ్చను చేకూర్చే అవకాశం లేకపోలేదు.తస్మాత్ జాగ్రత్త!

**– బుగ్గన మధుసూదనరెడ్డి**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## నంబర్ 1 ఈవీ తయారీ సంస్థగా నిల్చిన మహీంద్రా లాస్ట్ మైల్




ముంబై: భారతదేశపు దిగ్గజ కమర్షియల్ ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ సంస్థ మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ (ఎంఎల్ఎంఎంఎల్) వరుసగా నాలుగోసారి, 2025 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్పై ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది
. కంపెనీ ఫ్లాగ్షిప్ బ్రాండ్లు అయిన ట్రియో, జోర్ గ్రాండ్ వాహనాలు, ఎల్5 కేటగిరీలో ఈవీల సెగ్మెంట్ వాటా 24.2 శాతం పెరిగేందుకు దోహదపడ్డాయి.
2024 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 16.9 శాతంతో పోలిస్తే ఇది గణనీయమైన వృద్ధి.ఇతర సంస్థల నుంచి గట్టి పోటీ నెలకొన్నప్పటికీ ఎల్5 కేటగిరీలో 37.3 శాతం మార్కెట్ వాటాతో మహీంద్రా లాస్ట్ మైల్ లిమిటెడ్ పటిష్టంగా ఉంది.- 2 లక్షల పైగా కమర్షియల్ ఈవీలు విక్రయించిన తొలి సంస్థ - భారతదేశపు నంబర్ 1 ఎలక్ట్రిక్ ఆటో అయిన ట్రియో వాహనాలు 1 లక్ష పైగా విక్రయం
2025 ఆర్థిక సంవత్సరంలో మెటల్ బాడీతో ట్రియోను, తొలి 4 వీలర్ ఎలక్ట్రిక్ ఎస్సీవీ అయిన మహీంద్రా ను ఆవిష్కరించడం ద్వారా మహీంద్రా లాస్ట్ మైల్ లిమిటెడ్తమ ప్రొడక్ట్ పోర్ట్ఫోలియోను మరింతగా విస్తరించింది. ఇతర సహచర ఎలక్ట్రిక్ 3 వీలర్లతో కలిసి మహీంద్రా జీఈఓ, 4 వీలర్ కార్గో విభాగాన్ని విద్యుదీకరించే ప్రస్థానాన్ని ప్రారంభించింది.

## 500 కోట్లు సేకరించనున్న ఐ ఐ ఎఫ్ ఎల్ ఫినాన్స్

ఐ ఐ ఎఫ్ ఎల్ ఫినాన్స్ లిమిటెడ్ అనేది ఒక అగ్ర నాన్ బ్యాంకింగ్ ఫినాన్షియల్ కంపెనీ( ఎన్ బి ఎఫ్ సి). అది ఈరోజు 500 కోట్ల రూపాయలను బాండ్స్ యొక్క జారీ ద్వారా 10.25 % కూపన్ లను సంవత్సరానికి ఒకసారి సేకరిస్తాను అని చెప్పింది. ఈ ఫండ్స్ ని రాబోయే ఫండింగ్ కోసం మరియు ఇవ్వబోయే అప్పు, ఫైనాన్సింగ్ మరియు సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయగిస్తుంది. ఎన్ సి డి లను క్రిసిల్ ఏ ఏ / నిలకడ ద్వారా క్రిసిల్ రేటింగ్ లిమిటెడ్ మరియు "%ఖ%ఐ సి ఆర్ ఏ%రి% ఏ ఏ (నిలకడ)" ద్వారా రేట్ చేయబడుతుంది. ఈ రేటింగ్ ల తో ఉండే అప్పులను ఆర్థిక ఇబ్బందులతో సమయానికి తగ్గ సేవలను ఎక్కువ రక్షణ తో అందిస్తాయి. అలాంటి అప్పులు తక్కువ క్రెడిట్ రిస్క్ ని కలిగి ఉంటాయి. ఆఆ ఇబ్బంది ఏప్రెల్ 7, 2025 సోమవారం నాడు మొదలయ్యింది మరియు ఏప్రెల్ 23, 2025 బుధవారం నాడు ముగుస్తుంది. ఐ ఐ ఎఫ్ ఎల్ ఫినాన్స్ ఎన్ సి డి లను 100 కోట్ల("బేసిక్ ఇష్యూ పరిమాణం) వరకు జారీ చేస్తుంది. అది 400 కోట్ల వరకు ఓవర్ సబ్స్క్రిప్షన్ ని అందిస్తుంది( గ్రీన్ షూ ఎంపిక) మరియు అది సుమారు 500 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. తొమ్మిదవ సిరీస్ కింద ఉన్న ఎన్ సి డి లు వార్షికంగా 10.24% అత్యధిక ఎన్ సి డి లను అందిస్తుంది మరియు అది 60 నెలలు వరకు ఉంటుంది. ఎన్ సి డి లు 15 నెలలకు, 24 నెలలకు, 36 నెలలకు మరియు 60 నెలల వరకు అందుబాటులో ఉంటాయి. వడ్డీ రేటు యొక్క ఫ్రీక్వెన్సీ నెలవారీ గా, వార్షికంగా మరియు క్రమానుగుణంగా అందుబాటులో ఉంటుంది.

## హైదరాబాద్లో ది బేర్ హౌస్ స్టోర్!




హైదరాబాద్: ఇటీవల ప్రసారమైన షార్క్ ట్యాంక్ సీజన్ 4 ఎపిసోడ్ తర్వాత చర్చనీయాంశమైన స్మార్ట్ కాజువల్స్లో ప్రత్యేకత కలిగిన సమకాలీన పురుషుల దుస్తులు మరియు ఉపకరణాల బ్రాండ్ అయిన ది బేర్ హౌస్, ఇప్పుడు హైదరాబాద్లోని బంజారా హిల్స్లో తమ రెండవ ప్రత్యేకమైన ఆఫ్లైన్ స్టోర్ను ప్రారంభించింది. ఈ బ్రాండ్ నగరంలోని బ్రాడ్వేలో కూడా తమ స్టోర్ ను కలిగి ఉంది.ఈ స్టోర్ బ్రాండ్ యొక్క మొట్టమొదటి హై స్ట్రీట్-కమ్ మాల్ రిటైల్ అవుట్లెట్, ఇది వ్యూహాత్మకంగా హైదరాబాద్లోని అత్యంత ప్రీమియం షాపింగ్ గమ్యస్థానాలలో ఒకటైన - బంజారా హిల్స్లో ఏర్పాటు చేయబడింది.వ్యూహాత్మకంగా బయటి నుండి నేరుగా మాల్లో ఉన్న స్టోర్ కు చేరుకునేలా ఏర్పాట్లు కలిగిన, 1200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ స్టోర్ , ది బేర్ హౌస్ యొక్క సిగ్నేచర్ బేర్ కేవ్ డిజైన్ను కలిగి ఉంది, ఇది దాని బెంగళూరు స్టోర్ లే అవుట్ను ప్రతిబింబిస్తుంది. ఎలుగుబంటి గుహ నుండి ప్రేరణ పొందిన ఈ స్టోర్ మట్టి సువాసనలు మరియు ఆహ్లాదకరమైన రంగులతో ఆకట్టుకోనుంది.ద " ది బేర్ హౌస్ యొక్క ఆన్లైన్ అమ్మకాలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన మార్కెట్లలో హైదరాబాద్ ఒకటి, ఈ ఆఫ్లైన్ విస్తరణ బ్రాండ్కు సహజమైన పురోగతి. నగర ప్రజలు మా సిగ్నేచర్ షర్టులు, ఆకర్షణీయమైన లినెన్ మరియు డెనిమ్ పీస్ లను కలిగి ఉన్న బ్రాండ్ యొక్క తాజా కలెక్షన్ ను ప్రత్యక్షంగా వీక్షించి , అనుభూతులను పొందగలరని ఆశిస్తున్నాము. ఎల్లప్పుడూ ప్రయాణాలలో వుండే , సౌకర్యం , శైలి రెండింటినీ కోరుకునే పురుషుల కోసం ఈ కలెక్షన్ రూపొందించబడింది, "అని ది బేర్ హౌస్ సహ వ్యవస్థాపకుడు హర్ష్ సోమయ్య అన్నారు.

## అధునాతన ఫీచర్ లతో అర్బన్ క్రూయిజర్ హైరైడర్




బెంగళూరు : టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈరోజు అర్బన్ క్రూయిజర్ హైరైడర్లో భద్రత, సౌకర్యం మరియు సౌలభ్యాన్ని పునర్నిర్వచించే ఫీచర్ అప్గ్రేడ్లను ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. భారతదేశపు మొట్టమొదటి సెల్ఫ్-ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ %ూఖఎ%గా గుర్తింపు పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఇప్పటికే 1 లక్ష వాహనాల అమ్మకాల మైలురాయిని దాటింది. ఇది దాని వినూత్న సాంకేతికత, అసాధారణమైన ఇంధన సామర్థ్యం, శక్తివంతమైన పనితీరు, ప్రీమియం డ్రైవింగ్ అనుభవంతో హృదయాలను గెలుచుకుంటూనే ఉంది.
అర్బన్ క్రూయిజర్ హైరైడర్ లో ఇప్పుడు ప్రధానంగా మెరుగైన భద్రత ఫీచర్లు జోడించబడ్డాయి. ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తూ 6 ఎయిర్బ్యాగ్లు ఇప్పుడు అన్ని వేరియంట్లలో ప్రామాణికంగా ఉన్నాయి. అలాగే ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్కు ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్ (%ఙూదీ%) జోడించబడింది. సౌకర్యం కోసం 8-వే అడ్జస్టబుల్ పవర్ డ్రైవర్ సీట్, యాంబియంట్ లైటింగ్, క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత పర్యవేక్షణను నిర్ధారిస్తూ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ డిస్ప్లే జోడించబడింది.
అర్బన్ క్రూయిజర్ హైరైడర్ పరిచయం గురించి సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ, "ఎస్యువిసెగ్మెంట్ అభివృద్ధి చెందుతున్న కొద్దీ, మేము మా శ్రేణిని మెరుగు పరుస్తూనే ఉన్నాము. తాజా అర్బన్ క్రూయిజర్ హైరైడర్ అనేది అత్యుత్తమ సాంకేతికత, అధునాతన భద్రత , ఉన్నతమైన సౌకర్యం అందించాలనే మా నిబద్ధతకు నిదర్శనం. ఈ తాజా అప్గ్రేడ్లతో, హైరైడర్ మరింతమంది వినియోగదారులను ఆకర్షిస్తుందని, భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న "ఎస్యువి లలో ఒకటిగా దాని స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటుందని విశ్వసిస్తున్నాము" అని అన్నారు.

# మార్కెట్లు ఢమాల్

**స్టాక్ మార్కెట్ కు 'బ్లాక్ మండే' - భారీ నష్టాల్లో సూచీలు - అన్ని రంగాలు భారీగా పతనం**
**పెద్దన్న ఆరంభించిన వాణిజ్య యుద్ధం ప్రధాన కారణం - ట్రంప్ దెబ్బ - గోల్కొండ అబ్బలా ఉందన్న విశ్లేషకులు**
**ప్రపంచ వాణిజ్య మార్కెట్లు అన్నింటా తీవ్ర ప్రభావం - భారత్ లోనే దాదాపు రూ.12 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి**



ముంబై: ట్రంప్ వాణిజ్య యుద్ధం కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్ సోమవారం అల్లకల్లోలం అయిపోయింది. ఉదయం మార్కెట్ ప్రారంభం కాగానే భారీ నష్టాలతో ప్రారంభమైంది. సూచీలన్నీ భారీగా పతనం అయిపోయాయి. దీంతో ప్రస్తుతం మార్కెట్ అంతా అస్తవ్యస్థంగా మారిపోయింది. మార్కెట్లు ప్రారంభమైన పావుగంటలోనే బీఎస్ఈలో దాదాపు రూ.12 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది.
సోమవారం భారత స్టాక్ మార్కెట్ సహా ఆసియా దేశాల్లో కూడా సూచీలు మొత్తం నష్టాల్లోకి జారుకున్నాయి. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా, భారత స్టాక్ మార్కెట్ ప్రారంభంలోనే తీవ్రమైన అమ్మకాలు పెరిగి, నిఫ్టీ, సెన్సెక్స్ 10 నెలల కనిష్ట స్థాయిలకు చేరుకున్నాయి. మరోవైపు టోక్యో నిక్కీ 225 ఇండెక్స్ 8 శాతం తగ్గిపోగా, ఆస్ట్రేలియా ఎస్ అండ్ పి / ఏఎస్క ఎక్స్ 200 6% పడిపోయింది. తైవాన్ సూచీలు కూడా 6 శాతం, దక్షిణ కొరియాలోని కోస్పి 4.4% నష్టపోయింది. ఇండియా వోలాటిలిటీ ఇండెక్స్ 55%కి చేరుకుంది. ఇది పెట్టుబడిదారుల్లో భయాన్ని పెంచింది.
**ప్రధాన కారణాలు :** ప్రముఖ ఫైనాన్స్ సంస్థ గోల్డ్మన్ సాచ్స్.. ట్రంప్ టారిఫ్ విధించిన తర్వాత అమెరికాలో మాంద్యం వచ్చే అవకాశాలను 45%కు పెంచింది. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై మరింత తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని తెలిపింది. దీంతో భయాందోళన చెందిన మదుపర్లు అమ్మకాలు చేశారు. తద్వారా, నిఫ్టీ, సెన్సెక్స్, వృద్ధి, అమ్మకాల ఒత్తిడితో అనేక మార్కెట్లలో నష్టాలు ఏర్పడ్డాయి. ట్రంప్ టారిఫ్ విధించిన చర్యల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెరిగిన అనిశ్చితి, ద్రవ్యోల్బణం, అమెరికా, చైనా వాణిజ్య విభేదాలు, వృద్ధి తగ్గిపోవడం సహా పలు కారణాలు ఈ నష్టాలకు ప్రధాన కారణాలని నిపుణులు చెబుతున్నారు.
**వేచి ఉండాలి.. ని** ప్రపంచ మార్కెట్లలో పెరిగిన అనిశ్చితి కారణంగానే మార్కెట్లు పడిపోయాయని ఐసిఐసిఐ సెక్యూరిటీస్ విశ్లేషకులు అన్నారు. ఈ క్రమంలో నిఫ్టీ సూచిక 22,800 పాయింట్ల స్థాయికి చేరే వరకు పెట్టుబడులను వేచి ఉంచాలని ఇన్వెస్టర్లకు సూచించారు. దీంతోపాటు పలు అనిశ్చితాల మధ్య, 22,000 పాయింట్ల దగ్గర సపోర్ట్ లభించవచ్చన్నారు. అయితే, ప్రస్తుతం ప్రపంచ మార్కెట్లు క్షీణంగా ఉంటే, వీటిలో పెట్టుబడులు పెట్టడం మిగిలిన రిస్కు పరిగణనలోకి తీసుకోవడం కూడా కీలకం కానుంది.

**ప్రపంచ వ్యాప్తంగా వివిధ స్టాక్ మార్కెట్లు లో నష్టాలు**

| | |
|---|---|
| హాంకాంగ్: -13.6% | నెదర్లాండ్స్: -6.2% |
| తైవాన్: -9.6% | ఆస్ట్రేలియా: -6.2% |
| జపాన్: -9.5% | ఫ్రాన్స్: -6.1% |
| ఇటలీ: -8.4% | యుకె: -5.2% |
| సింగపూర్: -8% | మలేషియా: -4.5% |
| స్వీడన్: -7% | ఫిలిప్పీన్స్: -4.3% |
| చైనా: -7% | భారతదేశం: -4.1% |
| స్విట్జర్లాండ్: -7% | రష్యా: -3.8% |
| జర్మనీ: -6.8% | సౌదీ: -3.3% |
| స్పెయిన్: -6.4% | టర్కీ: -2.8% |

**సర్వీసెస్ సూచనలు :** పస్తుతం మార్కెట్లో పెరిగిన భయాందోళన నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రధాన పెట్టుబడి వ్యూహకర్త వి.కె. విజయకుమార్ అన్నారు. ఈ క్రమంలో వాణిజ్య యుద్ధం మాత్రమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లలో మరో సమస్యలు కూడా ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. వాణిజ్య ఒప్పందాలను దృష్టిలో ఉంచుకుని తర్వాత భారతదేశం వృద్ధి దిశగా కొనసాగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**ఏ రంగాలు పెట్టుబడులకు అనుకూలం :** ఈ మార్కెట్ భయాందోళన నేపథ్యంలో సందర్భంలో దేశీయ వినియోగ రంగాలు, ఆర్థిక, విమానయాన, హోటల్స్, ఆటోలు, సిమెంట్, రక్షణ రంగాలు, డిజిటల్ ప్లాట్ఫామ్స్ వంటి రంగాలు సంక్షోభం నుంచి సురక్షితంగా ఉండే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ట్రంప్ సుంకాలు ఎక్కువకాలం కొనసాగవని భావించినప్పటికీ, ఈ రంగాల్లో పెరుగుతున్న డిమాండ్ వల్ల పెట్టుబడిదారులకు సానుకూల ఫలితాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు అభిప్రాయపడుతున్నారు.
ట్రంప్ దెబ్బ టాటా మోటార్స్కు గట్టిగా తగిలింది. ఆటోమొబైల్ దిగుమతులపై 25శాతం టారిఫ్ అని ట్రంప్ ప్రకటించగానే.. అమెరికాకు ల్యాండ్ రోవార్, జాగ్వార్ ఎగుమతులను తాత్కాలికంగా నిలిపేసింది టాటా మోటార్స్. ఇక ఖతం. ఈ న్యూస్తో సోమవారం ఇంట్రాడేలో షేర్ వాల్యూ 10శాతం క్షీణించి లోయర్ సర్క్యూట్ను తాకింది. టాటా గ్రూపునకు చెందిన రిటైల్ సంస్థ ట్రెంట్ ఏకంగా 19శాతం డౌన్ ఫాల్ అయింది. టీసీఎస్, టాటా స్టీల్, టైటాన్, టాటా కన్జూమర్స్ అన్నీ పతనమయ్యాయి. 1.28 లక్షల కోట్ల మార్కెట్ విలువను కోల్పోయింది టాటా కంపెనీ.
**అన్ని షేర్లు ఫసక్..**అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఆటో, డాబర్ ఇండియా తదితర షేర్లు భారీగా పతనమయ్యాయి. బీఎస్ఈ ఇండెక్స్లో ఏకంగా 517 కంపెనీల షేర్లు లోయర్ సర్క్యూట్ను టచ్ చేశాయంటే మార్కెట్లు ఎంత దారుణంగా పడిపోయాయో తెలుస్తోంది.
**క్రొకడైల్ ఫెస్టివల్ :** ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయినప్పటి నుంచీ ఇదే దుస్థితి. ఇండియన్ స్టాక్ మార్కెట్లలోనే ఇప్పటి వరకు సుమారు 45 లక్షల కోట్ల మార్కెట్ వాల్యూ కరిగిపోయింది. సోమవారం ఒక్కరోజే 20 లక్షల కోట్ల సంపద ఖతం. ముందుముందు ఇంకెంత పతనం చూడాల్సి వస్తుందో అనే టెన్షన్ అందరిలోనూ నెలకొంది. బ్లాక్ మండేతో మనోళ్లు మటాష్ అన్నారు

## విజయ్ సేల్స్ బ్రాండ్ అంబాసిడర్గా విజయ్ దేవరకొండ




హైదరాబాద్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ రిటైల్ చైన్ న విజయ్ సేల్స్, దక్షిణ భారత మార్కెట్లో కంపెనీ నటుడు విజయ్ దేవరకొండతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ సహకారం బ్రాండ్ మరియు నటులు ఇద్దరికీ పరస్పర వృద్ధిని మరియు అపూర్వమైన మార్కెట్ చొచ్చుకుపోవడాన్ని వాగ్దానం చేసే అద్భుతమైన కూటమిని సూచిస్తుంది.ఈ భాగస్వామ్యం దక్షిణ భారత మార్కెట్లలో తన పాదముద్రను విస్తరించడంలో సహాయపడుతుంది, విజయ్ దేవరకొండ యొక్క అపారమైన ప్రజాదరణను మరియు తెలుగు మాట్లాడే రాష్ట్రాలు మరియు వెలుపల ఉన్న యువ వినియోగదారులతో బలమైన అనుబంధాన్ని పెంచుతుంది. విపరీతమైన అభిమానుల ఫాలోయింగ్ మరియు ట్రెండ్సెట్టింగ్కు ఖ్యాతి ఉన్న దేవరకొండ కేవలం స్టార్ పవర్ను మాత్రమే కాకుండా, విజయ్ సేల్స్ టార్గెట్ మార్కెట్లో ప్రధానమైన సాంకేతిక పరిజ్ఞానం ఉన్న యువ జనాభాతో నిజమైన ప్రతిధ్వనిని తెస్తుంది."ఈ సహకారం కేవలం బ్రాండ్ ఎండార్స్మెంట్ కంటే ఎక్కువబీ ఇది అత్యాధునిక సాంకేతికత మరియు ఆకాంక్షాత్మక జీవనశైలి మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఒక వ్యూహాత్మక దృష్టి" అని విజయ్ సేల్స్ డైరెక్టర్ నీలేష్ గుప్తా అన్నారు. "విజయ్ దేవరకొండ యువత, ఆవిష్కరణ మరియు ప్రామాణికమైన కనెక్టివిటీ యొక్క పరిపూర్ణ సంగమానికి ప్రాతినిధ్యం వహిస్తాడు. సాంకేతికత జీవనశైలికి అనుగుణంగా ఉండే ఒక ప్రత్యేకమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి మా భాగస్వామ్యం రూపొందించబడింది, ఇక్కడ ప్రతి వినియోగదారుడు తమ డైనమిక్ జీవితాలను పూర్తి చేసే అత్యుత్తమ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ఎంచుకునే అధికారం కలిగి ఉంటాడు. ఈ భాగస్వామ్యం మా లావాదేవీలను మించిన కథనాన్ని రూపొందించడం మరియు మా కస్టమర్లతో అనుబంధాన్ని ఏర్పరుస్తుంది."విజయ్ దేవరకొండ కోసం, ఈ భాగస్వామ్యం తన బ్రాండ్ను సినిమాకి మించి టెక్నాలజీ మరియు రిటైల్ రంగానికి విస్తరించే అవకాశాన్ని అందిస్తుంది. అన్నారు.

## హ్యుందాయ్ ఎక్స్టా హై సిఎన్జి కొత్త ఎక్స్ వేరియంట్





గురుగ్రామ్, : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్స్మార్ట్ మరియు యాక్సెస్ చేయగల మొబిలిటీ సొల్యూషన్లను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉంది ఎక్స్టా హై సిఎన్జి ద్యూ లైనప్లో కొత్త ఈఎక్స్ వేరియంట్ను పరిచయం చేసింది. జెన్ ఎంజెడ్ కస్టమర్ల కోసం రూపొందించబడిన, హ్యుందాయ్ ఎక్స్టా హై సిఎన్జి ద్యూ వినియోగదారులకు సరసమైన మరియు సమర్థవంతమైన ద్వి-ఇంధన ఎంపికను అందిస్తుంది. ఎక్స్టా హై సిఎన్జి ద్యూ ఎక్స్ వేరియంట్ హ్యుందాయ్ డిజైన్, నమ్మకం, ఆవిష్కరణ మరియు పనితీరు యొక్క ఖచ్చితమైన కలయిక. హ్యుందాయ్ ఎక్స్ హై-సిఎన్జి ద్యుయో కస్టమర్లకు అసాధారణమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది, వారు స్టైల్ మరియు ఎఫిషియన్సీపై రాజీ పడకూడదు.
ఈ కొత్త వేరియంట్ పరిచయంపై వ్యాఖ్యానిస్తూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ యొక్క హోల్-టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, " డమా కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చే స్మార్ట్ మొబిలిటీ సొల్యూషన్లను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా ఎక్స్ వేరియంట్ని పరిచయం చేయడం హ్యుందాయ్ సి ఎక్స్ శ్రేణి. కస్టమర్-సెంట్రిక్ విధానం, దాని సమర్థవంతమైన ద్వి-ఇంధన సాంకేతికత, మెరుగైన భద్రతా ఫీచర్లు మరియు హ్యుందాయ్ యొక్క సిగ్నేచర్ విశ్వసనీయతతో విస్తృత ప్రేక్షకులకు అందుబాటులో ఉండేలా చూసేందుకు, ఎక్స్టా హై సిఎన్జి ద్యూ ఎక్స్ వేరియంట్ మా గ్రీన్ మొబిలిటీ పోర్ట్ఫోలియోకు విస్తరింపజేస్తూనే ఉంది. అన్నారు. హ్యుందాయ్ ఎక్స్టర్ హై-సిఎన్జి డుయో అత్యాధునిక సాంకేతికత మరియు అధునాతన భద్రతా లక్షణాలను అందిస్తుంది, విశాలమైన ఇంటీరియర్తో అనుబంధించబడింది, ఇది నగర ప్రయాణాలకు మరియు హైవే ప్రయాణాలకు అనువైన ఎంపిక. ద్వంద్వ-సిలిండర్ సెటప్ బూట్ స్పేస్ను పెంచుతుంది, అసాధారణమైన పనితీరును

## లాయిడ్ లగ్జూరియా కలెక్షన్స్ ఆవిష్కరణ




హావెల్స్ ఇండియాకు చెందిన ప్రముఖ కన్స్యూమర్ డ్యూరబుల్స్ బ్రాండ్ లాయిడ్ లక్సూరియా కలెక్షన్ విడుదలతో లగ్జరీ కూలింగ్ సొల్యూషన్స్ యొక్క కొత్త లైనప్ తో తన ఉత్పత్తి ఆఫర్ ను పెంచుతోంది. ఈ ఉత్తేజకరమైన విస్తరణలో వినూత్న స్టన్నెర్ పరిచయం మరియు ఇప్పటికే ప్రాచుర్యం పొందిన స్టెల్లార్ %డ% స్టైలస్ మోడళ్ల విస్తరణ ఉన్నాయి. దీనితో లాయిడ్ తన ప్రీమియం ఎయిర్ కండిషనర్ ఆఫర్లను పెంచుతోంది. హై-ఎండ్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ కు ప్రతిస్పందిస్తోంది. అదనంగా వినియోగదారుల డిమాండ్ లో ఊహించిన పెరుగుదలను తీర్చడానికి మరియు గత సంవత్సరం విజయవంతమైన ప్రయోగాన్ని నిర్మించడానికి లాయిడ్ తన ఘిలోత్ మరియు శ్రీ సిటీ ప్లాంట్ల ఉమ్మడి తయారీ సామర్థ్యాన్ని సంవత్సరానికి 3 మిలియన్ ఎసిఎస్లకు పెంచింది.
లాయిడ్ లక్సూరియా కలెక్షన్ అత్యున్నత స్థాయి హస్తకళా నైపుణ్యం, సృజనాత్మక సాంకేతికత శక్తి సామర్థ్యం మరియు డిజైన్ ఎసిలను తీసుకువస్తుంది. ప్రీమియం ఎయిర్ కండిషనింగ్ సొల్యూషన్స్ కోసం వినియోగదారుల డిమాండ్ పై లోతైన అవగాహనతో ఈ విస్తరణ జరిగింది. ఈ విభాగంపై దృష్టిని పెంచడం ద్వారా లాయిడ్ కేవలం అంచనాలను అందుకోవడమే కాక ఇది సౌకర్యం మరియు సృజనాత్మకత కోసం బార్ ను పెంచుతోంది.నాణ్యత, పనితీరు మరియు శైలికి ప్రాధాన్యత ఇచ్చే వినియోగదారుల అవసరాలను అందిస్తోంది.
ఆవిష్కరణపై హావెల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యోగేష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, "లాయిడ్ ఎల్లప్పుడూ ఆవిష్కరణలో ముందంజలో ఉంటుంది. మరియు గత సంవత్సరం లైనప్ అసాధారణంగా మంచి ఆదరణ పొందింది. ఇది ప్రీమియం ఎసి మార్కెట్ లో మా స్థానాన్ని నిజంగా బలోపేతం చేసింది. లక్సూరియా సేకరణను ప్రారంభించడం ఆ విజయాన్ని నిర్మించడానికి మరియు ఆలోచనాత్మకంగా క్యూరేటెడ్ శీతలీకరణ పరిష్కారాలకు పెరుగుతున్న డిమాండ్ కు ప్రతిస్పందించడానికి మా మార్గం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కూలింగ్, వాయిస్ కమాండ్స్ వంటి ఫీచర్లతో స్టన్నెర్ ఎయిర్ మా పోర్ట్ఫోలియోను వేరు చేస్తుంది. ఎయిర్ కండిషనింగ్ లో లగ్జరీ వైపు అడుగులు వేయడం అంటే హై ఎండ్ ఫీచర్లను జోడించడం మాత్రమే కాదుబీ ఇది పూర్తి అనుభవాన్ని సృష్టించడం గురించి స్టన్నెర్, స్టెల్లార్, స్టైలస్ లతో కంఫర్ట్ అంటే ఏంటో రీడిజైనింగ్ చేస్తున్నాం. శ్రీసిటీలో మా ఉత్పాదక సామర్థ్యాన్ని విస్తరించడం ఈ దార్శనికతపై మా విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది మరియు నాణ్యమైన మా ఉన్నత ప్రమాణాలకు కట్టుబడి ఉంటూనే అద్భుతమైన విలువను అందించడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అన్నేఆరు.

## గొప్ప డీల్స్తో అమెజాన్ నేషనల్ పెట్ డే




బెంగుళూరు : ఈ జాతీయ పెట్ దినోత్సవం (నేషనల్ పెట్ డే) సందర్భంగా, గొప్ప విలువకు ప్రత్యేకంగా కూర్చిన పెంపుడు జంతువులకు అవసరమైన వస్తువుల కలెక్షన్ను అందించే, ఏప్రిల్ 11 నుండి 14 తేదీల మధ్య నడిచే అమెజాన్ఒక ప్రత్యేకమైన స్టోర్ ఫ్రంట్ తో మీ పెంపుడు జంతువులను మరింత ముద్దు చేసేందుకు వీలు కల్పిస్తుంది. ఒకటే చోట వివిధ విభాగాలకు చెందిన విస్తృత శ్రేణి ఉత్పత్తులను పొందగలుగుతారు %-% తద్వారా శ్రమ లేకుండా, సౌకర్యవంతంగా పెట్ కేర్ చేయగలుగుతారు. పోషకవంతమైన ట్రీట్స్ మొదలుకుని, వినోదంగా ఉండే బొమ్మలు, అగ్రశ్రేణి గ్రూమింగ్ ఉత్పత్తులు, పెంపుడు జంతువులు ఉండేందుకు ముచ్చటగా ఉండే అవసరమైన ఉత్పత్తుల కోసం స్టోర్ఫ్రంట్, పెడిగ్రీ, డ్రూల్స్, రాయల్ కెనైన్, మూచీ, ఫర్మీనా, హిమాలయా, ఇంకా మరెన్నో అగ్రశ్రేణి ఉత్పత్తులను అందిస్తోంది. వేగంగా, విశ్వసనీయమైన డెలివరీ కూడా లభిస్తుంది కనుక, పెట్ కోసం షాపింగ్ ఇంత ఆనందదాయకంగా, సౌకర్యవంతంగా మునుపెన్నడూ ఉండి ఉండదు. అమెజాన్ పేతో కస్టమర్లకు గొప్ప సేవింగ్స్ కూడా లభిస్తాయి. వేలాది పెట్ ఉత్పత్తులకు సేమ్-డే (అదే రోజు) డెలివరీ అవకాశం అందుబాటులో ఉండటంతో, ప్రైమ్ మెంబర్లకు షాపింగ్ మరింత సులభం అవుతుంది. రూ 5000ల కనీస ఆర్డర్ కు %ూదీ×% క్రెడిట్ కార్డుతో జరిపే చెల్లింపు పై 10% తగ్గింపు సౌకర్యాన్ని కస్టమర్లు పొందగలుగుతారు.

## మొబిల్ డెల్వాక్ 100 ఏళ్ల వేడుక




భారత్ - ఈ సంవత్సరం, మొబిల్ డెల్వాక్ బ్రాండ్ డీజిల్ ఇంజిన్ లూబ్రికేషన్లో ఒక శతాబ్దపు ఆవిష్కరణలను సూచిస్తూ తన 100వ వార్షికోత్సవాన్ని వేడుక చేసుకుంటోంది. ఇంజిన్ పనితీరు, ఎండ్యూరన్స్ పరిమితులను నిరంతరం ముందుకు తీసుకెళ్లడానికి సంబంధించి మొబిల్ డెల్వాక్ బ్రాండ్ ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందింది.
ఈ మైలురాయిని వేడుక చేసుకునేందుకు, తరాలుగా విశ్వసిస్తూ వచ్చిన కొనుగోలుదారులను, నిరంతరం కొత్త ప్రమాణాలను సృష్టిస్తూ వచ్చిన ఉద్యోగులను గౌరవించడానికి, మొబిల్ డెల్వాక్ బృందం ఏడాది పొడవునా బ్రాండ్ చరిత్ర నుండి అత్యంత ముఖ్యమైన కథలను చాటిచెప్పనుంది. ఈ కథనాలు అవకాశాలను పునర్నిర్వచించిన మొబిల్ డెల్వాక్ కొనుగోలుదారులు, ప్రపంచాన్ని అనుసంధానించిన విమానాలు, విప్లవాత్మక సూత్రాలను అభివృద్ధి చేసిన ఇంజనీర్లు మరియు అనేక ఇతర అంశాలను ప్రదర్శిస్తాయి."మొబిల్ డెల్వాక్ ఉత్పత్తులు విశ్వసనీయతను అందించేలా రూపొందించబడ్డాయి, ప్రతిరోజూ పనితీరును అందిస్తాయి - వాటిపై ఆధారపడిన కొనుగోలుదారుల మాదిరిగానే", అని ఎక్సాన్ మొబిల్ లూబ్రికెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ లూబ్రికెంట్స్ (సౌత్ ఏషియా పసిఫిక్) మార్కెటింగ్ డైరెక్టర్ చార్లీన్ పెరీరా అన్నారు.
"100 సంవత్సరాల వారసత్వంతో, మొబిల్ డెల్వాక్ ఈ మైలురాయిని దాని పరిశ్రమ నాయకత్వానికి నిద ర్శనంగా వేడుక చేసుకుంటోంది. ఈ విజయం రాబోయే సంవత్సరాల్లో పరిశ్రమలు సమర్థవంతంగా ముం దుకు సాగడం కోసం సరిహద్దులను అధిగమించడానికి, పురోగతిని నడిపించడానికి మాకు స్ఫూర్తి నిస్తుంది" అని అన్నారు.

# మాతృ భాషకు పెద్ద పీట వేయాలి

**-శాసనసభాధిపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు - -3 వ ప్రపంచ తెలుగు మహా సభల లోగో ఆవిష్కరణ.**

విశాఖపట్నం: మాతృ భాషకు పెద్ద పీట వేయడం ప్రభుత్వ, ప్రజల బాధ్యత అని, మాతృ భాషలో మాట్లాడడం ప్రతి ఒక్కరూ గర్వం గా భావించాలని , విద్యా బోధనలో తెలుగుకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని , మాకు రాజకీయ జీవితం ప్రసాదించిన. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారకరామారావు తెలుగు భాష, సంస్కృతి, తెలుగు వారి స్వాభిమానం కోసం జీవించి అందరికీ ఆదర్శం గా నిలిచారని శాసనసభాధిపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తెలుగు సంస్కృతి కి ప్రాధాన్యత నిస్తూ మాతృ భాషను మరింత ముందుకు తీసుకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవడం అభినందనీయం అని అయ్యన్న పాత్రుడు అన్నారు.డా.గజల్ శ్రీనివాస్, ఆంధ్ర సారస్వత పరిషత్తు , ఆంధ్ర ప్రదేశ్ ఆధ్యక్షంలో 2026 జనవరి 3,4,5 తేదీలలో అమరావతి రాజధాని ప్రాంతం గుంటూరు శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ గ్రౌండ్స్ లో 3 వ ప్రపంచ తెలుగు మహా సభలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ప్రశంసించారు.తదుపరి ఆంధ్ర సారస్వత పరషత్తు, ఆంధ్ర ప్రదేశ్ మూడవ ప్రపంచ తెలుగు మహా సభలు – 2026 లోగో ను గోల్ఫ్ క్లబ్ , విశాఖపట్నం లో ఘనంగా ఆవిష్కరించారు..డా. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాషాభిమాని ఆత్మీయులు , ఆంధ్ర ప్రదేశ్. శాసన సభ సభాధిపతి అయ్యన పాత్రుడు గారి చేతుల మీదుగా లోగో ఆవిష్కరణ జరగడమంటే ప్రతి తెలుగు బిడ్డ ఈ లోగో ను ఆవిష్కరించి నట్టే అని, ఆంధ్ర మేవ జయతే అన్న నినాదం తో ఆంధ్ర ప్రదేశ్ లో అతి పెద్ద తెలుగు పండుగగా తెలుగు మహా సభలు జరుగుతాయని, ముఖ్య మంత్రులు, గవర్నర్లు, కేంద్ర ప్రముఖులు, దేశాధినేతలు, న్యాయమూర్తులు, చలన చిత్ర, సాహితీ, సాంస్కృతిక ప్రముఖులు ఈ పండుగలో పాల్గొంటారని డా. గజల్ శ్రీనివాస్ తెలిపారు. యువతకు, విద్యార్థినీ విద్యార్థులకు ఈ తెలుగు మహా సభలలో వారి సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రాధాన్యత నిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పరిషత్ కార్యదర్శి ధవేజీ, మేడికొండ శ్రీనివాస్ చౌదరి, తెలుగు మహా సభల ముఖ్య సమన్వయ కర్త పి.రామచంద్ర రాజు, రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు వై.డి.రామారావు, కళా భారతి అధ్యక్షులు ఎమ్.ఎస్.ఎన్.రాజు, శ్రీమతి కోడూరి సుశీల గార్లు పాల్గొన్నారు.




# మరోసారి బిజేపీదే ఫస్ట్ ప్లేస్

**- రూ.2243 కోట్ల విరాళాలతో తొలి స్థానం - రూ.281.48 కోట్లతో రెండో స్థానంలో కాంగ్రెస్**

**పార్టీల విరాళాలపై నివేదిక వెల్లడించిన ఏడిఆర్ - కాంగ్రెస్, ఆప్, ఎన్సిపి, ఎంసిపిఐల విరాళాలలో భారీ తరుగుదల**

న్యూఢిల్లీ : విరాళాల విషయంలో బీజేపీ మరోసారి తొలి స్థానంలో నిలిచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆ పార్టీకి 8,358 విరాళాల నుంచి రూ.2,243 కోట్లకుపైగా సమకూరినట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ ( నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం అత్యధిక విరాళాలను పొందిన రెండో అతిపెద్ద పార్టీగా కాంగ్రెస్ నిలిచింది. దీనికి 1,994 విరాళాల ద్వారా రూ.281.48 కోట్లు వచ్చాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని జాతీయ పార్టీలకు మొత్తం 12,547 విరాళాల ద్వారా రూ.2,544.28 కోట్లు అందాయి. 2022-2023 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2023-24లో జాతీయ పార్టీలకు విరాళాలు 199 శాతం మేర పెరిగాయి. 2023-24లో జాతీయ పార్టీలకు వచ్చిన మొత్తం విరాళాల్లో 88 శాతం ఒక్క బీజేపీ ఖాతాలోకే చేరాయి.

**కాంగ్రెస్ విరాళాలు 252.18 శాతం జంప్**

2022-23లో బీజేపీకి రూ.719.858 కోట్ల విరాళాలు రాగా, 2023-24లో ఆ పార్టీకి రూ.2,243.94 కోట్ల డొనేషన్లు వచ్చాయి. మొత్తంగా 211.72 శాతం పెరుగుదల నమోదైంది.

2022-23లో కాంగ్రెస్కు రూ.79.924 కోట్ల విరాళాలు రాగా, 2023-24లో రూ.281.48 కోట్ల డొనేషన్లు వచ్చాయి. దీంతో 252.18 శాతం పెరుగుదల నమోదైంది.

ఆమ్ ఆద్మీ పార్టీ ), కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్), నేషనల్ పీపుల్స్ పార్టీ తమకు వచ్చే విరాళాలు బాగా తగ్గాయని ప్రకటించాయి.

2023-24లో ఆమ్ ఆద్మీ పార్టీ విరాళాలు 70.18 శాతం లేదా రూ. 26.038 కోట్లు, %చీఙా% విరాళాలు 98.02 శాతం లేదా రూ. 7.331 కోట్లు మేర తగ్గిపోయాయి.

ఎన్నికల విరాళాల వివరాలతో 2024 సెప్టెంబర్ 30లోగా నివేదికలను సమర్పించాలని రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించింది. అయితే బీఎస్పీ, ఆప్ మాత్రమే సకాలంలో నివేదికలు సమర్పించాయి. బీజేపీ 42 రోజులు ఆలస్యంగా నివేదికను సమర్పించింది. సీపీఐ(ఎం), కాంగ్రెస్, ఎన్పీపీలు 43, 27, 23 రోజులు ఆలస్యంగా నివేదికలు ఈసీకి సమర్పించాయి.

రూ.20వేలకు మించిన రేంజులో ఒక్క విరాళం కూడా రాలేదని బీఎస్పీ మరోసారి ప్రకటించింది.

**కార్పొరేట్, వ్యక్తిగత విరాళాల లెక్కలివీ**

2023-24లో కార్పొరేట్/వ్యాపార రంగాల నుంచి జాతీయ పార్టీలకు మొత్తం 3,755 విరాళాలు అందాయి. వీటి మొత్తం విలువ రూ. 2,262.55 కోట్లు. ఇది మొత్తం విరాళాలలో 88.92 శాతానికి సమానం. ఇక 8,493 మంది వ్యక్తిగత దాతల నుంచి రూ. 270.872 కోట్లు పార్టీలకు అందాయి. ఇవి మొత్తం విరాళాలలో 10.64 శాతానికి సమానం.

కార్పొరేట్/వ్యాపార రంగాల నుంచి 3,478 విరాళాల ద్వారా బీజేపీకి రూ. 2,064.58 కోట్లు సమకూరాయి. 4,628 మంది వ్యక్తిగత దాతల నుంచి ఆ పార్టీకి రూ.169.126 కోట్లు అందాయి.

కార్పొరేట్/వ్యాపార రంగాల నుంచి 102 విరాళాల ద్వారా కాంగ్రెస్ పార్టీకి రూ.190.3263 కోట్లు సమకూరాయి. 1,882 మంది వ్యక్తిగత దాతల నుంచి ఆ




పార్టీకి రూ. 90.899 కోట్లు అందాయి.

2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇతర జాతీయ పార్టీల కంటే తొమ్మిది రెట్లు ఎక్కువగా బీజేపీకి కార్పొరేట్ విరాళాలు వచ్చాయి.

ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ ఏకంగా రూ.880 కోట్లు

2023-24లో బీజేపీ, కాంగ్రెస్లకు కలిపి ఏకంగా రూ. 880 కోట్ల విరాళం ఇచ్చింది ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్. ఈ ట్రస్ట్ బీజేపీకి రూ.723.675 కోట్లు ఇవ్వగా, మొత్తం విరాళాల్లో 32.25 శాతం ఇవే.

ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్టు కాంగ్రెస్ పార్టీకి రూ.156.4025 కోట్ల విరాళం ఇచ్చింది. ఈ పార్టీ అందుకున్న మొత్తం విరాళాల్లో 55.56 శాతం(సగానికిపైగా) ఇవే.

2023-24లో ట్రయంఫ్ ఎలక్టోరల్ ట్రస్ట్ బీజేపీకి రూ.127.50 కోట్లను విరాళంగా ఇచ్చింది. జైభారత్ ఎలక్టోరల్ ట్రస్టు నుంచి బీజేపీకి రూ.5 కోట్ల విరాళం వచ్చింది. డెరైవ్ ఇన్వెస్ట్మెంట్స్ బీజేపీకి రూ.50 కోట్లు, కాంగ్రెస్కు రూ.3.20 కోట్లను విరాళంగా ఇచ్చింది.

బీజేపీకి ఆక్మే సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.51 కోట్లు, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ రూ.50 కోట్లు, రుంగ్తా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.50 కోట్లు, దినేష్ చంద్ర ఆర్ అగర్వాల్ ఇన్ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.30 కోట్లు విరాళంగా ఇచ్చాయి.

# పారిపోవద్దు.. ఉద్యోగాలివ్వండి

**ఎన్ఎస్యూఐ ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**




బెగుసరాయ్ః బిహార్లోని బెగుసరాయ్లో కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఎన్ఎస్యూఐ(నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా) నేషనల్ ఇన్ఛార్జి కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ భారీ ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ (%=ఖుప్తబశ్రీ +ఖఅన్ప్రఅ%) పాల్గొన్నారు. ఈసందర్భంగా యువతకు ఉద్యోగాలు ఏవని ప్రశ్నించారు. బిహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నేతలు పారిపోవద్దని.. యువతకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలు విని ప్రజలు ఇకపై మోసపోరన్నారు. తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బిహార్ యువత సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు ఆదివారం రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. బిహార్లో నిర్వహిస్తున్న 'వైట్ టీ-షర్ట్' ఉద్యమంలో యువత పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లడం ఆపాలని.. అందరం కలిసి రాష్ట్రంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, పేపర్ లీక్లు మొదలైన సమస్యలపై పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

రాహుల్ మాటలపై భాజపా స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీకి మరో పరాజయం రాబోతోందని ఎద్దేవా చేసింది. "ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో రాహుల్ గాంధీ మొత్తం కాంగ్రెస్ ఓడను ముంచేశారు. బిహార్లో కూడా అదే జరుగుతుంది. ఆయన ఎక్కడికి వెళ్తే అక్కడ కాంగ్రెస్ మునిగిపోతుంది. ఛత్తీస్గఢ్, హరియాణా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, దిల్లీ ఎన్నికల్లో ఆ విషయం ఇప్పటికే స్పష్టమయ్యింది. బిహార్లో కూడా కాంగ్రెస్ను ముంచడానికి ఆయన బయల్దేరారు" అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ దుయ్యబట్టారు. ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలో, 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను ప్రకటించింది. బిహార్లో అయినా గెలుపొందాలని కాంగ్రెస్ నేతలు కొత్త వ్యూహాలు రచిస్తున్నారు. మళ్లీ అధికారం దక్కించుకోవడానికి ఎన్డీఏ ప్రభుత్వం సిద్ధమవుతోంది.

# పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీ పెంపు



**పెట్రోల్ పై రూ13, డీజిల్ పై రూ.10కి పెంచిన కేంద్రం**

**ధరల్లో ఎలాంటి మార్పు ఉండదని క్లారిటీ**

న్యూఢిల్లీః పెట్రోల్, డీజిల్పై ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. లీటర్పై రూ.2 ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫలితంగా పెట్రోల్పై ఎక్సైజ్ డ్యూటీ రూ13, డీజిల్పై రూ.10కి చేరింది. సోమవారం అర్ధరాత్రి తర్వాత (ఏప్రిల్ 8 నుంచి) పెంచిన ఎక్సైజ్ డ్యూటీ అమల్లోకి రానున్నట్లు వివరించింది.

మరోవైపు పెట్రో ధరల పెంపుపైనా కేంద్రం స్పష్టత ఇచ్చింది. రిటైల్ ధరల్లో ఎలాంటి మార్పు ఉండబోదని క్లారిటీ ఇచ్చింది. ఈ ఎక్సైజ్ డ్యూటీ పెంపు వల్ల రిటైల్ ధరలపై ఎలాంటి ప్రభావం చూపబోదని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయంతో పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరల్లో పెరుగుదల ఉండదని చమురు మార్కెటింగ్ కంపెనీలు సమాచారం ఇచ్చినట్లు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వశాఖ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. అంతర్జాతీయ మార్కెట్లో ప్రస్తుతం బ్యారెల్ ముడి చమురు ధర 60డాలర్లుగా ఉందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ వెల్లడించారు."పెట్రోల్, డీజిల్పై ఎక్సైజ్ డ్యూటీ రూ. 2 పెరుగుతున్నాయని నోటిఫికేషన్ చూసి ఉంటారు. దాని గురించి నేను ముందుగానే స్పష్టం చేస్తాను. ఇది వినియోగదారునికి వర్తించదు. అంతర్జాతీయంగా ముడి చమురు బ్యారెల్ ధర 60 డాలర్లకు తగ్గింది, కానీ మన చమురు మార్కెటింగ్ కంపెనీలు 45 రోజుల వ్యవధిలో నిల్వలను కలిగి ఉన్నాయని గుర్తించుకోవాలి. జనవరిలో ముడి చమురు ధర 83 డాలర్లుగా ఉంది. ఆ తర్వాత 75 డాలర్లకు తగ్గింది. మొత్తానికి ముడి చమురు బ్యారెల్ సగటు ధర 75డాలర్లుగా ఉంది. ప్రపంచ ధరలకు అనుగుణంగా చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించాలని మీరు ఆశించవచ్చు. దానికి నా సమాధానం నియంత్రణ లేని రంగంలో, మార్కెట్ రిటైల్ ధరను తదనుగుణంగా సర్దుబాటు చేస్తారని ఆశించవచ్చు. అలని హర్దీప్ సింగ్, కేంద్రమంత్రి అన్నారు.

కాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాల కారణంగా ట్రేడ్ వార్ వస్తుందన్న ఆందోళనలు నెలకొన్నాయి. ఫలితంగా అంతర్జాతీయ ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ తరుణంలోనే ఎక్సైజ్ సుంకం పెంపు చోటుచేసుకుంది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినందు వల్ల ఈ అదనపు భారాన్ని చమురు సంస్థలు సర్దుబాటు చేసుకుంటాయని తెలుస్తోంది.

# 26 మంది నక్సలైట్లు లొంగుబాటు



దంతేవాడ: ఛత్తీస్గఢ్లో మావోయిస్టులకు మరో గట్టి దెబ్బ తగిలింది. వచ్చే ఏడాది మార్చిలోగా దేశంలో మావోయిస్టులను పూర్తిగా ఏరివేస్తామని కేంద్ర హెూం శాఖ అమిత్షా పదేపదే చేస్తున్న హెచ్చరికలు, రాష్ట్ర ప్రభుత్వ పునరావాసాల చర్యలతో దంతేవాడలో 26 మంది మావోయిస్టులు సోమవారం లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో రివార్డులు ప్రకటించిన పలువురు మావోయిస్టులు కూడా ఉన్నారు.కొద్ది నెలలుగా భద్రతా బలగాలకు, నక్సల్స్కు మధ్య పలు ఎన్కౌంటర్లు చోటుచేసుకున్నాయి. అయితే క్రమంగా నక్సల్స్లో మార్పు కనిపిస్తోంది. లొంగిపోవడానికి ఐచ్ఛికంగా ముందుకు వస్తున్నారు. తాజాగా 26 మంది నక్సలైట్లు లొంగిపోవడంపై దంతేవాడ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గౌరవ్ రాయ్ మాట్లాడుతూ, పోలీస్ సీనియర్ అధికారులు, సీఆర్పీఎఫ్ అధికారుల ముందు వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. అడవుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అంతర్గత విభేదాలు, మావోయిస్టు సిద్ధాంతాలపై భ్రమలు తొలగిపోవడం వంటివి ఇందుకు కారణాలుగా వారు చెప్పినట్టు తెలిపారు. లొంగిపోయిన వారంతా జన్మిలీషియా, రివల్యూషనరీ పార్టీ కమిటీ (ఆర్పీసీ), మావోయిస్ట్ జనతన సర్కార్ విభాగాలు, దండకారణ్య ఆదివాసి కిసాన్ మజ్దూర్ సంఘటన్ (డీఏకేఎంఎస్), చేతనా నాట్యమండలి (సీఎన్ఎం)కి చెందిన వారని వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులలో రాజేష్ కశ్యప్పై రూ.3 లక్షలు, కోసా మాద్విపై రూ.1, ఛోటు కుంజంపై రూ.50 వేలు రివార్డు ఉందని అధికారులు తెలిపారు.కాగా, తాజా లొంగుబాటులతో 2022 జూన్ నుంచి ఇంతవరకూ దంతేవాడలో ఆయుధాలు విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసిన నక్సలైట్ల సంఖ్య 953కు పెరిగింది. వీరిలో 224 మందిపై రివార్డు ఉంది. ఒక్క 2024లోనే బస్తర్ ప్రాంతం నుంచి 792 మంది నక్సలైట్లు లొంగిపోయారు. బస్తర్లో దంతేవాడతో సహా ఏడు జిల్లాలు ఉన్నాయి.

# రేపు 'నవకర్ మహామంత్ర దివస్'లో ప్రధాని

**జైనమతంలో అత్యంత ప్రముఖ్యత కలగిన లార్డ్ మహావీర్ జయంతి**




న్యూఢిల్లీ : దేశ రాజధానిలోని విజ్ఞాన్ భవన్లో ఏప్రిల్ 9న 'నవకర్ మహామంత్ర దివస్'లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. అధికారిక ప్రకటన ప్రకారం, ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.నవ్కర్ మహామంత్ర దివస్ అనేది ఆధ్యాత్మిక సామరస్యం మరియు నైతిక స్పృహ యొక్క ముఖ్యమైన వేడుక, ఇది నవ్కర్ మహామంత్ర యొక్క సామూహిక పఠనం ద్వారా ప్రజలను ఏకం చేయడానికి ప్రయత్నిస్తుంది - జైనమతంలో అత్యంత గౌరవనీయమైన మరియు సార్వత్రిక శ్లోకం.అహింస, వినయం మరియు ఆధ్యాత్మిక ఔన్నత్యం యొక్క సూత్రాలలో పాతుకుపోయిన మంత్రం జ్ఞానోదయ జీవుల సద్గుణాలకు నివాళులర్పిస్తుంది మరియు అంతర్గత పరివర్తనను ప్రేరేపిస్తుంది.దివాస్ స్వీయ-శుద్ధి, సహనం మరియు సామూహిక శ్రేయస్సు యొక్క విలువలను ప్రతిబింబించేలా వ్యక్తులందరినీ ప్రోత్సహిస్తుంది. 108 కంటే ఎక్కువ దేశాల నుండి ప్రజలు శాంతి మరియు ఐక్యత కోసం ప్రపంచ పఠనంలో చేరతారు.615 %దీజ%లో రాజ కుటుంబంలో జన్మించి, బాల్యంలోనే 'వర్ధమాన' అనే పేరు పెట్టుకున్న లార్డ్ మహావీర్ జయంతి సందర్భంగా మహావీర్ జయంతిని జరుపుకుంటారు. మహావీర్ సంవత్ ప్రకారం ఇది ఏప్రిల్ 10 న జరుపుకుంటారు.వర్ధమాన పెద్దయ్యాక, అతను 30 సంవత్సరాల వయస్సులో తన రాచరిక స్థితిని త్యజించాడు మరియు సత్యం మరియు జ్ఞానోదయం కోసం తన ఆధ్యాత్మిక యాత్రను ప్రారంభించాడు. అతను 'కేవల జ్ఞానాన్ని' సాధించడానికి తపస్సును ఆచరించాడు మరియు 12 సంవత్సరాలు అడవిలో ధ్యానం చేశాడు. ఆ తర్వాత జైనమతం అనే ధర్మాన్ని ప్రచారం చేశాడు.ప్రపంచవ్యాప్తంగా జైన సమాజం మహావీరుని జయంతిని ఆనందం మరియు ఉత్సాహంతో జరుపుకుంటుంది. మహావీరుడు జైనమతం యొక్క 24వ తీర్థంకరుడు, మరియు అతని బోధనలు శాంతి మరియు సామరస్యాన్ని వ్యాప్తి చేసాయి. మహావీర్ జయంతి పండుగను ప్రపంచంలో, ముఖ్యంగా భారతదేశంలో జైనమతం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయడానికి జరుపుకుంటారు. 'అహింసా పర్మో ధర్మం' లేదా అహింస యొక్క కీలక బోధన నేడు ప్రపంచంలో గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉంది.

# గాజా.. ఇక ఎవరూ ఉండలేరక్కడ!

**భీకర దాడులతో గాజాలోకి చొచ్చుకు పోయిన ఇజ్రాయెల్ సైన్యం**

**సగానికి పైగా భూభాగాన్ని తన అధీనంలోకి తెచ్చుకున్నామని ప్రకట**




గాజా: గాజా లోకి చొచ్చుకుపోతోన్న ఇజ్రాయెల్సైన్యం 50 శాతం భూభాగాన్ని అధీనంలోకి తెచ్చుకుంది. బెంజమిన్ నెతన్యాహు సేనలు గత నెల నుంచి హమాస్పై యుద్ధాన్ని తిరిగి ప్రారంభించడంతో పాలస్తీనా ప్రజలకు నిలువనీడ లేకుండా పోతోంది. ఇళ్లు, పొలాలు, ఇతర మౌలిక సదుపాయాలను మళ్లీ వాడుకోలేని విధంగా ధ్వంసం చేస్తున్నాయని హక్కుల సంఘాలు వెల్లడించాయి. దాంతో మిలిటరీ బఫర్ జోన్ ఇటీవల వారాల్లో రెట్టింపయింది. బందీలను విడిపించేందుకే ఈ స్థాయిలో ఒత్తిడి తీసుకువస్తున్నట్లు ఇజ్రాయెల్ చెప్తోంది. హమాస్ ఓడిపోయిన తర్వాత గాజాలో భద్రతాపరమైన నియంత్రణను కలిగి ఉంటామని ఇటీవల ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే ఈ కూల్చివేతల్లో భాగమైన ఒక సైనికుడు మాట్లాడుతూ.. "వారు ఇక్కడకు తిరిగి రావడానికి ఇంకా ఏమీ మిగల్లేదు. ఇక వారు ఎప్పటికీ తిరిగి రారు" అని పాలస్తీనా ప్రజలను ఉద్దేశించి మీడియాతో మాట్లాడారు. ఆ నేల బంజరు భూమిగా మారిపోతోందని వ్యాఖ్యానించారు. దీనిపై ఇజ్రాయెల్ సైన్యం స్పందించింది. తమ దేశాన్ని రక్షించుకోవడానికి, మరీ ముఖ్యంగా 2023లో హమాస్ దాడితో భయాందోళనల్లో చిక్కుకుపోయిన దక్షిణ ప్రాంతంలో భద్రతను మెరుగుపర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పింది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నేడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ను కలవనున్న నేపథ్యంలో గాజాపై టెల్ అవీవ్ వరుస దాడులకు పాల్పడుతుండడం గమనార్హం. ట్రంప్తో భేటీలో భాగంగా నెతన్యాహు హమాస్పై ఇజ్రాయెల్ యుద్ధం, బందీల విడుదల, ఇరాన్ అణుసంక్షోభం, తమ దేశంపై విధించిన 17శాతం టారిఫ్లపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గాజాలో యుద్ధం ప్రారంభమైనప్పటినుంచి నెతన్యాహు వాషింగ్టన్ పర్యటనకు వెళ్లడం ఇది నాలుగోసారి.

కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపుపై చర్చలకు సిద్ధమవుతున్న తరుణంలో గత నెల గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఆ కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులు జరిపినట్లు చెప్పారు. ఈ దాడులతో ఇజ్రాయెల్ తమ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. ఇక్కడ అప్పటి నుంచి కాల్పుల విరమణ ఒప్పందం పక్కనపడిపోయింది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ సైన్యం గాజాలోకి చొచ్చుకుపోతోంది. నెతన్యాహు అమెరికా పర్యటనలో నేపథ్యంలో తాజాగా జరిగిన దాడుల్లో 57 మంది కోల్పోయారు. 137 మంది గాయపడ్డారు. 18 నెలల ఘర్షణలో 50వేల మందికి పైగా గాజా పౌరులు మరణించారని హమాస్ వెల్లడించింది.

**బద్లాపూర్ ఎన్కౌంటర్ కేసులో**

# ముంబై హైకోర్టు సంచలన తీర్పు



ముంబై: మహారాష్ట్రలోని రాణె జిల్లా బద్లాపూర్ లోని ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై గత ఏడాది సెప్టెంబర్లో జరిగిన లైంగిక దాడి కేసు సంచలనమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అక్షయ్ షిండే ఆ తర్వాత పోలీసు ఎన్కౌంటర్లో మృతి చెందాడు. దీనిపై ముంబై హైకోర్టు సోమవారంనాడు కీలక ఆదేశాలు జారీ చేసింది. కాల్పుల్లో పాల్గొన్న ఐదుగురు పోలీసులపై రెండ్రోజుల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎన్కౌంటర్పై దర్యాప్తునకు'సిట్' ఏర్పాటు చేయాలని క్రైం బ్రాంచ్ జాయింట్ పోలీస్ కమిషనర్కు సూచించింది. జస్టిస్ రేవతి మోహిత్ దేరే, డాక్టర్ నీల గోఖలేతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలిచ్చింది.ఈ కేసులో ఇంతవరకూ రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. ఇలాంటి చర్యలతో రాష్ట్ర చట్టబద్ధతను, నేర న్యాయ వ్యవస్థపై సామాన్యుల విశ్వాసం దెబ్బతింటుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్ దీనిపై వివరణ ఇస్తూ, ఈ కేసును సీఐడీ ఇప్పటికే దర్యాప్తు చేస్తోందన్నారు. విస్తృత దర్యాప్తునకు అలహాబాద్ హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ నేతృత్వంలో ప్రభుత్వం ఒక కమిషన్ కూడా ఏర్పాటు చేసిందన్నారు. హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వాలని కోరారు. ఇందుకు ధర్మాసనం నిరాకరించింది. రెండ్రోజుల్లోగా సిట్కు అన్ని పేపర్లను సీఐడీ అందజేయాలని ఆదేశించింది.

# సౌదీలో అక్రమ వలసదారులపై కొరడా

**వారంలో 18,000 మందికి పైగా అరెస్ట్ - స్వదేశాలకు పంపుతున్నమని ప్రకటించిన సౌది**




గాజాః సౌదీ అరేబియా ప్రభుత్వం అక్రమ వలసదా రులపై కొరడా ఝుళిపించింది. వారం వ్యవధిలో సుమారు 18,407 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరంతా రెసిడెన్సీ, లేబర్, సరిహద్దు భద్రతా నియమాలను ఉల్లంఘించినట్లు అక్కడి ప్రభుత్వం పేర్కొంది. మార్చి 27 నుంచి ఏప్రిల్ 2 వరకు పలు ప్రభుత్వ ఏజెన్సీలు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్లో వీరిని అదుపులోకి తీసుకొన్నారు. ముఖ్యంగా అక్రమంగా నివాసం ఉంటున్నవారు.. సరిహద్దులు దాటి దేశంలోకి చొరబడిన వారిని టార్గెట్ చేసి ఈ కార్యక్రమం జరిగింది. వీరిలో 12,995 మంది అక్కడి నివాస చట్టాలను, 3,512 మంది సరిహద్దు భద్రతా చట్టాలను, 1,900 మంది లేబర్ చట్టాలను ఉల్లంఘించినట్లు ఇంటీరియర్ మినిస్ట్రీ వెల్లడించింది.

అరెస్టు అయినవారిలో అత్యధికంగా 66శాతం మంది ఇథోపియా నుంచి వచ్చినట్లు గుర్తించారు. ఆ తర్వాత 28శాతం మంది యెమన్ వాసులుగా గుర్తించారు. ఇక నిబంధనలు ఉల్లంఘించిన మొత్తం 27,288 మందిపై ఆయా దౌత్య కార్యాలయాలకు సమాచారం అందించారు. ఇక వీరిలో 7,523 మందిని నేరుగా డిపోర్ట్ చేశారు. ఇక అక్రమ వలసదారులకు సాయం చేసే వారిపైనా చర్యలు తీసుకొంటున్నారు. ఈ కోవలోనే 21 మందిని అరెస్టు చేశారు. వీరు ఆశ్రయం ఇవ్వడం, రవాణాకు సహకరించడం వంటివి చేశారు. అక్రమ వలసదారులకు ఎవరు సాయం చేసినా 15 ఏళ్ల జైలు, మిలియన్ సౌదీ రియాల్స్ జరిమానా, ఆస్తులు, వాహనాల సీజ్ను ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొంది.

**కొన్ని దేశాలకు వీసాపై సౌదీ బ్యాన్..**

సౌదీ అరేబియా మొత్తం 14 దేశాలకు చెందిన పౌరులకు కొన్ని రకాల వీసాలను జారీ చేయడంపై నిషేధం విధించింది. ఈ జాబితాలో భారత్, పాక్, బంగ్లాదేశ్ ఉన్నాయి. జూన్ మధ్య వరకు ఉమ్రా, బిజినెస్, ఫ్యామిలీ విజిట్ వీసాలు ప్రభావితం కానున్నాయి. సరైన రిజిస్ట్రేషన్ లేకుండా హజ్ యాత్ర చేసేవారిని అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకొన్నారు. గతంలో చాలామంది ఉమ్రా లేదా విజిట్ వీసాపై సౌదీలోకి ప్రవేశించిన తర్వాత గడువు తీరినా వెళ్లకుండా ఉండిపోయి.. హజ్ యాత్రలో పాల్గొనటం పరిపాటిగా మారింది. దీంతో తీవ్రమైన ఉక్కపోతతో జరిగే హజ్లో తీవ్రమైన రద్దీ పెను-సమస్యగా మారుతోంది. ఇలా 2024లో 1,200మంది యాత్రికులు మృతి చెందారు.

ఇప్పటివరకు హజ్ కోసం సౌదీ అరేబియా ప్రతి దేశానికి కొన్ని స్లాట్లను కేటాయిస్తూ వస్తోంది. కానీ, ముందే దేశంలోకి వచ్చి ఉండిపోయిన వారు ఈ వ్యవస్థను బైపాస్ చేస్తున్నట్లు విమర్శలున్నాయి.



# అమరావతికి రూ.4,285 కోట్లు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి నిర్మాణ పనులకు ఊతం ఇచ్చేలా కేంద్రం నిధులు విడుదల చేసింది. ఏపీ ప్రభుత్వానికి, అమరావతి నిర్మాణాన్ని కోరుకున్న ప్రజలకు కేంద్రం చెప్పిన గుడ్ న్యూస్ గా దీనిని పరిగణిస్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం గతంలో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ సహా వివిధ సంస్థల నుంచి తీసుకునే రూ.15 వేల కోట్ల రుణాలకు గ్యారంటీ ఇచ్చిన కేంద్రం.. ఇందులో భాగంగా ఇవాళ తొలి విడతగా నిధులు విడుదల చేసింది. దీంతో అమరావతి పనుల వునఃప్రారంభానికి ప్రధాని వస్తున్న వేళ ఏపీ ప్రభుత్వానికి ఊరట దక్కింది. ఏపీలో అమరావతి రాజధాని అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం తొలి విడత నిధులు విడుదల చేసింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి రూ.4,285 కోట్ల నిధులు విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రపంచ బ్యాంకు నుండి మొదటి విడతగా 205 మిలియన్ డాలర్లను అందుకున్న తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు రూ.4285 కోట్ల నిధుల్ని విడుదల చేసింది. అమరావతి రాజధాని నగరంలో ఫేజ్1 అభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు కలిసి 1600 మిలియన్ డాలర్లు (రూ.13,600 కోట్లు) నిధులిచ్చేందుకు గతంలోనే అంగీకరించాయి. ఇందులో ఒక్కో బ్యాంక్ 800 మిలియన్ డాలర్ల మేర నిధులు సమకూర్చడానికి అంగీకరించాయి. అయితే అమరావతి తొలి దశ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 15,000 కోట్ల రూపాయలను కేటాయించగా.. మరో రూ.1,400 కోట్లను తమ నిధుల నుంచి కేంద్రం కేటాయిస్తోంది. ప్రపంచ బ్యాంకు అందించిన వివరాల ప్రకారం అమరావతి రాజధాని ప్రాజెక్ట్ ఈ ఏడాది జనవరి 22న అమల్లోకి వచ్చింది.

ఇందులో భాగంగా తొలి విడతగా 205 మిలియన్ డాలర్ల నిధుల్ని గత నెలలో విడుదల చేశారు. దీంతో కేంద్రం కూడా ఇందులో నుంచి అమరావతి రాజధానికి ఈ నిధులు విడుదల చేసింది. దీంతో అమరావతిలో నిర్మాణాల వునఃప్రారంభానికి ఊతం లభించబోతోంది.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధిద్దాం

● ఆహారపు అలవాట్లతో వ్యాధులు తగ్గించుకోవచ్చు ● ఉప్పు, వంటనూనె, చక్కెర వినియోగం తగ్గిస్తే ఆరోగ్యం పదిలం ● క్యాన్సర్ రోగుల్లో మహిళలే అధికం ● రైతులు పురుగుమందుల వినియోగం తగ్గించాలి, ప్రకృతి సాగు పెరగాలి ● ప్రతి నియోజకవర్గంలో 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ● అమరావతిలో మెగా మెడిసిటీని నిర్మాణం, హెల్త్ టూరిజానికి ప్రోత్సాహం ● ఏ జిల్లాలో ఏ రకమైన ఆరోగ్య సమస్యలు ఉన్నాయన్నదానిపై సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆహారపు అలవాట్లు, జీవన విధానం మార్పు ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని, ఇందుకోసం ప్రతి రోజూ వ్యాయామం, యోగా, ధ్యానం చేయడంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రోజూ అరగంట వాకింగ్ చేయడం, అలాగే దైవ చింతనతో ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. మన దేశ వారసత్వ సంపద అయిన యోగాను ఇప్పుడు ప్రపంచమంతా అనుసరిస్తోందని తెలిపారు. పొగాకు, డ్రగ్స్, ఆల్కాహాల్‌ను దూరం పెడితే క్యాన్సర్, లివర్, కిడ్నీ సమస్యలు తగ్గుతాయన్నారు. జంక్ ఫుడ్, పాలిష్డ్ బియ్యం తినడం తగ్గించి మిల్లెట్స్, ముడిబియ్యం తీసుకోవడంతో పాటు ఆహారంలో పీచు పదార్థం, కూరగాయలు ఎక్కువగా తినాలని సూచించారు. జిల్లాల వారీగా హెల్త్ రిపోర్టులను సోమవారం సచివాలయంలో ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి మీడియాకు వివరించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని రూపొందించాలన్నది తమ ఆలోచన అన్న సీఎం...హెల్తీ, వెల్దీ, హ్యాపీ ఏపీ సాధనకు ప్రయత్నిస్తున్నామన్నారు.

**ఉప్పు, నూనె, చక్కెర తగ్గించాలి**

నలుగురు ఉన్న కుటుంబంలో నెలకు 600 గ్రాముల ఉప్పు వాడితే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. వంటనూనె నెలకు 2 లీటర్లు, చక్కెర 3 కేజీల కన్నా ఎక్కువ వినియోగించకుండా చూసుకోవాలి. వీటిని అధిక మొత్తంలో తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రతి ఒక్కరూ తక్కువ ఆహారం ఎక్కువ సార్లు తీసుకోవడానికి ప్రయత్నించాలి. ఉప్పు వినియోగం తగ్గిస్తే 40 శాతం మేర గుండెపోట్లు తగ్గుతాయి. కేరళ ప్రభుత్వం షుగర్ ఫ్రీ స్కూల్ మీల్స్ ప్రకటించింది. తమిళనాడులో రేషన్ షాపుల్లో గ్లూకోజ్ టెస్టులకు స్ట్రిప్స్ ఉచితంగా ఇస్తున్నారు. ఏపీలో క్లీన్ కుక్ స్టవ్ పంపిణీ కింద అంగన్వాడీలకు గ్యాస్ స్టవ్ ఇచ్చాం. డెంగ్యూ ప్రూఫ్ హౌసింగ్ మోడల్ కింద సింగపూర్‌లో అక్కడి ప్రభుత్వం ఇళ్లకు ప్రత్యేక పెయింట్ వేసి దోమల బెడద లేకుండా చేస్తోంది. దోమలను నివారిస్తే వ్యాధులను నియంత్రించవచ్చు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరవున న్యూట్రిఫుల్ యాప్ డెవలప్ చేశాం. దీనికి స్కాచ్ అవార్డు కూడా వచ్చింది. ప్రస్తుతం 4 లక్షల మంది ఈ యాప్‌ను అనుసరిస్తున్నారు.

**వురుగు మందుల వినియోగం తగ్గాలి**

రైతులు పంటలకు వురుగు మందుల వినియోగం తగ్గించాలి. వీటి వాడకం వల్ల పంజాబ్ రాష్ట్రం క్యాన్సర్ కేపిటల్ అయింది. దేశానికి అన్నం పెట్టిన రాష్ట్రం నేడు వురుగు మందుల వినియోగంతో అనారోగ్యంపాలైంది. అందుకే మన రాష్ట్రంలోని రైతుల్లో చైతన్యం తెచ్చి ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. పాఠశాల విద్య నుంచే ఆహారపు అలవాట్లపై చైతన్యం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం.




**డిజి లాకర్‌లో హెల్త్ రికార్డులు**

ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ల జారీలో ఏపీ ముందుంజలో ఉంది. రాష్ట్ర జనాభాలో దాదావు 88 శాతం మంది ప్రజలకు హెల్త్ అకౌంట్లు రూపొందించాం. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. ఫేజ్ 2 లో చిత్తూరు జిల్లా, ఫేజ్ 3లో రాష్ట్రం మొత్తం ఈ విధానాన్ని అమ లు చేస్తాం. 26 నెలల్లో ఈ వర్చువల్ ఆసుపత్రులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. హెల్త్ రికార్డులు రూపొందించి డిజిటల్ లాకర్‌లో పెడతాం. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని చిన్నతనం నుంచే ట్రాకింగ్ చేస్తాం. కాలాన్ని బట్టి వ్యాధులు ఎప్పుడు వస్తాయో ప్రజలకు అలెర్ట్ సందేశాలు పంపేలా రూపకల్పన చేస్తాం. మొబైల్ వైద్య వాహనాల ద్వారా ఇంటివద్దే పరీక్షలు చేయిస్తాం. డాక్టర్లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా సేవలందిస్తారు. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో వైద్య రంగంలో ముందుకెళ్తాం. ప్రపంచస్థాయి టెక్నాలజీ, ప్రాక్టీసెస్‌ను ఇక్కడికి తీసుకొస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తాం. 175 నియోజకవర్గాలకుగాను 70 నియోజక వర్గాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయి. లేని 105 నియోజకవర్గాల్లో 100 నుంచి 300 పడకల ఆసుపత్రులను పీపీపీ విధానంలో నిర్మిస్తాం. ఆరోగ్య సేవలను ప్రజలకు దగ్గర చేయడానికి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నియోజకవర్గాల్లో నిర్మిస్తాం. పీపీపీ విధానంలో నిర్మించి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అందిస్తాం. ఆసుపత్రుల నిర్మాణానికి స్థలంతో పాటు, కొంత రాయితీ ఇస్తాం. మధ్యప్రదేశ్, ఒరిస్సా, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో దీనిపై అధ్యయనం చేసి ఉత్తమ విధానాన్ని తీసుకొస్తాం. దీంతో ప్రతి నియోజకవర్గంలో హెల్త్ ఇన్‌ఫ్రా స్ట్రక్టర్ ఏర్పాటవుతుంది. వ్యాధులకు సంబంధించి దేశ, విదేశాల్లో ఉండే నిపుణులను ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకుంటాం. రాష్ట్రంలోని ఉత్తమ డాక్టర్లను వారికి అనుసంధానం చేసి ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాదికి ఏం చేశామన్నది సమీక్ష చేస్తాం.

**అమరావతిలో మెగా మెడిసిటీ ఏర్పాటు**

రాజధాని అమరావతిలో పీపీపీ విధానంలో మెగా గ్లోబల్ మెడిసిటీని ఏర్పాటు చేస్తాం. కేంద్రం దేశంలో 25 మెడిసిటీలను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది. అమరావతిలో మెడిసీటీ నిర్మాణంపై కేంద్రంతో సంప్రదిస్తున్నాం. దీనికి 200 ఎకరాలను కేటాయించి అందులో 100 ఎకరాలు హెల్త్ కేర్, సేవలకు 40 ఎకరాలు, రెసిడెన్షియల్‌కు 40 ఎకరాలు, కమర్షియల్‌కు 20 ఎకరాలు ఇచ్చే విధంగా విధానాలు రూపొందించారు. మెడిసిటీ ఏర్పాటుపై ఆరోగ్య శాఖ, సీఆర్డీఏ కలిసి పని చేస్తాయి. హెల్త్ టూరిజానికి కూడా ఈ మెగా మెడిసిటీ ఉపయోగపడుతుంది.

**మహిళల్లోనే హైపర్ టెన్షన్ ఎక్కువ**

హైపర్ టెన్షన్, హార్ట్ స్ట్రోక్‌లు, గుండె వ్యాధుల విషయంలో... తూర్పుగోదావరి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాల్లో అత్యంత ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. జీవన విధానం వల్ల వ్యాప్తి చెందే వ్యాధులు ఎక్కువగా కృష్ణా, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో నమోదవుతున్నాయి. వాయు కాలుష్యం, స్మోకింగ్ వంటి కారణాల వల్ల ఆస్తమా, నియోనియో, సీఓపీడీ కేసులు ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో అధికంగా ఉన్నాయి. టీబీ, డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులు శ్రీకాకుళం, విజయనగరం, కడప జిల్లాల్లో ఎక్కువగా నమోదవుతున్నట్టు గుర్తించారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, తాగునీటిలో టాక్సిన్స్‌తో అనారోగ్యం బారిన పడ్డ వాళ్లు ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలో ఎక్కువగా ఉన్నారు. పొగాకు ఇతర అలవాట్ల కారణంగా సర్వైకల్, బ్రెస్ట్, ఓరల్ క్యాన్సర్ రోగులు గుంటూరు, కృష్ణా, విశాఖపట్నం జిల్లాల్లో ఎక్కువ ఉన్నారు. అనీమియా, ప్రీ టర్మ్ బర్త్, మాల్‌న్యూట్రిషియన్ సమస్యలతో బాధపడేవారు విజయనగరం, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాల్లో ఎక్కువ. ఆల్కహాల్ తీసుకోవడం వల్ల వచ్చే వ్యాధులు, డిప్రెషన్, యాంగ్జయిటీ కేసులు విశాఖపట్నం, విజయవాడ, కడప జిల్లాల్లో ఎక్కువ. వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే చికున్ గున్యా, డెంగ్యూ, మలేరియా కేసులు అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో ఎక్కువ. అలాగే రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా కృష్ణా, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో చోటు చేసుకుంటున్నాయి.

# పవన్‌కు ఘన స్వాగతం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ విశాఖ విమానాశ్రాయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా డుంబ్రిగూడ మండలం, పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామానికి బయలుదేరారు. గిరిజన గ్రామాల అభివృద్ధి నిమిత్తం చేస్తూనే అడవి తల్లి బాట కార్యక్రమానికి పెదపాడు గ్రామంలో శ్రీ పవన్ కళ్యాణ్ శ్రీకారం చుడతారు. అంతకు ముందు విమానాశ్రయంలో విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు, యలమంచిలి శాసన సభ్యులు సుందరవు విజయ్ కుమార్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పోరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, పార్టీ నేతలు డాక్టర్ సందీప్ పంచకర్ల, శ్రీమతి పసువులేటి ఉషాకిరణ్, బోడపాటి శివదత్, భీశెట్టి వసంత లక్ష్మి తదితరులు ఘన స్వాగతం పలికారు.

## నర్సింగ్ విద్యాసంస్థల నిర్వహణను

# ప్రక్షాళన చేయాలి

● నూతన హెచ్.పి.సి ఛైర్మన్‌కు మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచన ● అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు మరియు వాటి నిర్వహణను నియమాలకనుగుణంగా పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఆరోగ్య శాఖా మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ విషయాలను పర్యవేక్షించే హైపవర్ కమిటీ కొత్త ఛైర్మన్, మాజీ హైకోర్టు జడ్జి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావుకు మంత్రి ఈ మేరకు సూచించారు. నూతన ఛైర్మన్ గా ఆదివారం నాడు బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ దుర్గాప్రసాదరావు సోమవారం నాడు మంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలను చర్చించారు. నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు మరియు వాటి నిర్వహణకు సంబంధించి పర్యవేక్షణ విషయాల్లో పలు లోపాలు తమ దృష్టికొచ్చాయని మంత్రి వివరించారు. పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలొచ్చాయని, వాటికి అడ్డుకట్ట వేయాలని మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

**రాష్ట్రంలో దాదావు 560 విద్యా సంస్థల్లో**

ఏడాదికి 30,000 మంది నర్సులు ఉత్తీర్ణులవుతున్నారని, వీరిలో 133 సంస్థలు అనగా మొత్తంలో దాదావు 25 శాతం 2019-2024 కాలంలో ఏర్పాటయ్యాయని మంత్రి వెల్లడించారు. ఈ సమయంలో భారతీయ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనలను ఉల్లంఘించి పేరెంట్ హాస్పిటల్ లేకుండానే 28 సంస్థల స్థాపనకు అనుమతించారని, దీని పరిణమాల పట్ల మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు. గత పది నెలల కాలంలో కూటమి ప్రభుత్వం కేవలం 15 నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటుకు మాత్రమే లోతైన పరిశీలన అనంతరం అనుమతించదని తెలిపారు. పేరెంట్ హాస్పిటల్ లేకుండా కొత్త సంస్థల ఏర్పాటు కోసం తనపై ఒత్తిడి వచ్చినా అనుమతించడానికి తిరస్కరించినట్లు మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ తెలిపారు. చిరునవ్వుతో రోగులకు సేవలందిచాల్సిన నర్సుల పాత్ర ఎంతో ప్రాముఖ్యత కలిగినదని, అటువంటి నర్సులను తయారు చేసే విద్యా సంస్థల ఏర్పాటు, వాటి నిర్వహణలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటే అవాంఛనీయ పరిణామాలు ఎదురువుతాయని, అందువల్ల వాటిని అడ్డుకోవాలని మంత్రి హెచ్.పి.సి. ఛైర్మన్ ను కోరారు. ఈ విషయంలో హెచ్.పి.సికి కూటమి ప్రభుత్వం పూర్తి సహకారాన్నందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. నర్సింగ్ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యను అందించే దిశగా సరైన పర్యవేక్షణ లోపిస్తోందని, ఈ దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ సూచించారు. నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు వాటి నిర్వహణకు సంబంధించి హెచ్.పి.సి రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్, డి.యమ్. ఇల మధ్య సరైన సమన్వయంతో మంచి ఫలితాలు సాధించేలా తగు చర్యలు చేపట్టాలని హెచ్.పి.సి. నూతన ఛైర్మన్ కు మంత్రి సూచించారు.

# అభివృద్ధి ప్రధాన మంగళగిరి

● భారీ మెజారిటీతో గెలిపించడం వల్లే పెద్దఎత్తున అభివృద్ధి ● జూన్ నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు ప్రారంభిస్తాం ● మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు, మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా ● 3వ రోజు మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమంలో మంత్రి లోకేష్



మంగళగిరి: భారతదేశంలోనే మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా, మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరి సహకారం కావాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో సోమవారం మధ్యాహ్నం తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం ప్రజలకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... నివసిస్తున్న ప్రాంతంలోనే పట్టాలు ఇవ్వాలన్నది దశాబ్దాలుగా మీ అందరి కల. గతంలో ఒక్కొక్కరికి జిరాక్స్ పేపర్లకే 10వేలకు పైగా ఖర్చయ్యాయి, చెప్పులరిగాయి. ఇవన్నీ చూసి మీకు పట్టాలిప్పిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాను. ఇక్కడ మూడురకాల భూములున్నాయి. తొలివిడతలో 3వేలమంది పట్టాలిస్తున్నాం. 2వ విడతలో ఎండోమెంట్, రైల్వే భూముల్లో నివసించేవారికి పట్టాలిస్తాం. అటవీ, ఇరిగేషన్ భూములు టైం పడుతుంది, 3వవిడతలో అందజేస్తాం. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే గౌరవంగా మీకు ఇంటిపట్టాలు అందజేస్తున్నా. ఇచ్చిన మాట ప్రకారం 3వేలమందికి బట్టలుపెట్టి మరీ పట్టాలను అయిదురోజులపాటు నిలబడి ఇస్తున్నా, అది మీపై నాకున్న చిత్తశుద్ధి, కమిట్ మెంట్.

**ఆ నిర్ణయమే నా జీవితాన్ని మార్చేసింది**

ఒక నిర్ణయం జీవితాన్ని మార్చేస్తుందని పెద్దలు అంటారు, నా జీవితాన్ని కూడా ఒక నిర్ణయం మార్చేసింది. ఆ నిర్ణయమే మంగళగిరిలో పోటీచేయడం. 2019 ఎన్నికల్లో 21రోజుల ముందు టిడిపి అభ్యర్థిగా మీ ముందునిలబడ్డా... ఒకరినొకరు అర్థం చేసుకునేలోపే ఎన్నికలైపోయాయి, 5300 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యా... మొదటిరోజు బాధ కలిగింది. రెండోరోజు నుంచి నాలో కసి పెరిగింది. మంగళగిరి ప్రజలకు సేవచేయాలి, మంగళగిరి ప్రజల మనసు గెల్చుకోవాలన్న లక్ష్యంతో ఆనాటి నుంచి పనిచేశా. మీ ఆరోగ్యం కోసం ఎన్టీఆర్ సంజీవని పథకాన్ని ప్రవేశపెట్టాం, ఈరోజుకు కూడా ఉచితంగా మందులు ఇస్తున్నాం. మహిళలు సొంతకాళ్లపై నిలబడేందుకు కుట్టుశిక్షణ ఇచ్చి, మిషన్లు అందజేసి పని కల్పిస్తున్నాం. పిల్లలు ఆడుకునేందుకు సొంత నిధులతో క్రీడాప్రాంగణం ఏర్పాటుచేయడంతోపాటు మంగళగిరి ప్రీమియం లీగ్ కూడా ప్రవేశపెట్టాం. ఊళ్లలో పేద ఇళ్లలో పెళ్లిళ్లకు జరిగితే బట్టలు పెట్టాం. కోవిడ్ సమయంలో ఆక్సిజన్, మందులు అందజేశాం. అమెరికా డాక్టర్లతో టెలిమెడిసిన్ అందజేశాం. ఇలా 26 సంక్షేమ కార్యక్రమాలు చేశాను.

**భారీ మెజారిటీ వల్లే చర్చ లేకుండా ఆమోదం**

రచ్చబండలో మీ అందరికీ చెప్పా, నేను ఓడిపోయిన సంఖ్యలో పదిరెట్ల మెజారిటీ 53వేలతో గెలిపించండి, మీ కోసం పోరాడతాను, మీరిచ్చే మెజారిటీ కొండంత బలం ఇస్తుందని చెప్పా. మంగళగిరి అభివృద్ధి కోసం బాబు, పవనన్న తో పోరాడ తానని హామీ ఇచ్చా. భారీ మెజారిటీతో గెలిపించబట్టే ఈరోజు నేను తీసుకెళ్లే ప్రతిపాదనలకు ఎటువంటి చర్చలేకుండా ఆమోదం తెలుపుతున్నారు. 2వ కేబినెట్ మీటింగ్ లోనే వందపడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి అప్రూవల్ వచ్చింది, ఈనెల 13వతేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నాం.

**మీ దెబ్బకు అవతలి నుంచి సౌండ్ లేదు**

నేను ఓడిపోయినవుడు అందరూ ఎగతాళి చేశారు. ఇటీవల ఎన్నికల్లో మీరు కొట్టిన దెబ్బకు అక్కడనుంచి సౌండ్ లేదు. ఎన్నికలవుడు అందరూ సర్వేలు చేస్తారు. టిడిపిలో సర్వేలో కూడా కుప్పంకంటే మంగళగిరి వెనకబడి ఉంది. ఎన్నికలయ్యాక బాబును కలిశా, మీకన్నా ఒక్క ఓటు అయినాఎక్కువ వస్తుందని చెప్పా. చెప్పినట్లే అత్యధికంగా 91వేల మెజారిటీతో గెలిచా. ఇంటిపట్టాలతో పాటు భూగర్భ డ్రైనేజి, నీరు, భూగర్భ గ్యాస్, కరెంటు కార్యక్రమాలు కూడా చేపట్టాం, టెండర్లు నడుస్తున్నాయి. జూన్ నుంచి పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గ వ్యాప్తంగా పార్కులు, చెరువులు అభివృద్ధి చేయాలని నిర్ణయించా. 8వతేదీన మొదటి పార్కు మంగళగిరిలో ప్రారంభిస్తున్నా. మంగళగిరి నియోజకవర్గంలో 45 పార్కులు, 35 కమ్యూనిటీ హాళ్లు నిర్మించబోతున్నాం, 6చెరువులు అభివృద్ధి చేయబోతున్నాం. లక్ష్మీనరసింహస్వామి గుడిని కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. మహాప్రస్థానం పేరుతో శ్మశానాలు కూడా అభివృద్ధి చేస్తున్నాం. పద్ధతి ప్రకారం చేయాలనే ఉద్దేశంతో ఆచితూచి అడుగులు వేస్తున్నాం.

**మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**

మంగళగిరిలో ప్రత్యేకహామీలు ఇచ్చాను, ఒక్కొక హామీ నెరవేరుస్తూ వెళ్తున్నా. మంగళగిరి వుణ్యమా అని రాష్ట్రమంతటా అభివృద్ధి చెందుతోంది. మంగళగిరి కోసం నేను రూపొందించిన శాశ్వత పట్టాల పంపిణీ కార్యక్రమం రాష్ట్రమంతటా అమలుచేసే పరిస్థితి వచ్చింది. అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులతో వత్తిడి పెరిగిందని రెవిన్యూ మంత్రి చెప్పారు. మీ పట్టాలు రెగ్యులరైజ్ చేస్తామని నేను చెప్పినవుడు అవుతుందా,లేదా అని మీరు అనుమానపడి ఉండవచ్చు. చిత్తశుద్ధితో మీ కోసం పనిచేశాం. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, అధికారులు మీ వద్దకు వచ్చి కొలతలు తీసుకున్నారు. ఎవరి వద్దా ఒక్క టీకానీ, ఒక బాటిల్ నీళ్లుకానీ తాగలేదు. ఒక్కరూపాయి తీసుకోకుండా 3వేల కుటుంబాలకు వెయ్యికోట్ల విలువైన భూములకు శాశ్వత హక్కు కల్పిస్తున్నాం. ఇది ఎన్ డిఎ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. ప్రజలంతా దీనిని గుర్తుపెట్టుకోవాలి. భారీ మెజారిటీతో గెలిపించి నాపై బాధ్యత పెంచారు. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.

**నెం.1గా మార్చేందుకు ప్రజల సహకారం కావాలి**

స్వచ్ఛ మంగళగిరి పేరుతో కార్యక్రమం చేపట్టాం. ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు ప్రతిగడపకు వచ్చి చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఎంటిఎంసి పరిధిలో వెయ్యిటన్నుల చెత్త బయటకువచ్చింది. చెత్త రోడ్లపై వేయొద్దని ప్రజలను కోరుతున్నా. స్వచ్ఛతలో మంగళగిరి నెం.1 కావాలి. ఒక ఏడాది ఓపికపడతా., ఆ తర్వాత నేను చెత్తవేసినవారిని ఇంటికివెళ్లి చెత్తఎత్తుతా. అన్నిరంగాల్లో మంగళగిరిని నెం.1గా మార్చేందుకు ప్రజల సహకారం కావాలి. మీకోసం అహర్నిశలు కష్టపడతా, ఆదర్శంగా తీర్చిదిద్దుతా. నా గౌరవం నిలబెట్టారు, పరువు కాపాడారు. అందుకే మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా, మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. మేము ఉండవల్లి కొండవాలు ప్రాంతంలో 22సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాం. ఎన్నికల సమయంలో లోకేష్ బాబు మా ప్రాంతానికి వచ్చినవుడు పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చారు. అయితే ఇంతత్వరగా ఆయన మాకు పట్టాలు ఇస్తారని ఊహించలేదు. కాయకష్టం చేసుకుని జీవించే మాకు లోకేష్ ఒక ఆస్తి కల్పించారు. ఆయన చేసిన సాయాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాం. గతంలో ఎప్పుడు మమ్మల్ని వెళ్లిపొమ్మంటారోనని భయం వేసేది. లోకేష్ మంగళగిరి ఎమ్మెల్యే అయ్యాక ఎంతో మార్పు వచ్చింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో మంచి పనులు చేస్తున్నారు. పట్టాల గురించి గతంలో ఎంతోమందిని ఎన్నిసార్లు అడిగినా ప్రయోజనం లేకపోయింది. మా చిరకాల కోరిక నెరవేరినందుకు ఆనందంగా ఉంది. లోకేష్ బాబుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నాం. ఉండవల్లి కొంతప్రాంతంలో నివసిస్తున్న మా కుటుంబాలు 40ఏళ్లుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్నాయి. మేం నివసించే ప్రాంతంలో పట్టాలు కావాలన్నది చిన్నప్పటి నుంచి మా పెద్దల కల. లోకేష్ బాబు మా చిరకాల కోరిక నెరవేర్చారు. 40ఏళ్లకలను లోకేష్ 10నెలల్లో నెరవేర్చారు. మాకు నోట మాటరావడం లేదు. గతంలో ప్రజాప్రతినిధులను పట్టాలు అడిగితే కొంత ప్రాంతంలో సాధ్యం కాదని చెప్పారు. లోకేష్ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారు. మాకు స్వయం ఉపాధి కోసం స్త్రీశక్తి పథకం ద్వారా కుట్టు శిక్షణ ఇచ్చి మిషన్లు కూడా అందజేశారు. అన్నివిధాలా లోకేషన్న మాకు అండగా నిలుస్తున్నారు. లోకేష్ లాంటి వ్యక్తి మా ఎమ్మెల్యే కావడం గర్వంగా ఉంది.


# పేరు గొప్ప- ఊరు దిబ్బ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో ఆరోగ్య శ్రీ సేవలు అందకుండా ఒక్కరు చనిపోయినా, వాటిని కూటమి ప్రభుత్వ హత్యలుగానే భావిస్తామని పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. సోమవారం విజయవాడలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..ఏపీలోని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు ఇవాల్టి నుంచి నిలిచిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు దాదావు రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టిందని, దీంతో ఆస్పత్రులు నడపలేక వైద్య సేవలు నిలిపేస్తున్నట్లు ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించిందన్నారు. రూ.3500 కోట్ల బకాయిలపై ఇటీవల జిల్లా కలెక్టర్లకు ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. . ఈ నేపథ్యంలో పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు. పేరుకు రైజింగ్ స్టేట్ అని.. కానీ వైద్య సేవలకు దిక్కులేదన్నారు. పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదని ఆరోపించారు. ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానిది అంతులేని నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఆరోగ్య శ్రీ సేవల కింద రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటన్నారు. హెచ్ 1బీ, ఎఫ్1 వీసాదారులు, గ్రీన్ కార్డు దరఖాస్తుదారులకు ట్రంప్ మరో షాక్..! గత 9 నెలలుగా పూర్తి స్థాయిలో బకాయిలు విడుదల చేయకుండా.. వైద్య సేవలు ఆపేదాకా చూడటం అంటే.. ఆరోగ్యశ్రీ పై సర్కారుకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమౌతుందన్నారు. పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే ఇదంతా అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచే ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా మారిందన్నారు. పేదోడికి వైద్యం అందని ద్రాక్ష అయ్యిందని విమర్శించారు. వైద్య సేవలను విస్తృత పరుస్తామని, వైద్యానికి గ్లోబల్ సిటీగా చేస్తామని గొప్పలు చెప్పే చంద్రబాబు . ముందు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయాలని ఆమె కోరారు.

# దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్

● అమరావతికి మహర్దశ ● రెండు దశల్లో కొత్త రైల్వే లైన్ ప్లానింగ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలోనే అతి పెద్ద రైల్వే స్టేషన్ ప్లాన్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర రాజధాని అమరావతిని ఆధునిక సౌకర్యాలతో నిర్మించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారు. అమరావతి రైల్వేస్టేషన్‌ను దేశంలో అత్యంత ఆధునికంగా నిర్మించనున్నారు. రెండో దశలో 56.53 కి.మీ. రైల్వేలైన్ నిర్మాణం చేపట్టనున్నారు. రైల్వేశాఖ వచ్చే రెండు నెలల్లో టెండర్లకు ఆహ్వానిస్తుంది. 2024 జూన్ తర్వాత పనులుొదలవుతాయి.

**అమరావతి కొత్త రైల్వే స్టేషన్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో పనులు చేపట్టేందుకు నిధులతో పాటుగా రోడ్లు, రైల్వే లైన్ సహా అన్ని విధాలుగా కేంద్రం సహకారం తీసుకుంటోంది. ఈ మేరకు అమరావతికి రైల్వే లైన్‌కు కూడా గ్రీన్ సిగ్నల్ రాగా.. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచిగుంటూరులోని నంబూరు వరకు 57 కిలోమీటర్ల మేర కొత్త రైలు మార్గం రానుంది. ఈ మేరకు రూ.2,245 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ కొత్త రైలు మార్గంతో అమరావతి నగరాన్ని హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, చెన్నై నగరాలతో అనుసంధానం చేస్తారు. అయితే అమరావతికి సంబంధించి కొత్త రైల్వే స్టేషన్‌ను గట్టిగానే ప్లాన్ చేస్తున్నారు. దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్‌ను అమరావతిలో నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. అమరావతి నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడంతో పాటుగా రోడ్డు, రైలు, విమాన మార్గాల ద్వారా అనుసంధానం చేయాలని చూస్తోంది. అన్ని రంగాల్లోనూ ప్రత్యేకత చాటుకునేలా మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించాలనే ఆలోచనలో ఉన్నారు. నెక్కల్లు-పెదపరిమి దగ్గర దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్‌ను నిర్మించాలని భావిస్తున్నారు. దాదావు 1500 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం రైల్వే శాఖకు ఇవ్వాలని భావిస్తోందట. అమరావతి రైల్వే లైన్‌ను రెండు దశల్లో పూర్తి చేయాలని రైల్వేశాఖ నిర్ణయించగా.. తొలి దశలో ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి 27 కిలోమీటర్ల లైన్‌ను నిర్మిస్తారు. దీనికోసం రెండు నెలల్లో టెండర్లు పిలవనున్నారు. మొదటి దశలోనే దాములూరు-వైకుంఠవురం మధ్య కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల రైల్వే బ్రిడ్జిని నిర్మిస్తారు.. దీనికోసం రూ.800 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. తాడికొండ మండలంలో కొందరు రైతులు భూమి ఇవ్వడానికి అభ్యంతరం చెప్పడంతో భూసేకరణ ఆలస్యమవుతోంది. అమరావతి రైల్వే స్టేషన్‌ను అమరావతి నగర శివారులో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారట. దేశంలోనే ఒక మోడల్ రైల్వే స్టేషన్‌గా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించాలని సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారట. దేశంలో ప్రయాగరాజ్, వారణాసి, ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ రైల్వే స్టేషన్లు చాలా అందంగా ఉన్నాయి. వాటికి దీటుగా అమరావతి రైల్వే స్టేషన్ ఉండబోతుంది అంటున్నారు. అలాగే అమరావతికి దగ్గరలోనే ఒక పెద్ద గూడ్స్ యార్డును కూడా ఏర్పాటు చేయాలని రైల్వేశాఖ ఆలోచిస్తోందట. ఈ రైల్వే లైన్‌లో కొత్తగా ఏర్పడుతున్న ఎన్టీఆర్ జిల్లా పరిటాల స్టేషన్ దగ్గర మల్టీమోడల్ కార్గో టెర్మినల్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు. ప్రైవేటు సంస్థల సహాయంతో ఈ టెర్మినల్‌ను అభివృద్ధి చేస్తారని చెబుతున్నారు. దీని ద్వారా చాలా మందికి ఉద్యోగాలు వస్తాయని భావిస్తున్నారు. ఈ లైన్‌లో కవచ్ టెక్నాలజీని ఏర్పాటు చేస్తారు.. రైళ్లు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా అమరావతి రైల్వే లైన్‌ను ప్లాన్ చేస్తున్నారట. అమరావతి కొత్త రైల్వే లైన్ ఖాజీపేట-విజయవాడ సెక్షన్‌లో ఉన్న ఎర్రుపాలెం నుంచి గుంటూరు-విజయవాడ సెక్షన్ మధ్య ఉన్న నంబూరు వరకు 57 కిలోమీటర్ల మేర కొత్త బ్రాడ్‌గేజ్ సింగిల్ రైల్వే లైన్‌గా నిర్మించాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ఎర్రుపాలెం-నంబూరు మధ్య పెద్దావురం, చెన్నారావుపాలెం, గొట్టుముక్కల, పరిటాల, కొత్తపేట, వడ్డమాను, అమరావతి, తాడికొండ, కొప్పురావూరు స్టేషన్లను కొత్తగా ఏర్పాటు చేస్తారు. వీటిలో పెద్దావురం, పరిటాల, కొప్పురావూరు పెద్ద స్టేషన్లుగా, అమరావతి స్టేషన్ అతిపెద్దదిగా ఉంటాయి. ఎన్టీఆర్ జిల్లా దాములూరు, గుంటూరు జిల్లా వైకుంఠవురం మధ్య కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల పొడవున రైల్వే బ్రిడ్జిని నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టును నాలుగేళ్లలో పూర్తి చేయాలని భావిస్తున్నారట.. ఈ రైల్వే లైన్ కోసం ఎర్రుపాలెం నుంచి నంబూరు వరకు మొత్తం 521.22 ఎకరాలను రైల్వేశాఖ సేకరించింది. తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో 24.01 ఎకరాలను, గుంటూరు జిల్లాలో 199.71 ఎకరాలు, ఎన్టీఆర్ జిల్లాలో 297.21 ఎకరాలను 2013 భూసేకరణ చట్టం ప్రకారం సేకరించారు.

# సందర్శకుల కోసం వసతి గృహాలు

ఏపీ, స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. విజయవాడలో సరికొత్త ఆలోచనను అమలు చేస్తోంది. ఉపాధి, ఉద్యోగం, ఇతర పనులపై విజయవాడకు వచ్చి ఇబ్బంది పడుతున్న వారి కోసం ప్రభుత్వం మంచి సదుపాయం కల్పిస్తోంది. ఆశ్రయం లేని నిరుద్యోగుల కోసం మున్సిపల్ కార్పొరేషన్ 4 చోట్ల వసతి గృహాలు (హాస్టల్స్ లాంటివి) ఏర్పాటు చేసింది. కేవలం ఆధార్ కార్డు ఉంటే చాలు, రూపాయి ఖర్చు లేకుండా అక్కడ ఆశ్రయం పొందొచ్చు. అక్కడ భోజనం, టీవీ, యోగా లాంటి సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ విషయం కొందరికే ఈ తెలుసు అంటున్నారు. సరైన ప్రచారం లేకపోవడంతో చాలా మంది ప్రైవేటు లాడ్జీల్లో డబ్బులు ఖర్చు చేసి మరీ ఉంటున్నారు. ఏపీ ప్రభుత్వం జాతీయ పట్టణ జీవనోపాధుల పథకం కింద ఈ వసతి గృహాలను ఏర్పాటు చేశారు. విజయవాడలోని విద్యాధరవురం, రాణిగారితోట, గాంధీనగర్, వెహికల్ డిపో ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఒక్కో వసతి గృహంలో వంద పడకలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడికి వచ్చిన వారు ఒక్క ఆధార్ కార్డు చూపిస్తే చాలు రూపాయి కూడా తీసుకోకుండానే అక్కడ ఆశ్రయం పొందొచ్చు అని అధికారులు తెలిపారు. అలాగని రోజుల తరబడి అక్కడే ఉంటామంటే కుదరదండోయ్.. ఉపాధి, ఏదైనా ఉద్యోగ దొరికే వరకు మాత్రమే అక్కడ ఉండొచ్చు. ఈ వసతి గృహాల్లో పడుకోవడానికి మంచం, దుప్పట్లు అందజేస్తారు. అక్కడ మరుగుదొడ్లు, స్నానాల గదులు కూడా ఉంటాయి. ఉదయం టిఫిన్, రాత్రి భోజనం కూడా అందిస్తారు. అంతేకాదండోయ్ అక్కడ టీవీ కూడా చూసే అవకాశం ఉంది. ఎవరికైనా ఆసక్తి ఉంటే అక్కడ ధ్యానం, యోగా నేర్పిస్తారు. అక్కడ అవసరమైతే వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తారు.






## గ్లోబల్ కాఫీగా

# అరకు కాఫీ

### పారిస్ ప్రతిష్టాత్మక ప్రిక్స్ ఎపిక్యూర్ -2018 పోటీల్లో బంగారు పతకం

### కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రపంచ ఖ్యాతి

**వింటే భారతమే వినాలి తింటే గారెలే తినాలి. ఇప్పుడు తాగితే అరకు కాఫీనే తాగాలనేది తెలుగు రాష్ట్రాలు సహా దేశ విదేశాల్లోని కాఫీ ప్రియుల అభిప్రాయం. ప్రపంచంలో ఎన్నో కాఫీలు ఉన్నా వాటికి రాని భిన్నమైన ఖ్యాతి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అరకు కాఫీకి వచ్చింది. ఇప్పటికే లండన్ లాంటి నగరాల్లో అడిగి మరి విదేశీయులు అరకు కాఫీ తాగుతున్నారు. ఇప్పుడు మన అరకు కాఫీ మరిన్ని విదేశాలకు అత్యంత ప్రీతికరమైన పానీయం. అందుకే మన దేశ రాజ్యాంగ దేవాలయంగా చెప్పే పార్లమెంట్ లో సైతం అరకు కాఫీకి ఒక స్థానం ఇచ్చారు. ప్రకృతి సిద్ధంగా పండిన కాఫీ గింజలు అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటించి వాటిని కాఫీ గా మార్చే గిరిజనులు కష్టం ఎక్కడికి పోలేదన్నది సుస్పష్టం అరకు కాఫీకి వస్తున్న ప్రఖ్యాతిపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో అరకు కాఫీ మరింత ఖ్యాతిని కీర్తిని తెచ్చేలా చేస్తున్నాయి. ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ముఖ్యంగా అల్లూరి జిల్లా ప్రాంతంలో గిరిజనులు సహజ సిద్ధంగా ఏ రకమైన ఎరువులు వాడకుండా ఈ కాఫీ పంటను సాగు చేస్తారు. ఈ విధంగా తయారైన కాఫీ గింజల నుంచి చక్కటి ప్రమాణాలను పాటిస్తూ కాఫీ గింజలను ఉత్పత్తి చేయడం, కాఫీ పొడిగా తయారు చేయడం గిరిజన సహకార సంస్థ ఇప్పుడు చేస్తున్న ప్రక్రియ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన జీవితాల్లో వెలుగు నింపాలనే సదుద్దేశంతో కాఫీ పంట ద్వారా గిరిజనులకు ఆర్థిక ప్రగతిని కలుగజేయాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోంది.

### అరకు కాఫీకి భౌగోళిక గుర్తింపు:

దేశ విదేశాలకు సేంద్రీయ సాగులో అరకు కాఫీ రైతులకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్ సాధించిన ఐదు కాఫీ రకాలలో అరకు కాఫీ ఒకటిగా నిలిచింది. చాలా కాఫీలు ఉన్నా సరే అరకు కాఫీకే ఎందుకు అగ్ర కిరీటం దక్కుతోంది అంటే అరకులో చల్లని వాతావరణం కొండ లోయ ప్రాంతాల్లో మట్టి , కల్లాకపటం తెలియని స్వచ్ఛమైన గిరిజనం పండించే కాఫీలో ఏ రసాయనాలు వినియోగించరు. పిక్కలు కోసి సహజమైన సూర్య వెలుతురులో ఎండపెడతారు .అందుకే రుచిలోనూ ఆ స్వచ్ఛత కన్పిస్తుంది.అరకు పర్యాటకులకు అక్కడి కొండ వాలు ప్రాంతాల్లో ఎత్తైన చెట్ల మధ్య కాఫీ తోటలు చూపరులను పలకరిస్తాయి. ప్రపంచంలో కాఫీ సేవించే వారిని ఆకట్టుకోవడంలో అరకు కాఫీ ముందంజలో ఉంటోంది. రుచిలో మేటిగా నిలు స్తున్న అరకు కాఫీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్కు పేరు తెచ్చి పెడుతోందికొన్నేళ్ల క్రితం జర్మనీకి చెందిన గ్లోబల్ ల్యాండ్ స్కేప్స్ సంస్థ గ్లోబల్ ల్యాండ్ స్కేప్ హీరోస్ కోసం నిర్వహించిన నామినేషన్లలో అరకు రైతులు ప్రథమ స్థానంలో నిలవడం అంతర్జాతీయంగా అరకు కాఫీ ఖ్యాతిని మరింత పెంచింది. అరకు కాఫీని అంతర్జాతీయ బ్రాండింగ్ లో నిలిపేందుకు నాంది అనే సంస్థ గత దశాబ్ద కాలానికి పైగా కృషి చేసింది. ముఖ్యంగా కాఫీ రైతులకు సేంద్రీయ సాగు విధానాన్ని పరిచయం చేయడం విజయంలో తొలి మెట్టుగా చెప్పాలి. విశాఖ మన్యంలో నాంది సంస్థ భాగస్వామ్యంతో 40 వేల మంది వరకు కాఫీ రైతులు సాగు చేస్తున్నారు.

చాలా మంది ఉదయాన్నే లేవగానే కప్పు కాఫీ తాగనిదే ఏ పని కూడా చేయరు. ఓ మంచి కాఫీ తియ్యటి అనుభూతిని అందిస్తుంది. మనసుకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. కమ్మగా ఉండే కాఫీ పంట ఎక్కడో కాదు మన ఆంధ్రప్రదేశ్లోనే పండుతోంది. విశాఖ జిల్లాలోని అరకులో పండే కాఫీ ఆకులకు దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగానూ మంచి డిమాండ్ ఉంటోంది. మన కాఫీ బ్రాండ్ను అరకు కాఫీ విదేశీ మార్కెట్లో మరింత సుస్థిరం చేస్తోంది. అంతర్జాతీయంగా కాఫీ తోటలకు అధికంగా సాగు చేసే బ్రెజిల్, మన దేశంలోని కర్ణాటకలో ఉత్పత్తి తగ్గిపోయింది. దీంతో అరకు కాఫీకి డిమాండ్ పెరిగింది. ఏడాది క్రితం వరకు అరకు కాఫీ గింజలకు కిలో రూ.150 నుంచి రూ.180 ధర మాత్రమే పలికేది. గత ఏడాది మాత్రం కిలో కాఫీ గింజలు రూ.350 నుంచి రూ.380 పలకడం విశేషం.

### కప్పు కాఫీ రూ.637

అటు ప్రస్తుతం జపాన్లో అరకు కాఫీ గింజలతో తయారు చేసిన కప్పు కాఫీని రూ.637కు విక్రయిస్తున్నారు. అరకు ఏజెన్సీ వ్యాప్తంగా సుమారు 2 లక్షల 12 వేల ఎకరాల్లో కాఫీ తోటలు ఉన్నాయి. వీటిలో లక్ష ఎకరాల్లోని తోటలు ప్రస్తుతం కాపు కాస్తున్నాయి. సాధారణంగా ఎకరాకు 130 నుంచి 150 కిలోలు దిగుబడి వస్తుంటుంది. ఈ ఏడాది మాత్రం 20 నుంచి 25 శాతం వరకు అధికంగా పంట వస్తుందని గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అటు డిమాండ్ కూడా ఎక్కువగా ఉండటంతో లాభాలు వస్తున్నాయని చెప్తున్నారు. బెంగళూరులోని అనేక ప్రైవేట్ సంస్థలు అరకు కాఫీ గింజలను సేకరించి వాటిని శుద్ధి చేసి ఇన్స్టంట్ కాఫీ పౌడర్గా మార్చి ప్యాకింగ్ చేస్తుం టాయి. చాలా మంది వ్యాపారులు బెంగళూరు కేంద్రంగానే అరకు కాఫీ పొడిని బ్రెజిల్, జపాన్ వంటి పెద్ద దేశాలకు ఎగుమతి చేస్తున్నారు.ఏటా విశాఖ ఏజెన్సీలో 12 వేల టన్నులకు పైగా కాఫీ గింజలు ఉత్పత్తి అవుతాయి. వీటిని జీసీసీ, నాంది ఫౌండేషన్ తో పాటు కొందరు దళారులు కాఫీ పండ్లు, గింజలను కొనుగోలు చేస్తున్నారు. కాఫీ గింజలకు మంచి ధర కల్పించాలనే ఉద్దేశంతో జీసీసీ కొనుగోలు ప్రారంభించిన తరువాత రైతులకు మరింత దన్ను దొరికినట్లు అయింది. 2016 లో కిలో 130 రూపాయిలు ఉండే కాఫీ ఇప్పుడు 2024 లో కిలో 450 రూపాయిలు ఇచ్చి జిసిసి కొనుగోలు చేస్తోంది. కాఫీ మార్కెట్ లో మంచి ధరను అరకు బ్రాండ్ తీసుకువచ్చే దిశగా జీసీసీ కృషి చేస్తోంది.

## పారిస్లో బంగారు పతకం

వీరంతా సేంద్రీయ పద్ధతిలో కాఫీ తోటను సాగు చేస్తున్నారు. గిరిజనుల కృషితో పెంపొందించిన పచ్చదనం 4.5 మిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలను పీల్చేస్తూ పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తోంది. 2014-2019 టీడీపీ ప్రభుత్వ హయాంలో మొదట పారిస్ ప్రజలకు అరకు కాఫీ రుచిని చేరువ అయ్యింది. అంతేకాదు పారిస్ లో జరిగిన ప్రతిష్టాత్మక ప్రిక్స్ ఎపిక్యూర్ -2018 పోటీల్లో బంగారు పతకాన్ని మన అరకు కాఫీ సొంతం చేసుకుంది.



"గిరిజన జీవితాల్లో వెలుగు నింపాలనే సదుద్దేశంతో కాఫీ పంట ద్వారా గిరిజను లకు ఆర్థిక ప్రగతి సాధించడమే మా ప్రభుత్వ లక్ష్యం. అరకు కాఫీని బ్రాండింగ్ పెంచే ప్రయత్నం చేస్తాం. పార్లమెంట్లో సైతం దాని ప్రస్తావన రావడం ఎంతో సంతోషంగా ఉంది. అంతే కాకుండా దేశ విదేశాల్లో సైతం దీని ప్రత్యేకతను చాటే ప్రయత్నం చేస్తాం"

**– కలిశెట్టి అప్పలనాయుడు, ఎంపీ**

అరకు కాఫీ ఘుమఘుమలు అంతర్జాతీయ ట్విటర్ వేదికగా విశేష చర్చనీయాంశంగా మారి మరొక సారి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చుకుంది. ప్రపంచంలోనే తొలి గిరిజన సంప్రదాయ కాఫీ అయిన అరకు కాఫీ ఇండియన్ గ్రేట్ బ్రాండ్లలో ఒకటి అంటూ నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ ట్వీట్ చేయగా దానిని స్వాగతిస్తూ మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా రీట్వీట్ చేశారు. దీంతో మరొక సారి అంతర్జాతీయంగా అరకు కాఫీపై ట్విట్టర్ వేదికగా పెద్ద చర్చ జరుగుతోంది.

## ప్రధాని మోదీ ప్రశంసలు



రెండు దశాబ్దాల నుంచి మన్యంలో కాఫీసాగును ఐటీడీఏ ప్రోత్సహిస్తోంది. కాఫీ సాగు చేయడంలో నీడ ఎంతో కీలకం. అందుకోసం అవసరమైన సిల్వర్ ఓక్ మొక్కలను పంపిణీ చేయడం కాఫీ మొక్కలు నాటించడం అది సాగు చేసేందుకు అవసరమైన వనరుల్ని సమకూర్చడం ఇలా వివిధ దశల్లో ఐటీడీఏ అందించిన ప్రోత్సాహం మన్యంలో కాఫీ సాగుకు పునాది వేసింది. ప్రస్తుతం 2.41 లక్షల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో కాఫీ సాగు చేస్తున్నారు. ఇందులో లక్ష ఎకరాలు పైగా గిరిజన రైతులు సొంతంగా సాగు చేస్తున్నదే. మిగిలిన విస్తీర్ణంలో ఏపీఎఫ్డీసీ, కాఫీ బోర్డు ఆధ్వర్యంలో సాగు జరుగుదోంది. జీసీసీ , ఐటీడీఏ అందించిన ప్రోత్సాహానికి గిరిజన రైతులు ముందుకు వచ్చి సేంద్రీయ పద్ధతిని అలవాటు చేయడంతో ఇప్పుడు అరకు కాఫీ ప్రపంచం కాఫీ ప్రేమికుల మన్ననలు పొందుతోంది. అందుకే మన్ కి బాత్ లో సైతం ప్రధాని మోదీ ప్రశంసలు పొందింది.

### బ్రాండింగ్ పెంచే ప్రయత్నం:

అరకు కాఫీని వివిధ ఫ్లేవర్స్ తో మార్కెట్ లోకి తీసుకువచ్చి మంచి గిరాకీ వచ్చేలా చేయడంలోనూ జీసీసీ విజయం సాధిస్తోంది. దీనితో పాటు రాష్ట్రంలోని విమానాశ్రయాలు ప్రముఖ పర్యాటక, వాణిజ్య, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో జీసీసీ స్టాల్స్ ఏర్పాటు చేయడం ద్వారా బ్రాండింగ్ ను మరింత పెంచే ప్రయత్నాన్ని చేస్తున్నారు జీసీసీ అధికారులు. వివిధ దేశాల్లోను అరకు కాఫీ రుచులు పరిచయం చేసే ప్రయత్నాలు సఫలీకృతం అవుతున్నట్టు చెబుతున్నారు.

"ఈ సంవత్సరం జీసీసీ నుంచి ఆర్గానిక్ సర్టిఫికేషన్ వచ్చింది. గత 3 సంవత్సరాలుగా దీని కోసం ప్రయత్నం చేస్తున్నాం. ప్రధానంగా ఈ సర్టిఫికేషన్ వలన ఎగుమతుతి చేయడానికి సులభతరంగా ఉంటుంది. అంతే కాకుండా వివిధ రకాల బ్రాండింగ్ల ద్వారా దీన్ని మరింత పెంచేందుకు అవకాశం ఉంటుంది"–అమితాబ్ కాంత్ అరకు కాఫీని సేంద్రియ సాగు పరీక్షలలో 90 కంటే ఎక్కువ మార్కులను నిలకడగా సాధించి, భారతీయ ప్రధాన కాఫీగా దాని స్థానాన్ని పదిలపరుచుకున్నందుకు ప్రశంసించారు. ఇది ఒక ప్రసిద్ధ బ్రాండ్గా పరిణామం చెందడమే కాకుండా గిరిజన వర్గాల జీవితాలపై సానుకూల ప్రభావం చూపి, వారి పురోగతికి తోడ్పడుతుంది.... కల్పనా కుమారి,ఎండీ,జీసీసీ

### పార్లమెంట్ క్యాంటిన్ లో

లోక్సభ క్యాంటీన్లో అరకు స్టాల్ ను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు. అలాగే రాజ్యసభ క్యాంటీన్లో అరకు కాఫీ స్టాల్ ను వాణిజ్య వ్యవహారాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రారంభించారు. అరకు లోయలోని కాఫీ సువాసన పార్లమెంట్ లో గుబాళించబోతోందని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ట్వీట్ చేశారు. అలాగే సీఎం చంద్రబాబు కూడా పార్లమెంట్ లో అరకు కాఫీ స్టాల్స్ ప్రారంభాన్ని స్వాగతిస్తూ ట్వీట్ చేశారు. పార్లమెంట్లో కాఫీ ప్రియులకు శుభవార్త! మీరు ఇప్పుడు ఆవరణలోనే తాజాగా తయారుచేసిన అరకు కాఫీ కప్పును ఆస్వాదించవచ్చని చంద్రబాబు తెలిపారు. 'మన్ కీ బాత్'లో అరకు కాఫీని ప్రోత్సహించినందుకు గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, ఈ స్టాల్ను ఏర్పాటు చేయడానికి దయతో అనుమతి ఇచ్చినందుకు లోక్సభ స్పీకర్ ఓం బిర్లాకు, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మైలురాయిని నిజం చేసిన ప్రతి ఒక్కరికీ, అంకితభావంతో ఉన్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఇది మనందరికీ, ముఖ్యంగా మన గిరిజన రైతులకు గర్వకారణం, వారి అంకితభావం మరియు కృషి అరకు కాఫీని జాతీయ స్థాయిలో అత్యున్నత స్థాయికి తీసుకువచ్చింది. మనం ప్రతి కప్పును ఆస్వాదిస్తున్నప్పుడు, వారి స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని కూడా గుర్తుంచుకుందామని అన్నారు.



# మనల్ని ఎవడ్రా ఆపేది

## 10 ఏళ్ళ తర్వాత ముంబై కోట బద్దలు కొట్టిన ఆర్సిబి

## ముంబయి కొంప ముంచిన కృనాల్ పాండ్య





ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ లో భాగంగా%ౌ% ఇవాళ మరో రసవత్తర పోరు జరిగింది. ముంబై వేదికగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ ముంబై ఇండియన్స్ జట్ల మధ్య బిగ్ ఫైట్ జరిగింది. అయితే ఈ మ్యాచ్ లో రెండు జట్లు భారీ స్కోర్లు చేశాయి. కానీ చివరికి ముంబై ఇండియన్స్ జట్టుపై గ్రాండ్ విక్టరీ కొట్టింది బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్. ముంబై సొంత గడ్డపై%ౌ%10 ఏళ్ళ తర్వాత బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ విజయం సాధించింది.

టాస్ ఓడిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగింది. ఈ మ్యాచ్ లో బెంగళూరు నిర్ణీత 20 ఓర్లలో 05 వికెట్లు కోల్పోయి 221 పరుగులు సాధించి ముంబైకి 222 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ మ్యాచ్ ఆరంభంలోనే ఆర్సీబీకి ముంబై బౌలర్ ట్రెంట్ బౌల్ట్ షాకిచ్చాడు. తొలి ఓవర్లోనే ఫిలిప్ సాల్ట్(4) బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ బౌండరీలతో విరుచుకుపడుతూ ముంబై బౌలర్లకు చుక్కలు చూపించాడు. 42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లు బాది 67 పరుగులు సాధించాడు. విరాట్ కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. దేవదత్ పడిక్కల్ కూడా ఫామ్లో కనిపించాడు. పాడిక్కల్ 37 పరుగులు చేసిన తర్వాత 9వ ఓవర్లో ఔటయ్యాడు. రజత్ పాటిదార్ విజృంభించాడు. ముంబై బౌలర్లకు చెమటలు పట్టించాడు. 32 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లు బాది 64 పరుగులు సాధించాడు.

**మరోసారి విఫలమైన రోహిత్ శర్మ, బుమ్రా :** ముంబై ఇండియన్స్ వర్సెస్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఇవాళ జరిగిన మ్యాచ్ లో ఇంపాక్ట్ ప్లేయర్ గా రోహిత్ శర్మ బరిలోకి వచ్చాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన రోహిత్ శర్మ కేవలం 17 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. 9 బంతులు ఆడిన రోహిత్ శర్మ ఒక సిక్సర్ తో పాటు రెండు బౌండరీలు కొట్టి అవుట్ అయ్యాడు. ఇక అటు చాలా రోజుల తర్వాత%ౌ% చాలా రోజుల తర్వాత జట్టులోకి వచ్చిన బుమ్రా కూడా ఇంతవరకు ఒక్క వికెట్ పడగొట్టలేదు. నాలుగు ఓవర్లు వేసిన బుమ్రా%ౌ% ఒక వికెట్ పడగొట్టకుండా ఏకంగా 29 పరుగులు ఇచ్చాడు.

**అద్భుతంగా ఆడిన ఆర్సిబి కెప్టెన్ రజత్ పటీదర్ :** ముంబై ఇండియన్స్ పైన అద్భుతంగా ఆడాడు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు కెప్టెన్ రజత్ పటీదర్. ఈ మ్యాచ్లో 32 బంతులు ఆడి ఏకంగా 64 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సిక్సర్లతో పాటు ఐదు బౌండరీలు బాదేశాడు. 200 స్ట్రైక్ రేటుతో దుమ్ము లేపాడు. అలాగే విరాట్ కోహ్లీ 67 పరుగులు చేయగా చివర్లో జితేష్ శర్మ 40 పరుగులు చేసి దుమ్ము లేపాడు. పడిక్కల్ 37 పరుగులు చేశాడు.

**దుమ్ము లేపిన తెలుగు కుర్రాడు తిలక్ వర్మ :** లక్నో సూపర్ జెంట్స్ వర్సెస్ ముంబై మ్యాచ్ లో జరిగిన అవమానానికి%ౌ% ప్రతీకారం తీర్చుకున్నాడు తిలక్ వర్మ. ముంబై యాజమాన్యానికి దిమ్మతిరిగే షాక్ ఇచ్చేలా%ౌ% రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు పైన విరుచుకుపడ్డాడు తిలక్ వర్మ. సూర్య కుమార్ యాదవ్ లాంటి ప్లేయర్ ఆడ లేకపోయినా కూడా%ౌ% మన తెలుగోడు ఆడి సత్తా చాటాడు.





## హార్దిక్ పాండ్యా అరుదైన రికార్డు..

ఐపీఎల్-2025లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తన సూపర్ ఫామ్ను కొనసాగిస్తున్నాడు. వాంఖడే వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరుగుతున్న మ్యాచ్లో పాండ్యా రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. విరాట్ కోహ్లి, లివింగ్ స్టోన్లను వరుస క్రమంలో పెవిలియన్కు పంపాడు. లివింగ్ స్టోన్ వికెట్ పాండ్యాకు 200వ టీ20 వికెట్ కావడం గమనార్హం. దీంతో ఓ అరుదైన ఫీట్ను పాండ్యా తన పేరిట లిఖించుకున్నాడు. టీ20 క్రికెట్లో 5000 పరుగులతో పాటు 200 వికెట్లు తీసిన తొలి భారత క్రికెటర్గా పాండ్యా నిలిచాడు. ఇప్పటివరకు ఏ ఇండియన్ క్రికెటర్ కూడా ఈ ఫీట్ సాధించలేదు. ఓవరాల్గా ఈ అరుదైన ఘనత సాధించిన 12వ ప్లేయర్గా పాండ్యా రికార్డు సృష్టించాడు. ఈ ఏడాది సీజన్లో పాండ్యా ఇప్పటివరకు 4 మ్యాచ్లు ఆడి 10 వికెట్లు పడగొట్టాడు.

ఇక ఈ మ్యాచ్లో మొదటి బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ ఆర్సీబీ 5 వికెట్ల నష్టానికి 221 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఆర్సీబీ బ్యాటర్లలో విరాట్ కోహ్లి(67), రజిత్ పాటిదార్(64) హాఫ్ సెంచరీలు సాధించగా.. పడిక్కల్(37), జితేష్ శర్మ(40) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. ముంబై బౌలర్లలో బౌల్ట్, హార్దిక్ పాండ్యా తలా రెండు వికెట్లు సాధించగా.. విఘ్నేష్ ఒక్క వికెట్ పడగొట్టారు.

**ఈ అరుదైన ఫీట్ సాధించిన ఆటగాళ్లు వీరే..**

డ్వేన్ బ్రావో - 6970 పరుగులు- 631 వికెట్లు
షకీబ్ అల్ హసన్ - 7438 పరుగులు - 492 వికెట్లు
ఆండ్రీ రస్సెల్ - 9018 పరుగులు - 470 వికెట్లు
మహ్మద్ నబీ - 6135 పరుగులు- 369 వికెట్లు
సమిత్ పటేల్ - 6673 పరుగులు- 352 వికెట్లు
కీరాన్ పొలార్డ్ - 13537 పరుగులు- 326 వికెట్లు
రవి బొపారా - 9486 పరుగులు- 291 వికెట్లు
డేనియల్ క్రిస్టియన్ - 5848 పరుగులు - 281 వికెట్లు
మోయిన్ అలీ - 7140 పరుగులు - 375 వికెట్లు
షేన్ వాట్సన్ %-% 8821 పరుగులు- 343 వికెట్లు
మహ్మద్ హాఫీజ్ %-% 7946 పరుగులు- 202 వికెట్లు
హార్దిక్ పాండ్యా %-% 5390 పరుగులు- 200 వికెట్లు

### స్పోర్ట్స్ న్యూట్రిషన్ లైన్

# లైఫ్ స్పాన్ స్టాలియన్ పవర్ లిఫ్టింగ్ ఫైనల్

హైదరాబాద్ : స్టాలియన్ పవర్లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ అసమానమైన శక్తి, గ్రిట్ మరియు గొప్పతనంతో ముగిసింది, 1,000 మంది ఉత్సాహభరితమైన పాల్గొనేవారు మరియు ప్రేక్షకులను ఆకర్షించింది. 30 రోజుల పాటు ప్రదర్శించబడింది మరియు 10 శక్తివంతమైన ఈవెంట్లను కలిగి ఉంది, ఈ ఛాంపియన్షిప్ అసాధారణమైన బలాన్ని మరియు సంకల్పాన్ని ప్రదర్శించింది, ఛాంపియన్లు, కుటుంబాలు మరియు ఫిట్నెస్ ఔత్సాహికులను ఒకే పైకప్పు క్రింద ఒక హై-వోల్టేజ్ ముగింపుతో ముగించింది.




శాట్ %ఽ% స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాబీ సుధాకర్ - డివై ఎస్ ఓ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల హకీంపేట్ నుండి స్పెషల్ డ్యూటీ అధికారిబీ మరియు శ్రీమతి శృతి రావు - వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఫినాలేకి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. లైఫ్స్పాన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ %ఽ% మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర రామ్ మరియు లైఫ్స్పాన్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ కూడా వారితో కలిశారు

లైఫ్స్పాన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ %ఽ% మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర రామ్ మాట్లాడుతూ, "అధునాతన పోషకాహార ఉత్పత్తులతో మాత్రమే కాకుండా, ఆరోగ్యం మరియు ఫిట్నెస్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పే సమాజాన్ని ప్రోత్సహించడం ద్వారా అథ్లెట్లకు సాధికారత కల్పించడమే మా లక్ష్యం. స్టాలియన్ పవర్లిఫ్టింగ్ ఛాంపియన్షిప్కు మద్దతు ఇవ్వడానికి మేము సంతోషిస్తున్నాము మరియు మా ఫిట్నెస్ ప్రయాణంలో పాల్గొనడానికి గర్విస్తున్నాము." అని అన్నారు.

ఈ ఈవెంట్ ఛాంపియన్షిప్ సమయంలో వివిధ ఉత్పత్తులను ప్రారంభించింది, ప్రముఖ క్రీడాకారులు మరియు ప్రముఖులు ప్రీ-వర్కౌట్, వర్కౌట్ సమయంలో మరియు పోస్ట్-వర్కౌట్ మెరుగుదలలను ఆవిష్కరించారు, ఇవి సరైన పనితీరు మరియు పునరుద్ధరణ కోసం రూపొందించబడ్డాయి. లైఫ్స్పాన్ విభిన్న బరువు కేటగిరీలలో ఎనిమిది మంది విజేతలకు ₹1,00,000/- విలువైన బహుమతి హాంపర్లను అందించింది.

**స్టాలియన్ పవర్లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ విజేతలు:**

- శ్రీమతి అనిషా - 70 కిలోల కంటే తక్కువ కేటగిరీ
- శ్రీమతి రమ్య - 70 కిలోల కంటే ఎక్కువ కేటగిరీ
- సంతోష్ - 40 నుండి 50 కిలోల కేటగిరీ
- కార్తీక్ - 50 నుండి 60 కిలోల కేటగిరీ
- కలీమ్ - 60 నుండి 70 కిలోల కేటగిరీ
- విక్రమ్ - 70 నుండి 80 కిలోల కేటగిరీ
- హర్ష - 80 నుండి 90 కిలోల కేటగిరీ
- శ్రీ శ్రీనివాస్ - 90 కిలోల కంటే ఎక్కువ కేటగిరీ

లైఫ్స్పాన్ రాబోయే పోటీలను స్పాన్సర్ చేయడం, న్యూట్రిషన్ సెమినార్లను నిర్వహించడం మరియు జిమ్లకు ప్రత్యేకమైన ఉత్పత్తి యాక్సెస్ను అందించడం ద్వారా ఫిట్నెస్ కమ్యూనిటీకి తన నిబద్ధతను కొనసాగించాలని యోచిస్తోంది.

# ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’ పవర్ ఫుల్ హై-ఆక్టేన్ యాక్షన్ ట్రైలర్



ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ కోలీవుడ్ ఐకాన్ అజిత్ కుమార్ హీరోగా నిర్మించిన మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్ట్ ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’ ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉంది. టి-సిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ హై-ప్రొఫైల్ మూవీ ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ తో సంచలనం సృష్టించింది. తాజాగా మేకర్స్ తెలుగు ట్రైలర్ ని రిలీజ్ చేశారు. హీరో అజిత్‌ను డిఫరెంట్ అవతార్స్ లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో ప్రజెంట్ చేసి ట్రైలర్ అదిరిపోయింది. తన కొడుకును కాపాడుకోవడానికి తన వైలెంట్ పాస్ట్ కి తిరిగి వచ్చే పాత్రలో అజిత్ క్యారెక్టరైజేషన్ చాలా క్యురియాసిటీని పెంచింది. భయాన్నే భయపెడతాడనే డైలాగ్ హీరో క్యారెక్టర్ ఎంత పవర్ ఫుల్‌గా వుండబోతోంది సూచిస్తోంది. డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్, అజిత్ స్వాగ్‌ని మెస్మరైజింగ్‌గా ప్రజెంట్ చేశారు. ట్రైలర్ అద్భుతమైన విజువల్స్, పవర్ ఫుల్ డైలాగ్స్, యాక్షన్ అజిత్ అభిమానులను కట్టిపడేశాయి. ట్రైలర్ లో త్రిష కృష్ణన్, అర్జున్ దాస్, ప్రభు, ప్రసన్న, సునీల్ కీలక పాత్రల్లో కనిపించారు. అభినందన్ రామానుజం సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది, జి.వి. ప్రకాష్ కుమార్ నేపథ్య సంగీతం ఎక్స్‌ట్రార్డినరీగా వుంది. మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ప్రొడక్షన్ వాల్యూస్ చాలా గ్రాండియర్‌గా వున్నాయి.

# ‘దండోరా’ సెకండ్ షెడ్యూల్ ప్రారంభం



నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం ‘కలర్ ఫోటో’.. బ్లాక్‌బస్టర్ మూవీ ‘బెదురులంక 2012’ చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్రబెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం ‘దండోరా’. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ఇప్పటికే ఫస్ట్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణను ప్రారంభించింది. 25రోజుల పాటు కంటిన్యూగా జరగనున్న ఈ షెడ్యూల్‌లో విలక్షణ నటుడు శివాజీ పాల్గొంటున్నారు. నైంటీస్, కోర్ట్ వంటి డిఫరెంట్ కంటెంట్‌తో ప్రేక్షకులను అలరించిన ఈ వెర్సటైల్ యాక్టర్ ఇప్పుడు దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ బీట్ వీడియోకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలని ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు, రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య తదితరులు..ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

# రోమ్ కామ్ ఎంటర్‌టైనర్‌గా వర్జిన్ బాయ్స్




ఈ సమ్మర్‌లో ప్రేక్షకులను నవ్వుల వర్షంతో ముంచెత్తేందుకు సిద్ధమైన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ‘వర్జిన్ బాయ్స్’ సినిమా రిలీజ్‌కు సిద్ధమైంది. గీతానంద్-మిత్రా శర్మ హీరో హీరోయిన్లుగా రాజ్ గురు ఫిలిమ్స్ పతాకంపై రాజా దరపునేని నిర్మాతగా, దయానంద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం యువతను ఆకర్షించే కథాంశంతో హాట్ టాపిక్‌గా మారింది. స్మరణ్ సాయి, మార్తాండ్ కె వెంకటేష్, వెంకట ప్రసాద్ లాంటి టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సినిమా పోస్టర్ చూస్తుంటేనే దాని ఫన్ ఎలిమెంట్ ఏంటో అర్థమవుతుంది. ఓ అందమైన అమ్మాయి ముఖం, అందులో ఆమె పెదాలపై ముగ్గురు యువకులు విభిన్న శైలిలో కని పించడం ఆకర్షణీయంగా ఉంది. పోస్టర్ చూస్తుంటే చాలా క్రేజీ వైబ్స్ వస్తున్నాయి. ఈ పోస్టర్‌లో అమ్మాయి పెదాలపై ఒకరు కలర్‌ఫుల్ షార్ట్స్‌లో, మరొకరు స్కేట్‌బోర్డ్‌తో, మరోకరు మ్యాగజైన్‌తో నవ్వుతూ కనిపించడం ఈ సినిమా యొక్క హాస్య రాగాన్ని సూచిస్తోంది. ‘బ్రో.. ఆర్ యు వర్జిన్?’ అనే ట్యాగ్‌లైన్‌తో ఈ సినిమా యువతలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఈ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్‌గా రూపొందుతోందని తెలుస్తోంది. ఈ చిత్రం భారీ ఎత్తున ప్రమోషన్‌లు చేస్తోంది. ఈ సమ్మర్‌లో విడుదల కానున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. యువకుల మధ్య నడిచే రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించే అవకాశం ఉంది.మొత్తానికి పోస్టర్ అంచనాలను పెంచే సింది. పోస్టర్ చూస్తుంటే ఈ సినిమా భారీ హిట్ కానుందని తెలుస్తుంది. త్వరలో రిలీజ్ డేట్ పై క్లారిటీ రానుంది.

# బిగ్ లైనప్‌లో ప్రభాస్



బాహుబలి సిరీస్‌తో పాన్ ఇండియా స్టార్‌గా పేరు తెచ్చుకున్న ప్రభాస్ ఆ క్రేజ్‌కు తగ్గట్టే వరుసగా భారీ పాన్ ఇండియా మూవీస్ చేస్తూ క్షణం తీరికలేకుండా గడిపేస్తున్నాడు. కల్కి తరువాత ప్రభాస్ వరుసగా ఆరు ప్రాజెక్ట్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. ఇందులో మారుతి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న కామెడీ హారర్ థ్రిల్లర్ రాజా సాబ్ ఒకటి. గత కొంత కాలంగా ఈ సినిమా షూటింగ్ జరుగుతూనే ఉంది కానీ రిలీజ్ ఎప్పుడనే విషయంపై మాత్రం ఇంత వరకు క్లారిటీ లేదు. ఈ ఏడాది ఖచ్చితంగా ప్రభాస్ నుంచి వచ్చే సినిమా ఇదే అని అంతా భావించారు. అభిమానులు కూడా ఎదురుచూశారు. కానీ రాజా సాబ్ మాత్రం ఈ ఏడాది వచ్చేలా కనిపించడం లేదు. కారణం కొంత భాగం షూటింగ్ పెండింగ్‌గా ఉండటమేనని వార్తలు వినిపిస్తున్నాయి. అంతా అనుకున్నట్టుగా పూర్తయితే వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ చేయాలనే ప్లాన్‌లో మేకర్స్ ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయి. దీని తరువాత ప్రభాస్ అంగీకరించిన మరో భారీ మూవీ సలార్ 2 శౌర్యాంగ పర్వం. ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేయనున్న ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలే ఉన్నాయి. ఫస్ట్ పార్ట్ రిలీజ్‌కు ముందే పార్ట్ 2 టీజర్‌ని రిలీజ్ చేసి ఈ సినిమాపై దర్శకుడు ప్రశాంత్ నీల్ ఎక్స్‌పెక్టేషన్స్‌ని స్కై హైకి చేర్చారు. అయితే సలార్ విడుదలై ఏడాది దాటినా ఈ ప్రాజెక్ట్ గురించి ఎలాంటి సౌండ్ వినిపించడం లేదు. ఎప్పుడు స్టార్ట్ చేస్తారనే దానిపై క్లారిటీ లేదు. ఇదిలా ఉంటే ప్రస్తుతం హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ ఫౌజీ మూవీ చేస్తున్నాడు. దీని షూటింగ్ శరవేగంగా జరుగతోంది. కానీ రాజా సాబ్ రిలీజ్ అయితే కానీ ఈ సినిమా రిలీజ్‌పై క్లారిటీ వచ్చే అవకాశం లేదు. ఇక ఫౌజీ తరువాత ప్రభాస్ ...క్రేజీ వైల్డ్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగతో కలిసి స్పిరిట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం తెలిసిందే. దీనితో పాటు కల్కి 2 కూడా లైన్‌లో ఉంది. అయితే దీనికి సంబంధించిన స్క్రిప్ట్ ఇంకా పూర్తి కాకపోవడంతో ఇది ఎప్పటికి మొదలవుతుందన్నది స్పష్టతలేదు. వీటితో పాటు ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ కూడా ఉంది.

# మెడికల్ యాక్షన్ మిస్టరీగా ‘వచ్చిన వాడు గౌతమ్’

డిఫరెంట్ సబ్జెక్ట్స్ తో ప్రేక్షకులని అలరిస్తున్న యంగ్ ట్యాలెంటెడ్ హీరో అశ్విన్ బాబు నుండి వస్తున్న మరో ఎక్సయిటింగ్ మూవీ ‘వచ్చినవాడు గౌతమ్’. మెడికల్ యాక్షన్ మిస్టరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మామిడాల ఎం.ఆర్. కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3 గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్మాత టి. గణపతి రెడ్డి లావిష్‌గా నిర్మిస్తున్నారు. గోల్డ్ లైన్ క్రియేషన్స్, ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. బ్లెడ్ అండ్ స్టెత్ తో ఉన్న అశ్విన్‌బాబు లుక్ సినిమాపై క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో సాయి రోణక్ కేమియో పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో అశ్విన్‌బాబుతో పాటు, రియా సుమన్, అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్, ఖేడేకర్, అభినయ, అజయ్, విటి.వి. గణేష్, యెష్నా చౌదరి, సుదర్శన్, శకలక శంకర్, రాఘవ, అమర దీప్, అభిత్ భూషణ్, నాగి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. గౌర హరి మ్యూజిక్ అందిస్తుండగా, ఎం. ఎన్ బాల్ రెడ్డి డీవోపీ, వర్మా ఎడిటర్. సురేష్ భీమగని ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రం 90 షూటింగ్ పూర్తి చేసుకుంది. బేలన్స్ షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్, పూర్తి చేసుకుని, త్వరలో మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేస్తారు.



# ఉత్కంఠను కలిగించే మర్డర్ మిస్టరీ ‘తత్వం’


తత్వం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసిన ప్రముఖ దర్శకుడు మారుతి, కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్. సినిమా చూస్తున్నంత సేపు వాళ్లని ఎంగేజ్ చేయగలిగితే ఆ సినిమా చిన్నదైనా పెద్ద విజయాన్ని అందిస్తారు ప్రేక్షకులు. ముఖ్యంగా మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఇదే కోవలో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం ‘తత్వం’. దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి, నిర్మాత ఎస్‌కేఎన్ తమ సోషల్ మీడియా ద్వారా విడుదల చేసి చిత్రబృందానికి ఆల్ ద బెస్ట్ చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ “మా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసిన మారుతి, ఎస్‌కేఎన్‌లకు మా ధన్యవాదాలు. పెళ్లి చూపుల కోసమని ఓ గ్రామానికి వెళ్లిన హీరో, ఆ ఊరిలో జరిగిన హత్యల కేసులో ఎలా ఇరుక్కున్నాడు? ఆ కేసుల నుంచి ఎలా బయటపడ్డాడు? ఈ పరిణామాల మధ్యలో అతను తెలుసుకున్న తత్వం ఏమిటి? అనేది ఈ చిత్ర కథ. ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠ భరితంగా, ఆసక్తిగా ఉంటుంది’ అన్నారు. నిర్మాత మాట్లాడుతూ “ ఈతరం ప్రేక్షకులకు కావాలసిన అంశాలతో పాటు సినిమా చూసేటప్పుడు ఉండే ఉత్కంఠ ఈ చిత్రంలో ఉంటుంది. ముఖ్యంగా ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే హైలైట్‌గా ఉంటుంది. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు మా సినిమా తప్పకుండా నచ్చుతుంది’ అన్నారు.



# రచయిత సత్యదేవ్ జంగా పుట్టినరోజు వేడుకలు

టాలెంటెడ్ రైటర్ సత్యదేవ్ జంగా నాని నటించిన శ్యామ్ సింగ రాయ్ సినిమాకు కథను అందించారు. ఏప్రిల్ 6న తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమంలో దర్శకుడు మారుతి, నిర్మాత రాధ మోహన్, సినిమాటోగ్రఫర్ కె.కె.సెంథిల్ కుమార్, రచయితలు డార్లింగ్ స్వామి, లక్ష్మీ భూపాల, బివిఎస్ రవి, సంగీత దర్శకులు ఆర్.పి.పట్నాయక్, ఆర్ ఆర్ ధ్రువన్, సింగర్ శ్రీరామ చంద్ర, నటులు రచ్చ రవి, అశ్విన్ బాబు, సింగర్ కౌసల్య, దర్శకులు వీర శంకర్, రచయిత కాసర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రచయిత సత్యదేవ్ జంగా నేను ఏ ఫిలిం బై అరవింద్ సినిమా కథ రచయితగా పరిచయం అయ్యారు, ఆ సినిమా తరువాత ఆదిత్య మ్యూజిక్ కంపెనీలో సీనియర్ మేనేజర్‌గా 20 ఏళ్ళు వర్క్ చేశారు. టాప్ సింగర్స్ తో 200 ప్రవేట్ ఆల్బమ్స్ చేశారు. ఆ తరువాత నాని సాయిపల్లవి నటించిన శ్యామ్ సింగా రాయ్ సినిమాకు కథ అందించారు. ఈ సినిమా ద్వారా సత్యదేవ్ జంగా కు రచయితగా మంచి పేరు వచ్చింది. ప్రస్తుతం ఎంఎల్ఏ , నేనే రాజు నేనే మంత్రి నిర్మాత భరత్ చౌదరి కరణ్ సి ప్రొడ`క్షన్స్‌లో ఆకెళ్ల వంశీ దర్శకత్వంలో ఒక థ్రిల్లర్ సినిమాకు కథ అందించబోతున్నారు. ఆయన అన్ని రకాల జానర్స్‌లో కథలు రెడీ చెయ్యడం జరిగింది, ఈ ఏడాది మంచి సినిమాలతో రాబోతున్నారు, సూపర్ నేచురల్, మైథలాజికల్ థ్రిల్లర్స్, హర్రర్ జానర్స్ తో పాటు ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ జానర్స్ కథలు సిద్ధం చెయ్యడం జరిగింది, వాటి వివరాలు త్వరలో తెలియజేయనున్నారు.



# ‘గోదారి గట్టుపైన’ సుమంత్ ప్రభాస్

మేమ్ ఫేమస్ తో స్ట్రాంగ్ డెబ్యు చేసిన న్యూ ఏజ్ యాక్టర్ సుమంత్ ప్రభాస్, ఒక ఎక్సయిటింగ్ న్యూ ప్రాజెక్ట్ తో రాబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్‌కు ఫస్ట్ వెంచర్. ఎమ్.ఆర్. ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. నిర్మాతలు ఈ సినిమా టైటిల్ ‘గోదారి గట్టుపైన’ను రివీల్ చేశారు, ఇది సంక్రాంతికి వస్తున్నాం లోని హిట్ పాట ద్వారా ఇప్పటికే ప్రజాదరణ పొందిన టైటిల్. టైటిల్ లోగో విజువల్ ఎట్రాక్టివ్ గా వుంది, పోస్టర్ ప్రశాంతమైన గోదావరి ప్రాంతాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. టైటిల్, పోస్టర్ రెండింటి డిజైన్ ఎలిగెంట్ గా వుంది. “ఒక



చల్లని సాయంత్రం వేళ ప్రశాంతమైన గోదావరి నది ఒడ్డున మీ స్నేహితులతో కూర్చుని సమయం గడపడం ఎంత ప్రశాంతంగా ఉంటుందో? మా సినిమా కూడా అంతే ప్రశాంతంగా ఉంటుంది. రిలాక్స్‌గా, అందమైన భావోద్వేగాలతో నిండి ఉంటుంది. గోదావరి జిల్లాల వేల్పూరు, రేలంగి, భీమవరం నేపథ్యంలో సెట్ చేయబడిన స్వచ్ఛమైన చిత్రానికి గోదారి గట్టుపైన అని పేరు పెట్టారు. పశ్చిమ గోదావరి ప్రాంతంలోని సుందరమైన ప్రకృతి దృశ్యాలు సినిమా విజువల్ గ్రాండియర్ లో పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి” అని చిత్ర దర్శకుడు చెప్పారు..

# త్వరలో ‘కోర’ విడుదల

డిఫెరెంట్ కాన్సెప్ట్, హై ఓల్టేజ్ యాక్షన్ మూవీని ‘కోర’ అనే చిత్రాన్ని సునామీ కిట్టి హీరోగా ఒరాటశ్రీ భారీ ఎత్తున తెరకెక్కించారు. ఈ సినిమాలో చరిష్మా, పి.మూర్తి ప్రధాన పాత్రలను పోషించారు. శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్ బ్యానర్ మీద డా.ఎ.బి.నందిని, ఎ.ఎన్.బాలాజీ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, పాటలు సినిమా మీద అంచనాలు పెంచేశాయి. ఇక తాజాగా ఆస్కారు అవార్డు గ్రహీత చంద్రబోస్ రిలీజ్ చేసిన ఒప్పుకుందిరో అంటూ సాగే ఈ పాట అందర్నీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. తాజాగా సినిమాకి సంబంధించిన ఓ అప్డేట్ వచ్చింది. ఏప్రిల్ నెలలో ఈ మూవీని విడుదల చేయనున్నారు. ఈ మేరకు అన్ని కార్యక్రమాలు పూర్తి చేసే పనిలో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. ప్రస్తుతం అయితే సెన్సార్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్ ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సెల్వం మాతప్పన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేయగా.. బిఆర్ హేమంత్ కుమార్ సంగీతం అందించారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044